ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మొయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

బాలరాముని దర్శనానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు 3లో

పాక్‌లో పేలుళ్లు 26 మంది మృతి 9లో

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

8-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 8 పేజీలు: 12 వెల: 6.50







అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా 2024 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన ప్రవేశపెట్టారు. 2.86 లక్షల కోట్లతో ఆర్థిక సంవత్సరం మొత్తానికి బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించినా ఏప్రిల్ నుంచి జులై వరకే ఆమోదం తీసుకొంటారు. పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఎన్నికల తర్వాత వచ్చే కొత్త ప్రభుత్వం సమర్పిస్తుంది. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. ఆయా రంగాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించింది. ముఖ్యంగా విద్యారంగంలో పలు సంస్కరణలు ప్రతిపాదిస్తూ భారీగా నిధులను కేటాయించారు. బోధనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లు ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతిచ్చారు. అదే విధంగా వ్యవసాయ రంగానికి కూడా భారీగా నిధులను కేటాయించారు.

# సకల జనుల సంక్షేమ పద్దు

## రూ. 2,86,389 కోట్లతో ఓటాన్ అకౌంట్


బుధవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఆర్థిక మంత్రి బుగ్గన


బడ్జెట్ పుస్తకాన్ని పరిశీలిస్తున్న సీఎం జగన్

**రెవెన్యూ వ్యయం - రూ. 2,30,110 కోట్లు**

**మూలధన వ్యయం-రూ. 30,530 కోట్లు**

**రెవెన్యూ లోటు - రూ. 24,758 కోట్లు**

**ద్రవ్యలోటు - రూ.55,817 కోట్లు**

**జిఎస్‌టిపిలో రెవెన్యూలోటు- 1.56% ద్రవ్యలోటు 3.51%**

**విజయవాడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాలకతీతంగా ప్రజలందరి సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పూర్తి స్థాయిలో పనిచేసిందని ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు.బుధవారం అసెంబ్లీలో ఆయన రూ.2 లక్షల 86వేల 389 కోట్లుతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో రూ2లక్షల86వేల 389కోట్లుతో వార్షిక బడ్జెట్ ప్రతిపాదించారు.ఇందులో మూడు నెలల బడ్జెట్‌ను ఆమోదించాల్సివుంటుంది. ఈ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.2లక్షల 30వేల 110కోట్లు, మూలదన వ్యయం రూ.30వేల 530 కోట్లు,ద్రవ్యలోటు రూ.55వేల 817 కోట్లు,రెవెన్యూలోటు రూ.24వేల758కోట్లు,జీఎస్టీపీలో రెవెన్యూలోటు 1.56శాతం,జీఎస్టీపీలో ద్రవ్యలోటు 3.51శాతంలు ప్రతిపాదించారు..ఈ సందర్భంగా మహాత్మాగాంధీ సందేశంతో బడ్జెట్ ప్రసంగాన్ని బుగ్గన ప్రారంభించారు."మిమ్మల్ని మీరు తెలుసుకోవడానికి గల ఉత్తమ మార్గం,ఇతరుల సేవలో మిమ్మల్ని మీరు కోల్పోవడం" అన్న జాతిపిత సిఎం జగన్ ఆదర్శంగా తీసుకున్నారన్నారు.

అమెరికా 16వ అధ్యక్షుడు అబ్రహం లింకన్ 'ప్రజల వలన, ప్రజలచేత, ప్రజల కొరకు' మాటలను ప్రస్తావించారు. ఐదేళ్లుగా బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం తనకు దక్కిందన్నారు. మేనిఫెస్టోను సిఎం జగన్ పవిత్ర గ్రంథంగా భావిస్తారన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి లబ్ది చూకూర్చామన్నారు.స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో సమాజంలో అత్యంత బలహీన వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చామని బుగ్గన అన్నారు. మహనీయులు, మహాత్ములు, మహానుభావుల ఆలోచనలు,సూక్తులను ప్రతిబింబించేలా వైఎస్‌ఆర్సీపీ ప్రభుత్వ పాలన సాగిస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్వరాజ్‌మైదానంలో 125 అడుగులు భారీ విగ్రహాన్ని ఆవిష్కరించడమే కాదన్నారు.ఆయన అడుగు జాడల్లో ప్రభుత్వం నడుస్తోందన్నారు.

## స్కూళ్లలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట

### వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం

**విజయవాడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థాయిలో విద్యావిధానంలో అనుహ్య మార్పులను గత అయిదేళ్ల సిఎం జగన్ ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్థిక మంత్రి బుగ్గన పేర్కొన్నారు. ఓట్ ఆన్ బడ్జెట్‌లో విద్యారంగానికి జరిపిన కేటాయింపులను అసెంబ్లీలో బుగ్గన వెల్లడించారు. తమ ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో వచ్చిన మార్పులను మంత్రి తన ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో భోధన అమలు చేస్తున్నామని చెప్పారు. వెయ్యికిపైగా స్కూళ్లల్లో సిబిఎస్ఈ సిలబస్‌ను ప్రవేశపెట్టినట్లుతెలిపారు. బోధనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని,ఐబీ విధానం, విన్నూత్న పద్దతు లను అవలంభిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో

>>11

## ఎన్నికల్లో గెలుపు ఖాయం - సిఎం జగన్

**విజయవాడ, ఫిబ్రవరి7, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు మనం చేస్తున్న మంచికి తగిన రీతిలోనే సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా అద్భుతమైన మెజార్టీతో విజయం సాధిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. మూడు నెలల తరువాత పూర్తి స్థాయి ఆర్థిక ప్రణాళికను మన ప్రభుత్వమే శాసనసభలో ప్రవేశపెడతామని పునరుద్ఘాటించారు. బుధవారం ఉదయం రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు 8గంటల ముందు సిఎం జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టిన మూడు నెలల మధ్యాంతర ఆర్థిక ప్రణాళిక (బడ్జెట్)ను ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశానికి ముందు ఆర్థిక మంత్రి బుగ్గన కార్యాలయంలో ఆర్థిక ప్రణాళిక ప్రతులకు పూజలు జరిపిన అనంతరం సెక్రటేరియట్‌కు మంత్రి బుగ్గన, ఫైనాన్స్ కార్యక్రమాల ఆర్థికశాఖ అధికారులు, సెక్రటేరియట్‌కు చేరుకున్నారు. అక్కడ బుగ్గన సీఎం జగన్‌ను కలుసుకుని మధ్యాంతర ఆర్థిక ప్రణాళికను అందించారు.

తరువాత మంత్రి మండలి సమావేశంలో ఈ ఆర్థిక ప్రణాళికను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ అంశంతో నంద్యాల జిల్లా డోన్‌లో కొత్తగగా హార్టికల్చరల్ పుడ్ ప్రాసెసింగ పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటుకుఆమోదం,డాక్టర్ వైఎస్సా ఆర్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం పరిధిలో పని చేయనున్న హార్టికల్చరల్ పాలిటెక్నికల్ కళాశాల, నంద్యాల జిల్లా డోన్‌లో వ్యవసాయ రంగంలో రెండేళ్ళ డిప్లొమో కోర్సుతో వ్యవసాయ పాలిటెక్నికల్ కాలేజీ ఏర్పాటుకు ఆమోదం,ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చర్ యూనివర్శిటీ పరిధిలో పనిచేయనున్న అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల,ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు యూనివర్శిటీ(ఎస్టాబ్లిస్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్ 2016 సవరణలు చేయడం ద్వారా బ్రౌన్‌ఫీల్డ్ కేటగిరిలో మూడు ప్రైవేటు యూనివర్శిటీలకు అనుమతి, అన్నమయ్య జిల్లా రాజం

>>2


## 6,100 టీచర్ పోస్టుల భర్తీకి
# మెగా డిఎస్సీ నోటిఫికేషన్

- విడుదల చేసిన మంత్రి బొత్స
- 12 నుంచి ప్రక్రియ ఆరంభం
- ఏప్రిల్ 7న ఫలితాల ప్రకటన


డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తున్న మంత్రి బొత్స

**విజయవాడ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎపిలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల అయ్యింది. మొత్తం 6,100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను బుధవారం మధ్యాహ్నం విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సచివాలయం నుంచి విడుదల చేశారు. ఈ నెల12వ తేదీ నుంచి ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఏప్రిల్ 7వ తేదీన ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారాయన. డిఎస్సీ నోటిఫికేషన్ వివరాల్ని మంత్రి బొత్స మీడియాకు వివరించారు. రాష్ట్రంలో 2024 డిఎస్సీని ప్రకటిస్తున్నాం. ఏడు మేనేజ్‌మెంట్ల పరిధిలో 6100 పోస్టులతో డిఎస్సీని ప్రకటిస్తున్నాం మెగా డిఎస్సీలో మొత్తం పోస్టుల్లో 2,299 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 2,280 ఎస్‌జిటి పోస్టులు, 1,264 టిజిటి పోస్టులు, 215 పిజిటి పోస్టులు ఉన్నాయి. ఈ నెల 12వ తేదీ నుంచి డిఎస్సీ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఏప్రిల్ 7వ తేదీతో ముగుస్తుంది. విద్య మా ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత ప్రభుత్వం ఈ అయిదేళ్లలో రూ.73 వేల కోట్లు విద్య పై ఖర్చు చేసింది అని మీడియాకు మంత్రి బొత్స తెలిపారు. డిఎస్సీ ప్రక్రియ ఇలా ఉంటుంది.ఈ నెల 12వ తేదీ నోటిఫికేషన్ రిలీజ్‌తో డిఎస్సీ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఆన్‌లైన్‌లో 12వ తేదీ నుంచి 22వ తేదీ మధ్య లో దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. 24వ తేదీన ఆన్‌లైన్ మాక్ టెస్ట్ రాసేందుకు అభ్యర్థులకు వీలు కల్పిస్తారు. మార్చి 5వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మార్చి 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రెండు సెషన్స్‌లో డిఎస్సీ పరీక్షలు ఉంటాయి. మార్చి 31వ తేదీన ప్రాథమిక కీ విడుదల అవుతుందని.. ఏప్రిల్ 1వ తేదీన కీలో అభ్యంతరాలపై స్వీకరణ ఉంటుం

>>2



## మళ్లీ 9మంది టిడిపి సభ్యుల
# సస్పెన్షన్

### సభ్యుల తీరుపై స్పీకర్ ఆగ్రహం

**విజయవాడ,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ ఇవాళ కూడ టిడిపి సభ్యులను స్పీకరు తమ్మినేని సీతారామ్ సస్పెండ్ చేసారు.ఈ సందర్భంలో తమ్మినేని టిడిపి సభ్యులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. మీలో స్పీకరు అన్న, రాజ్యాంగం పట్ల, మిమ్మల్ని గెలిపించిన ప్రజల పట్ల కనీస గౌరవం లేదని మండిపడ్డారు. ఎంచేస్తారో తెలియదు,ప్రజా సమస్యలు పట్టవు అంటూ మండిపడ్డారు. బుధవారం సభ ప్రారంభమైన వెంటనే టిడిపి సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెడ్‌లైన్ దాటి స్పీకర్ పోడియం వద్దకు టిడిపి సభ్యులు వెళ్లారు. వాయిదా తీర్మానంపై పట్టుబట్టారు టిడిపి సభ్యులు.స్పీకర్‌పై కాగితాలు చించి విసిరారు. ప్రాజెక్టులు,రైతు సమస్యలపై చర్చ చేపట్టాలని టిడిపి సభ్యులు చర్చకు పట్టుబట్టారు. రైతులను,పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారంటూ నినాదాలు చేశారు.ఈ క్రమంలో టిడిపి సభ్యులను సభ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు. మూడవ రోజు సమావేశాలు ప్రారంభమైన వెంటనే టిడిపి సభ్యులు ఆందోళనకు దిగడంతో సభ నుండి ఒక రోజు స్పీకర్ వారిని సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేసినా సభ్యులు సభలోనే కొనసాగుతూ నినాదాలు చేస్తుండటంతో గందరగోళం పరిస్థితులు నెలకొన్నాయి.వారిని మార్షల్ బయటకు తీసుకుని వెళ్లారు. రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాంటూ టిడిపి సభ్యులు నినాదాలు చేశారు. టిడిపి సభ్యుల నినాదాల మధ్యే పలు బిల్లులకు ఆమోదం

>>2

## డ్వాక్రా మహిళల రుణాల
# రద్దుపై పరిశీలిస్తున్నాం


### నా సంపాదన పదిమందికి పంచేందుకు సిద్ధం

### క్రియశీలక సభ్యుల బీమా చెక్కుల పంపిణీలో పవన్‌కల్యాణ్




**అమరావతి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన-టిడిపి ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయని సిఎం జగన్ అసత్య ప్రచారం చేస్తున్నారని, నా వ్యక్తిగత సంపాదనే ప్రజలు కష్టాల్లో ఉంటే పంచే మనస్తత్వం ఉన్నవాడిని అని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ అన్నారు.. ప్రజలు కట్టిన పన్నులు, ప్రజాధనం ఇంకెంత ఉదారంగా అందిస్తామో ప్రజలు అర్థం చేసుకోవాలని పవన్ స్పష్టం చేశారు.. జనసేన-టిడిపి ప్రభుత్వంలో ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని పథకాలు కచ్చితంగా కొనసాగుతాయని, ఒక్క పథకం కూడా ఆగదన్నారు.. జగన్ ఏరోజు తన జేబులోనుంచి రూపాయి కూడ తీయరని, సొంత సొమ్ము కోట్లాది రూపాయలు తీసి కష్టాల్లో

>>2



## అమిత్‌షాతో
# బాబు భేటీ!

### నేడు కూడా ఢిల్లీలోనే..

**అమరావతి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ సమీకరణలు ఎప్పటికపుడు వేగంగా మారుతున్నాయి..ఈ నేపథ్యంలో తాజా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యేందుకు టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు బుధవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు.. రాత్రికి అమిత్‌షా నివాసంలో భాజపా ప్రముఖ పెద్దలతో కలిసి చంద్రబాబు భేటీ అయ్యారు. అంతేకాకుండా రాత్రికి ఢిల్లీలోనే చంద్రబాబు బస చేశారు. ఇదిలా ఉండగా ఢిల్లీకి బయలు దేరే ముందు చంద్రబాబు ముఖ్యనేతలతో భేటీ అయ్యారు. తాజా రాజకీయ సమీకరణాలు, క్షేత్ర స్థాయి పరిస్థితులపై చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావు, రామానాయుడు, డోలా బాల వీరాంజనేయ స్వామి తదితరులు పాల్గొన్నారు. ఢిల్లీ నుంచివచ్చిన పిలుపు వచ్చిందని నేతలతో పేర్కొన్న చంద్రబాబు అక్కడకు వెళ్లాక ఎందుకు పిలిచారు ఏంటనేవిషయం తెలుస్తుందనిఅన్నట్టు సమాచారం.

**ప్రభుత్వ లేఖపై బాబు అభ్యంతరం:** ఇదిలా ఉండగా, రాష్ట్ర సమాచార కమిషన్ల నియామకంపై సిఎం జగన్ అధ్యక్షతన గురువారం నిర్వహించనున్న సమావేశానికి రావాలని కమిటీలోని సభ్యుడైన ప్రతిపక్షనేత చంద్రబాబుకు రాష్ట్ర ప్రభుత్వం లేఖరాసింది. ఖాళీ అయిన 3 సమాచార కమిషనర్లభర్తీకి నిర్వహించేకమిటీ సమావేశానికి హాజరు కావాలని ప్రభుత్వం ఆ

>>2



బుధవారం సచివాలయంలో సిఎం జగన్‌కు బడ్జెట్ పత్రాలను అందజేస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన, అధికారులు

# సకల జనుల సంక్షేమ పద్దు

>> సుపరిపాలిత ఆంధ్ర, ఆరోగ్య ఆంధ్ర, మహిళా మహారాణుల ఆంధ్ర, అన్నపూర్ణ ఆంధ్ర,వ్యవసాయాంధ్రలను అమలు చేస్తున్నామన్నారు.కౌటిల్యుడు (చాణుక్యుడు) రాసిన అర్థశాస్త్రంలో యుద్ధనీతితో పాటు ప్రజా సంక్షేమం,పన్నుల గురించి చాలావిషయాలున్నాయి.పాలకుడు ప్రజలు సంతోషమే తన సంతోషంగా భావించాలన్న కౌటిల్యుడు మాటలకు అద్దంగా నిలిచేలా జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలన సాగిందని బుగ్గన పేర్కొన్నారు.సవాళ్లను అధిగమిస్తూ అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఒక్కో అడుగు ముందుకు వేశామని,సుస్థిర అభివృద్ధి దిశగా వైఎస్సార్సీ ప్రభుత్వం సంక్షేమాభివృద్ధి కోసం కృషి చేసిందని బుగ్గన చెప్పారు.ఆర్థికవేత్త జెఎం కీన్స్ 1936లో రచించిన ది జనరల్ థియరీ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఇంట్రెస్ట్ అండ్ మనీ ఆర్థిక మాంద్యం ఎక్కువగా ఖర్చుపెట్టాలన్న మాటలను కోవిడ్ విపత్తులో అనుసరించామన్నారు. ఐదేళ్ల పాలన ఏడు విధానాలను అనుసరించామన్నారు. సుపరిపాలన,సామర్థ్య,మహిళా మహారాణులు, అన్నపూర్ణ, సంక్షేమ,సంపన్న,భూభద్ర ఆంధ్ర విధానాలతో ముందుకు నడిపించామన్నారు.ఆర్థిక పరిస్థితి బాగుంటే, కోవిడ్ లేకపోయిఉంటే అభివృద్ధి కార్యక్రమాలు మరెన్నోచేసేవాళ్లం అనిఅన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వ హయంలో చేయాల్సిన దానికన్నా అట్టడుగు వర్గాలకు ఎక్కువ మేలు చేసామన్నారు. ప్రభుత్వం లేకపోతే బతకడం కష్టంగాఉన్న నిస్సహాయ పేదవర్గాలే మా ప్రాధాన్యత అని బుగ్గన పేర్కొన్నారు. గత అయిదేళ్లలో బడ్జెట్‌లో విద్య, వైద్యం, మహిళా సాధికారత, వ్యవసాయరంగాలకు పెద్దపీట వేసామని చెప్పారు. బడ్జెట్‌లో సుపరిపాలన అంశాన్ని బుగ్గన ప్రస్తావిస్తూ గడప,గడపకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు, 1.35లక్షల సచివాలయ ఉద్యోగాలు,2.6 లక్షల మంది వలంటీర్ల నియామకం,రెవెన్యూ డివిజన్లకు 55 నుంచి 78కి పెంపు,ప్రతి జిల్లాలో దిశ పిఎస్‌లను ఏర్పాటు చేసామన్నారు. 13 నుంచి 26 జిల్లాలకు పెంపు, విద్యా విషయానికివస్తే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం, రూ.3.367 కోట్లుతో విద్యాదీవెన కిట్లు, 47లక్షల మంది విద్యార్థులకు విద్యా కానుక, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఐబీ విద్యావిధానం,మనబడి- నాడు, నేడులో 99.81శాతం స్కూళ్లలో మౌలిక సదుపాయాలు, 77 గిరిజన మండ లాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం,ఉచితంగా విద్యార్థులకు 9,52,926 ట్యాబ్స్,34లక్షల మంది విద్యార్థులకు ఉపయోగం,రూ.11.901 కోట్లుతో జగనన్న విద్యాదీవెన రూ.4,267 కోట్లు జగనన్న వసతి దీవెన ఇప్పటి వరకు 52లక్షల మందికి లబ్ధి,డ్రాప్ అవుట్‌శాతం 20.37 నుంచి 6.62శాతంకు తగ్గింపు,విదేశీ విద్యా దీవెన కింద 1858 మందికిలబ్ధి, ప్రపంచంలోని 50 ఉన్నత విద్యాలయాల్లో విద్యార్థులకు సాయం అందించామన్నారు. ఆరోగ్య సంరక్షణకు సంబంధించి బోధనా ఆస్పత్రులకు 16.852కోట్లు ఖర్చు, నిర్విరా మంగా 1142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఫ్యామిలీ డాక్టర్ పేరుతో వినూత్న కార్యక్రమం,వైఎస్సార్ ఆరోగ్యశ్రీ రూ.25లక్షలకు పెంపు,ఆరోగ్యశ్రీ పథకంలో వ్యాధులను 3257కు పెంపు,2019-23 మధ్యలో ఆరోగ్యశ్రీ ద్వారా 35,91లక్షల మందికి లబ్ధి,కిడ్నీ రోగులకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం, పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు,జగనన్న ఆరోగ్యసురక్ష కింద 10,754 శిబిరాలు,1కోటి67లక్షల కుటుంబాలకు ఉచితంగా ఆరోగ్యసేవలు,,53,126 మంది ఆరోగ్య సిబ్బంది నియామకం జరిగిందన్నారు.నైపుణ్యాభివృద్ధి,శిక్షణ పరంగా చూస్తే ఏపీలో 192 స్కిల్‌హబ్‌లు,27 స్కిల్ కాలేజీ స్థాపించడం జరిగింది.2023-24 ఆర్థిక సంవత్సరంలో 21 రంగాల్లో 1.06లక్షల మంది అభ్యర్థులకు శిక్షణఇవ్వగా 95శాతం మంది ఉద్యోగ అవకాశాలు పొందారు. విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి 201 ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలల్లో వర్చు వల్ ల్యాబ్‌లు,క్లాస్‌రూంలు ఏర్పాటు,14 పారిశ్రామిక శిక్షణా కేంద్రాల్లో పలు సంస్థల సహాయంతో ఆధునాత యంత్రాలు, యంత్ర పరికరాలతో ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి జెండర్,చైల్డ్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాం,జగనన్న అమ్మఒడి పథకం ద్వారా 43లక్షలు 61వేల మంది మహిళలకు రూ.26,067కోట్లు అందించామన్నారు. ఈ పథకంవల్ల 1 నుంచి ఇంటర్మీడియట్ వరకు 83లక్షలమంది విద్యార్థులకు ప్రయోజనం కలిగింది. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా 26లక్షల మందికి జీవనోపాధికి భద్రత కల్పించడానికి రూ.14,129కోట్లు చెల్లించామన్నారు. జగనన్న పాలవెల్లువ పథకం కింద 3.60 లక్షల మంది మహిళలకు రూ.2,697 కోట్లు ఖర్చు చేసారన్నారు.స్త్రీ,పిల్లలు భద్రతను పెంపొందించా మన్నారు.దిశా మొబైల్ యాప్ దిశగా పెట్రోల్ వాహనా లతో పాటు 26 దిశ పోలీసు స్టేషన్లను ప్రారంభించామన్నారు. ప్రభుత్వానికి ముఖ్యమైన బాధ్యత ఏమిటంటే,ఇతరులు ఇప్పటికే చేస్తున్న పనులు చెయ్యడం,లేదా అవే పనులు కొంచెంద మెరుగ్గా లేదా అధ్వాన్నంగా చెయ్యడంకాదు,కానీ ఇప్పటివరకు అసలు ఎవ్వరు చేయని పనులు చెయ్యడం అని ప్రముఖ ఆర్థికవేత్త జెఎం కీన్స్ మాటలతో మా ప్రభుత్వం యొక్క కొన్ని ముఖ్య మైన వినూత్న కార్యక్రమాల ప్రభావం,వాటి సత్ఫలితాలను గౌరవ సభకు తెలియజేస్తున్నారన్నారు"యఃప్రజాః సుఖే సుఖినోస్తరా రామాః తదర్థ స్వార్థేషు పరేషు నియంతారాః" అంటే పాలకుడు అనేవాడు తన ప్రజల ఆనందాన్ని,శ్రేయస్సును తన సొంత ఆనందం శ్రేయస్సు"ఈ విషయం దృష్టిలో ఉంచుకుని తమ ప్రయత్నం సాగిస్తున్నామన్నారు.సభలో సిఎం జగన్ ఆర్థికమంత్రి ప్రసంగం ఆద్యంతంవిన్నారు. ఒక దేశం యొక్కగొప్పదనం దానిపరిమాణంలో మాత్రమేకాదు,ఆ దేశప్రజల సంకల్పం, ఐక్యత,సత్తువ, క్రమశిక్షణ, పటిష్టమైన నాయకత్వం ఆ దేశాన్ని చరిత్రలో గౌరవనీయమైన నిలుపుతుందని సింగపూర్ జాతిపితగా ప్రసిద్ధిగాంచిన లీ క్వాన్ యూ అన్నారు. మాప్రభుత్వం రూ.20వేల కోట్ల వ్యయంతో నాలుగు పర్యావరణహిత ఓడరేవులను, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట,కాకినాడలో నిర్మించడం జరిగిందన్నారు.వీటి ద్వారా 2025-26 ఆర్థిక సంవ త్సరం నాటికి 110 ఎంటీపీఏ అదనపు సామర్థ్యం సృష్టించడం ద్వారా 75వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మా ప్రభుత్వం రూ.3800 కోట్లు వ్యయంతో 10 ఫిషింగ్ హార్బర్‌లను జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్టణం, ఉప్పాడ, బుడగట్లపాలెం,కొత్తపట్నం,ఓడరేవు, బియ్యపుతిప్ప, మచిలీపట్టణంలో నిర్మిస్తోంద న్నారు. వీటిద్వారారూ.9వేలకోట్లు స్థూలవిలువ రూ.4.50 లక్షలటన్నుల చేపలు,రొయ్యలవేటద్వారా లక్షమందికిఉపాధి అవకాశాలు కల్పించ డ్డాయి.ఆయా అంశాలను ప్రస్తావించినప్పుడుఆయన ప్రసంగపాఠం పుస్తకంను పరిశీలించారు.

# సస్పెన్షన్

>> తెలిపింది. అనంతరం స్పీకర్ ఆఫీసు లోకి చొచ్చుకు వెళ్లేందుకు టిడిపి ఎంఎల్‌ఏలు ప్రయత్నం చేయగా మార్షల్స్ అడ్డుకున్నారు. స్పీకర్ ఆఫీస్ ముందు సస్పెండ్ అయిన టిడిపి ఎంఎల్‌ఏలు నినాదాలు చేశారు.దీంతో ఎమ్మెల్యేలు నందమూరి బాలకృష్ణ, బెందాళం అశోక్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, నిమ్మల రాయానాయుడు, ఏలూరి సాంబశివరావు, డోలా బాలవీరాంజనేయ స్వామిని సస్పెండ్ చేయాలని సభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పీకర్ తమ్మినేని సీతారామ్‌కు సూచించారు. అనంతరం రాష్ట్రంలోని బీసీల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం పాటుపడుతోందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. బడ్జెజ్ సెషన్‌లో భాగంగా బుధవారం అసెంబ్లీలో ఆయన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

# డిఎస్సీ నోటిఫికేషన్

>> దని.. ఆ వెంటనే ఏప్రిల్ 2వ తేదీన ఫైనల్ కీ విడుదల చేస్తామని చెప్పారాయన. ఏప్రిల్ 7వ తేదీన డిఎస్సీ ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు.టెట్ ప్రక్రియ ఇలా ఉంటుంది. ఈ నెల 8వ తేదీ నుంచి టెట్ ప్రక్రియ (నోటిఫికేషన్‌తో) ప్రారంభం అవుతుంది. ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీల్లో వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలి. 19వ తేదీన ఆన్‌లైన్ మాక్ టెస్ట్ రాసేందుకు అభ్యర్థులకు వీలు కల్పిస్తారు. 23వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 27వ తేదీ నుంచి మార్చి 9వ తేదీ లోపు రెండు సెషన్స్‌లో టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ప్రాథమిక కీ మార్చి 10వ తేదీన. కీ పై అభ్యంతరాల స్వీకరణ 11వ తేదీ దాకా ఉంటుంది. ఫైనల్ కీ మార్చి 13వ తేదీన రిలీజ్ చేస్తారు. మార్చి 14వ తేదీన టెట్ తుదిఫలితాలు వెలువడతాయి. వేరే రాష్ట్రాల్లో ఉంటున్న ఎపికి చెందిన వారి కోసం కూడా పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎపి విద్యాశాఖ మంత్రి బొత్స తెలిపారు. అభ్యర్థులు పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించాలని మంత్రి బొత్ససత్యనారాయణ వెల్లడించారు.

# గెలుపు ఖాయం

>> పేటలో అన్నమాచార్య యూనివర్శిటీ, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలలో గోదావరి గ్లోబల్ యూనివర్శిటీ,కాకినాడ జిల్లా సూరంపాలెంలో ఆదిత్య యూనివర్శిటీల ఏర్పాటుకు ఆమోదం, ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఈ నెల 5న ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నరన ప్రసంగానికి ఆమోదం మంత్రిమండలిలో చేసారు. ఈ సందర్భంగా మనం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల అమలుకు అనుగుణంగా ఓటాన్ అకౌంట్‌ను రూపొందించినందుకు బుగ్గనను సమావేశంలో సీఎం జగన్ అభినందించారు. చరిత్రలో ఎన్నికలమేనిఫెస్టోటను పవిత్ర గ్రంథంలా భావించి అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. ఓటాన్ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒకే ఒక్కపార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కోవిడ్ లేకపోయి ఉంటే అభివృద్ధి కార్యక్రమాలు మరెన్నో చేసే వాళ్లం అన్నారు,



బుధవారం రూర్కేలాలో భారత్ జోడోయాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ

# రద్దుపై పరిశీలిస్తున్నాం

>> ఉన్నవారికిచ్చే వ్యక్తిని అని అన్నారు. ప్రజా ధనాన్ని పదిలంగా ఇస్తానని అన్నారు. అవసరం అయితే పదిరూపాయలు అధికంగా అందిస్తాం తప్ప, ఇపుడున్న ఏ పథకాన్ని నిలిపేది లేదని తెలిపారు.. ఇటీవల వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు పార్టీ నుంచి బీమా సాయాన్ని బుధవారం సాయంత్రం ఇక్కడి జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన అందజేశారు.. ఈసందర్భంగా పవన్ మాట్లాడారు.. తమ స్వయం శక్తితో దేశానికి ఆదర్శంగా నిలిచిన డ్వాక్రా మహిళలకు రుణాలు రద్దు చేసి ప్రోత్సహించే విషయం కచ్చితంగా మా దృష్టిలో ఉందన్నారు. డ్వాక్రా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయన్నారు. రుణాల విషయంలో వారి సమమస్యలు తెలుసుకున్నామన్నారు. జనసేన-టిడిపి ప్రభుత్వంలో మాఫీ చేసే అంశాన్ని అధ్యయనం చేస్తున్నామని తెలిపారు.. రద్దు దిశగా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి సాయం చేయటానికి ప్రతిసారి అధికారం అవసరం లేదని, అయితే జనసేన పార్టీ చేస్తున్న మానవతా సాయానికి అధికారం తోడయితే రాష్ట్రంలోని ప్రతిఒక్కరిని ఆపదలో ఆదుకునే అవకాశం లభిస్తుందని చెప్పారు.

సినిమాలు చేసిన నా కష్టార్జితాన్ని పార్టీ కోసం వెచ్చిస్తున్నానని, కష్టంలో ఉన్న జనసేన కుటుంబంలోని సభ్యులకు అండగా నిలవటం బాధ్యతగా భావిస్తానని అన్నారు. కేవలం ఆర్థిక సహాయం కాకుండా త్వరలోనే క్రియాశీలక సభ్యుల పిల్లలకు కూడా ప్రత్యేకంగా ఒక నిధి ఏర్పాటు చేసి వారి చదువుల కోసం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు.. ఆశయం కోసం పనిచేసే జనసైనికులు అనుకోని ప్రమాదంలో మృతిచెందితే మొదటి తల్లడిల్లిపోయేది తానేనని పవన్ అన్నారు.చాలా సార్లు వ్యక్తిగతంగా వారికి సహాయం అందించామని తెలిపారు. అయితే దీన్ని వ్యవస్థీకృతం చేసి అందరికీ బీమా కల్పించటం ద్వారా అందరికీ సాయం అందుతున్న ఆలోచనతో రాజకీయ పార్టీగా గుర్తింపు సాధించటం గర్వకారణంగా ఉందన్నారు.. మార్చి చివరి నాటికి క్రియాశీలక సభ్యుల బీమా గడువు తీరిపోతుందని, వెంటనే అన్ని బీమాలను రెన్యూవల్ చేయాల్సి ఉందన్నారు.

అయితే ఆ సమయానికి జనసైని కులు, వీర మహిళలు, క్రియాశీలక కార్యకర్తలు, వలంటీర్లు, నాయకులు అంతా ఎన్నికల హడా వుడిలో ఉంటారని బీమా రెన్యూవల్ 3 నెలలకు పొడిగించామని అన్నారు. దానికి సంబంధించిన సొమ్మును నా వ్యక్తిగత సంపాదన నుంచే రూ.3.5 కోట్లు చెల్లించామని తెలిపారు.. పార్టీకోసం నిరం తరం కష్టపడే కార్యకర్తల కోసం వారి భద్రత కోసం నిరంతరం ప్రాధాన్యం ఇస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి పార్టీ గెలుపులో ప్రతిఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరుతున్నానని పవన్ అన్నారు.

# హైదరాబాద్‌లో కొత్తగా డ్రోన్ పోర్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి7:** ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ఆర్ఎస్సీ)తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎస్.ఎన్.రెడ్డి,ఎన్.ఆర్.ఎస్సీ డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బాబు భేటీ!

>>లేఖలో పేర్కొందఇ. కాగా 8న సెలక్షన్ కమిటీ సమావేశం ఉందని మూడు రోజులకుముందుగానే సమాచారం ఇవ్వడంపై చంద్రబాబు అభ్యతరం తెలిపారు. కనీసం రెండువారాల ముందుగా సమాచారం ఇవ్వాలని లేఖ ద్వారా చంద్రబాబు బదులిచ్చారు. అంతేకాకుండా కమిషనర్ల పోస్టులకు దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు కూడ ఇవ్వాలని కోరారు.

# బడ్జెట్‌లో సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

**విజయవాడ.ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్(మధ్యాంతర ఆర్థిక ప్రణాళిక)ను ప్రవేశపెట్టింది.ఈ బడ్జెట్ ప్రవేశపెట్టింది.ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చింది.ఆయా రంగాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించింది

ఆయా సంక్షేమ రంగాల వారిగా గమనిస్తే ఏడు అంశాల ఆధారంగా బడ్జెట్ రూపకల్పన జరిగింది. సుపరిపాలన,సామర్ధ ఆంధ్ర, మన మహిళా మహారాణుల ఆంధ్ర, సంపన్నుల ఆంధ్ర, సంక్షేమ ఆంధ్ర, భూభద్ర ఆంధ్ర,అన్నపూర్ణ ఆంధ్ర అనే దిశలో బడ్జెట్‌కు రూపకల్పన చేసారు,.

- 93వేల అటవీ భూములు సాగు రైతులతో సహా మొత్తం 53లక్షల 50 వేల రైతుల ఖాతాల్లో 33,300 కోట్లు జమ
- డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంటల భీమా పథకంక్రింద 54లక్షల55వేల మంది రైతుల ఖాతాల్లో 7,802 కోట్లు భీమా
- వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల క్రింద 73 లక్షల 88 వేల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 1,836 కోట్లు జమ
- 10,778 వైఎస్ఆర్ రైతు భరోసాకేంద్రాలు, ఉచిత వ్యవసాయ విద్యుత్‌పై రూ.37,374 కోట్లు సబ్సిడీ
- 3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాట3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశాం
- ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద పంట నష్టపోయిన 22.65 లక్షల మంది రైతులకు 1,977 కోట్లు అందించాం. మరో 1200 కోట్లు ఈ నెలలో అందించబోతున్నాం.127 కొత్త వైఎస్ఆర్ వ్యవసాయ పరీక్షా కేంద్రాల ఏర్పాటు.
- ఉద్యాన వన రంగం లోని వివిధ పథకాల ద్వారా 17 లక్షల 27 వేల మంది రైతులకు లబ్ధి జరిగేలా 4,363 కోట్లు
- జగనన్న పాల వెల్లువ ద్వారా అమూల్ సంస్థ సహకారంతో 365 కోట్ల రూపాయల పెట్టుబడితో చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ చేశాం.,340 సంచార పశు వైద్యశాలల సేవలను అందుబాటులోకి తెచ్చాం.
- వైఎస్ఆర్ మత్స్యకార భరోసా క్రింద 2 లక్షల43 వేల మంది మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని 4వేల నుండి 10 వేలకు పెంచాం.
- 20,034 మత్స్యకారుల పడవలకు వాడే డీజిల్,ఆయిల్‌పై సబ్సిడీని పెంచాం.10 ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం చేపట్టాం.2వేల ఫిష్ ఆంధ్రా రిటైల్ దుకాణాలు
- వైఎస్ఆర్ పెన్షన్‌ను మూడువేలకు పెంచాం.66.35 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం.పెన్షన్లకు ఐదేళ్ళలో 84,731 కోట్లు ఖర్చు చేశాం
- 9260 వాహనాల ద్వారా ఇంటికే రేషన్ పంపిణీ వైఎస్ఆర్ భీమా క్రింద 650 కోట్లు ఖర్చు.
- ఇబిసి నేస్తం క్రింద రూ.1257కోట్లు పంపిణీ.కళ్యాణ్‌మస్తు,షాదీ తోఫా క్రింద రూ.350 కోట్ల పంపిణీ,
- కాపు నేస్తంక్రింద రూ.39.247కోట్ల పంపిణీ.నేతన్న నేస్తంక్రింద రూ.983 కోట్లు.
- జగనన్న తోడు క్రింద రూ.3374 కోట్లు.జగనన్న చేదోడు క్రింద రూ.1268 కోట్లు.
- వాహన మిత్ర క్రింద రూ.1305 కోట్లు.బీసీ సంక్షేమం కోసం రూ.71,170 కోట్లు ఖర్చు.బీసీలకు 56 కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు
- ఉద్యాన వన రంగం లోని వివిధ పథకాల ద్వారా 17 లక్షల 27 వేల మంది రైతులకు లబ్ధి జరిగేలా రూ.4,363 కోట్లు
- 9260 వాహనాల ద్వారా ఇంటికే రేషన్ పంపిణీ వైఎస్ఆర్ భీమా క్రింద 650 కోట్లు ఖర్చు.ఈబీసీ నేస్తం క్రింద రూ.1257 కోట్లు పంపిణీ.
- కళ్యాణ్‌మస్తు,షాదీతోఫా క్రింద రూ.350 కోట్ల పంపిణీ,కాపు నేస్తంక్రింద రూ.39.247 కోట్ల పంపిణీ.
- నేతన్న నేస్తం క్రింద రూ.983 కోట్లు.జగనన్న తోడు క్రింద రూ.3374 కోట్లు. జగనన్న చేదోడు క్రింద రూ.1268 కోట్లు.వాహన మిత్ర క్రింద రూ.1305 కోట్లు.
- బిసి సంక్షేమం కోసం రూ.71,170 కోట్లు ఖర్చు.బీసీలకు 56 కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు

SINGAM BULL RED WEDNESDAY
Drawdate on:07/02/24

| DAY - SINGAM SERIES Dr No:225 | DAY - BULL SERIES Dr No:225 |
|---|---|
| 1st Prize Rs.100000/- 166746 | 1st Prize Rs.100000/- 737027 |
| 2nd Prize Rs.7000/- 36431 | 2nd Prize Rs.7000/- 85706 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01593 02942 06382 12556 12872 | 16957 21206 57715 63106 69052 |
| 21102 31631 62457 66650 76352 | 79540 80550 84855 93686 98696 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| [illegible] | [illegible] |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| [illegible] | [illegible] |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| [illegible] | [illegible] |

ROSA DEAR PEARL WEDNESDAY
Drawdate on:07/02/24

| DAY - ROSA SERIES Dr No:225 | DAY - DEAR SERIES Dr No:225 |
|---|---|
| 1st Prize Rs.100000/- 314998 | 1st Prize Rs.100000/- 268126 |
| 2nd Prize Rs.7000/- 34758 | 2nd Prize Rs.1000/- 48545 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| [illegible] | [illegible] |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| [illegible] | [illegible] |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| [illegible] | [illegible] |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| [illegible] | [illegible] |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
Drawdate on:07/02/24

| DAY - THANGAM SERIES Dr No:225 | DAY - VAIRAM SERIES Dr No:[illegible] |
|---|---|
| 1st Prize Rs.100000/- [illegible] | 1st Prize Rs.50000/- [illegible] |
| 2nd Prize Rs.7000/- [illegible] | 2nd Prize Rs.7000/- [illegible] |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| [illegible] | [illegible] |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| [illegible] | [illegible] |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| [illegible] | [illegible] |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| [illegible] | [illegible] |

[illegible] FORTUNE WEDNESDAY
Drawdate on:07/02/24

| | |
|---|---|
| [illegible] | [illegible] |

[illegible] STAR WEDNESDAY
Drawdate on:07/02/24

| | |
|---|---|
| [illegible] | [illegible] |

[illegible] EMERALD WEDNESDAY
Drawdate on:07/02/24

| | |
|---|---|
| [illegible] | [illegible] |

**వారం - వర్జ్యం**

తేది : 08-02-2024, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, బహుళపక్షం
త్రయోదశి ఉ.11.18 ఉత్తరాషాఢ రా.2.13
వ.ఉ.11.49-1.15
దు.ఉ.10.35-11.21
2) మ.3.10-3.56 ధనిష్ఠ కార్తె
శుభసమయం ఉ.7.40-8.30
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

**వార్తాఫలం**

**మేషం :** ప్రతి విషయాన్ని పోటీగా తీసుకొని స్ఫూర్తితో పూర్తి చేయగలుగుతారు. ధనలాభం.

**వృషభం :** కఠినమైన నిర్ణయాలు తీసుకుని వాటిని అమలు పరుస్తారు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు.

**మిథునం :** కుటుంబంలో అందరితోనూ మీ సంబంధ బాంధవ్యాలు మరింత బలపడతాయి.

**కర్కాటకం :** నూతనమైన అవకాశాలు కలిసి వస్తాయి. ఆనందోత్సాహాలు కలిగి ఉంటారు.

**సింహం :** వృత్తి వ్యాపారాలలో మీదే పై చేయిగా ఉంటుంది. శుభ ఆహ్వానాలు అందుతాయి.

**కన్య :** ఆర్థిక విషయాలు లాభసాటిగా ఉంటాయి. రావలసిన బాకీలు చేతికంది వస్తాయి.

**తుల :** మీ ప్రమేయం లేకుండానే కొన్ని శుభఫలితాలు చేకూరుతాయి. అధికంగా శ్రమిస్తారు.

**వృశ్చికం :** భూమి కొనుగోలు వ్యవహారాలు సానుకూలం పడుతుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు :** విలువైన వస్తువుల కొనుగోలుకు అధికంగా ఖర్చు చేస్తారు. ఓర్పు కలిగి ఉంటారు.

**మకరం :** అవసరాలకు సరిపడా ధనాన్ని సముపార్జించుకో గలుగుతారు. దైవదర్శనం.

**కుంభం :** వివాహాది శుభకార్య చర్చలు సానుకూల ఫలితాలనిస్తాయి. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

**మీనం :** [illegible] మొండి వ్యవహారాలలో ఒక కదలికను తీసుకు రాగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, [illegible], హైదరాబాద్

# రిగ్గింగులు చేసే సంస్కృతి చంద్రబాబుది

## - ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

**విజయవాడ.ఫి బ్రవరి7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీల ఓట్లను హరించి రిగ్గింగులు చేసే సంస్కృతి చంద్రబాబుదని డిప్యూటీ సీఎం నారాయణస్వామి వ్యాఖ్యానించారు. ఆయన బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో నారాయణస్వామి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఏనాడైనా బలహీనవర్గాలని ఇంటికి పిలిపించి గుక్కెడు నీళ్ళయినా చంద్రబాబు ఇచ్చాడా ?,ఓట్ల మీద ఉన్న ప్రేమ పేదల మీద బాబుకు లేదన్నారు.బడుగు,బలహీన వర్గాలను రాజ్యాధికారం వైపు సీఎం జగన్ నడిపిస్తున్నారన్నారు. అహంకారంతో,అక్కసుతో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబు ఏ పార్టీకి అధ్యక్షుడో అర్ధం కావడం లేదన్నారు. చంద్రబాబు మాట,మాటకి నన్ను ఉద్దేశించి మాట్లాడారు,బానిసని విమర్శిస్తున్నారు. చంద్రబాబు దళితులు అంటే వ్యతిరేకం అన్నారు.నా శాఖలో నేను ఏ విధంగా పనిచేసానో ప్రజలకు తెలుసునన్నారు.ఇప్పటి వరకు నేను ఎవరికి తలవంచలేదు.అవినీతి గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకి లేదు.ఎస్సీల గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు అసలు లేదన్నారు. ఉపముఖ్యమంత్రిగా సీఎం జగన్ నాకు అవకాశం కల్పించారు.నా జీవితంలో నేను పేదవారికి సేవ చేసే అవకాశం లభించింది. చంద్రబాబు పెద్దిరెడ్డిని దోపిడీ చేసారంటున్నారు. రాష్ట్రంలో సీఎం జగన్‌ను, చిత్తూరులో పెద్దిరెడ్డిని వీరు ఏమీ చేయలేరన్నారు. అందుకే ఆరోపణలు చేస్తున్నారన్నారు.గతంలో హెరిటేజ్ వాహనంలో ఎర్ర చందనం స్మగ్లింగ్ జరిగింది వాస్తవం కాదా?,హైదారాబాద్‌లో రూ.100కోట్లు ప్యాలస్ కట్టుకున్నది ఎవరు?, ఒక దళిత నియోజకవర్గానికి ఏం చేసారో చెప్పాలన్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా చిత్తూరు జిల్లాకు ఏం చేసారో చెప్పాలన్నారు. చంద్రబాబుతో పనిచేసేవారు అంతా అభివృద్ధి నిరోధకులు అన్నారు.

# విరాళాలు వెనక్కి ఇచ్చేస్తున్న పవన్

## టిక్కెట్లకోసం వచ్చే విరాళాలకు జనసేన తిరస్కృతి



**విజయవాడ.,ఫి బ్రవరి7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఒకప్పుడు ఎన్నికల్లో పోటీ చేయాలంటే డబ్బు ఖర్చు చేసే పరిస్థితి ఉండాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొణిదెల అన్నారు.ఇప్పుడు ఎందుకో మరి పార్టీకి పలువురు నాయకులు ఇచ్చిన భారీ విరాళాల చెక్కులను వెనక్కితిప్పి పంపిస్తున్నారు.ఎన్నికల సమయంలో ఆయన .ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పలువురి ఆశ్చర్యపరుస్తుంది.ఇలా విరాళాలు ఇచ్చిన వారంతా ఎదో ఆశించే తమ వద్దకు వస్తున్నారని పవన్ భావిస్తున్నారంటున్నారు.ఇటువంటి వారు తమకు ఫలానా సీటు కావాలంటే ఇవ్వలేమని, వారితో ముందే తెగ తెంపు చేసుకోవడం మంచిదని ఆయన భావిస్తున్నారంటున్నారు. తమకు విరాళంగా వచ్చిన డబ్బులన కూడ నమ్ముకున్న నాయకుల కోసం వెనక్కి ఇచ్చేస్తున్నారు ప్రజలు, పార్టీ శ్రేణులు,సీటు ఆశించని ప్రముఖుల నుండి మాత్రమే విరాళాలు తీసుకోవాలని జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశించినట్లు తెలుస్తోంది. జనసేనాని పవన్‌కళ్యాణ్.రాజకీయ పార్టీకు కార్పొరేట్ సంస్థలు,వ్యాపారులు విరాళాలు ఇస్తుంటారు. జనసేన పార్టీకి కూడ కొందరు విరాళాలు ఇచ్చారు. అందుకు వాళ్ళు వెంటనే ప్రతిఫలం ఆశించారట.ఎన్నికల వేళ ఇలా విరాళాలు ఇచ్చినట్లే ఇచ్చి ఫలానా సీటు కావాలంటూ కోరుతున్నారట.ఇలా విరాళాల పేరిట సీట్ల కొనుగోలుకు ప్రయత్నిస్తున్న వారిపై జనసేన అధ్యక్షులు పవన్ కల్యాన్ సీరియస్ అయ్యారు. టికెట్ అడిగే వారి చెక్కులను వెంటనే వెనక్కి పంపాలని ఆయన ఆదేశించినట్లు సమాచారం.ప్రజల మధ్యన లేకుండా డబ్బులతో వచ్చి టికెట్ కావాలని అడిగిన ఆశావహులకు పవన్ గట్టిగానే షాకిస్తున్నారంటున్నారు.జ. ఇప్పటికే జనసేన పార్టీకి ఆశావహులు ఇచ్చే విరాళాలను తీసుకోవద్దని వవన్ ఆదేశించారట. అలాగే ఇప్పటికే విరాళాలు ఇచ్చి సీట్లు కోరుతున్న వారి డబ్బులను వెనక్కి ఇచ్చేయాలని పార్టీ వ్యవహారాలు చూసుకునేవారికి పవన్ ఆదేశించారు. దీంతో నిన్న ఒక్కరోజే ఏడు చెక ఉ్కలను జనసేన వెనక్కి పంపినట్లు తెలుస్తోంది. సీటు ఆశిస్తున్న మరికొందరు ఇచ్చిన విరాళాలను కూడ వెనక్కి ఇచ్చేందుకు జనసేన పార్టీ సిద్దమైనట్లు తెలుస్తోంది.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న బీహార్ ఎమ్మెల్యేలు



మల్లన్నను దర్శించుకున్న బీహార్ ఎమ్మెల్యేలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి07,ప్రభాతవార్త** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను బుదువారంనాడు బీహార్ ఏమ్మెల్యేలు 22 మంది శ్రీశైలం మల్లన్న క్షేత్రంకు చేరుకున్నారు.వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఆలయ ఏఈఓ హరిదాసు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఏమ్మెల్యేలు శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధశీర్వాచనాలు వల్లించగా, అర్చకస్వాములు తీర్ధప్రసాదాలు అందజేసారు. అనంతరం వారికి ఆలయ ఆధికారులు శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.బీహార్ ఏమ్మెల్యేలతో పాటు తెలంగాణా రాష్ట్రం అచ్చంపేట ఏమ్మెల్య్ వంశీకృష్ణ ఉన్నారు.




# వ్యాయామంతోనే ఆరోగ్యం

## -అర్చకులు ఆరోగ్యనియమాలపై అవగాహన పెంచుకోవాలి

**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య శాస్త్రంలో వ్యాయామానికి అధిక ప్రాధాన్యత ఉందని, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వ్యాయామం, యోగా, ధ్యానం చేయాలని టిటిడి శ్రీవేంకటేశ్వర ఆయుర్వేదవైద్యనిపుణుడు డాక్టర్ పి.మురళీకృష్ణ తెలిపారు. మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలిగేందుకు యోగా ఉపకరిస్తుందన్నారు. టిటిడి ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు తిరుపతిలోని శ్వేత ఆధ్వర్యంలో ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంలో జరుగుతున్న పున:శ్చరణ తరగతులు బుధవారం కొనసాగాయి. ఈ సందర్భంగా టిటిడి శ్రీవేంకటేశ్వర ఆయుర్వేద వైద్య నిపుణుడు డాక్టర్ పి.మురళీకృష్ణ మాట్లాడుతూ మన ఆరోగ్యం మనచేతుల్లోనే అనే అంశంపై అర్చకులకు చక్కటి మెళకువలు, యోగా,ధ్యానంపై వివరించారు. అర్చకులు చేసే అనుష్టాన ప్రక్రియ ప్రాణాయామంలో ఒక భాగమేనన్నారు. మనస్సు లగ్నం చేసుకోవడానికి యోగా, సూర్యనమస్కారాలు దోహదం చేస్తాయని వివరించారు. ఆరోగ్యకర ఆహార అలవాట్ల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పి.సీతారామాచార్యులు, అర్చకులు పాల్గొన్నారు.

# బాలరాముడి దర్శనానికి ఆర్టీసి ప్రత్యేక బస్సులు!

**విజయవాడ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త ప్రతినిధి :** అయోధ్య బాలరాముడి దర్శనం కోసం దేశం నలుమూలలనుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. ఈ క్రమంలో పలు ప్రాంతాల నుంచి విమానాలు, రైళ్లు అందుబాటులో ఉన్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రామ్‌లల్లా దర్శనానికి వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతోంది. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు ఆర్టీసీ డిపో ఆధ్యాత్మిక క్షేత్రాలు సందర్శించే భక్తుల కోసం కొత్తగా రెండు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేసింది. అందులో ఒక సర్వీసు అయోధ్య మీదుగా కాశీకి, మరోక సర్వీసు అయోధ్య శివకాశి యాత్ర ఇప్పటికే ఫిబ్రవరి 5న అయోధ్య మీదుగా కాశీకి కొవ్వూరు డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి వెళ్లింది. యాత్రలో భువనేశ్వర్‌లోని లింగరాజు ఆలయం, పూరి జగన్నాథ స్వామి ఆలయం, కోణార్క్‌లోని సూర్య ఆలయం, జాజిపూర్ గిరిజా దేవి శక్తిపీఠం, ప్రయాగ త్రివేణి సంగమం, నైమిశారణ్యం సుదర్శన చక్ర తీర్థం గోమతి నది, లలితా దేవి శక్తిపీఠం, అయోధ్య, సరయు నది, వారణాసి విశ్వనాథ ఆలయం, గంగా నది, గయా మాంగళ్య గౌరీ శక్తిపీఠం, శిరోగయ అరసవెల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం, శ్రీకూర్మం విష్ణుమూర్తి ఆలయం, అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం దర్శనాలు అనంతరం ఫిబ్రవరి 15న కొవ్వూరు చేరుతుంది. ఇందుకోసం ఒక్కొక్క ప్రయాణికుడికి టికెట్ ధర 11,500 రూపాయలుగా ఆర్టీసీ నిర్ణయించింది. ఇక రెండో సర్వీసు అయోధ్య శివకాశి యాత్ర ఫిబ్రవరి 10వ తేదీ మధ్యాహ్నం కొవ్వూరు నుంచి బయలుదేరుతుంది. ఈ యాత్ర సుమారు 13 రోజులు పాటు కొనసాగుతుంది. ఇందుకోసం కోసం ఒక్కొక్క ప్రయాణికుడికి టికెట్ ధర 13,500 రూపాయలుగా నిర్ణయించింది. అయితే కాశీ వరకు పాత సర్వీస్ మాదిరిగానే చేరుకుంటుంది తిరిగి వచ్చే క్రమంలో చిత్రకూట్ సతీ అనసూయ స్తలి, సత్య మహర్షి ఆశ్రమం, ఉజ్జయిని శక్తిపీఠం, మహాకాళ్వేర స్వామి ఆలయం, బాసర సరస్వతి దేవి ఆలయం, ధర్మపురి యోగ నరసింహస్వామి ఆలయం, కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయం, యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి ఆలయం, వరంగల్ వేయి స్తంభాల గుడి మీదుగా మీదుగా కొవ్వూరు చేరుకుంటుంది. అంతేకాకుండా నవశైవ క్షేత్ర దర్శనీ పేరుతో మంత్రాలయం, అలంపురం మహానంది, యాగంటి, బనగానపల్లె, శ్రీశైలం, తిరుపురాంతకం, కోటప్పకొండ విజయవాడ క్షేత్రాలకు బస్సులు ఏర్పాటు చేశారు. వాటికి టిక్కెట్లు ధర 3200 రూపాయలుగా నిర్ణయించారు. అదేవిధంగా దేవాదయ శాఖ సమన్వయంతో శ్రీశైలం దర్శించే భక్తులకు మల్లికార్జున స్వామి దర్శన సౌకర్యం కల్పించే కార్యాచరణకు ఆర్టీసీ ప్రణాళికలు రూపొందించింది. టిక్కెట్ రిజర్వేషన్లతో పాటు దర్శనం టికెట్ కూడా ముందుగానే పొందే అవకాశం కల్పించనున్నారు.

ప్రతి నెల పౌర్ణమి రోజు అరుణాచల గిరి ప్రదక్షిణ చేసేలాగా అరుణాచలానికి ప్రత్యేక సర్వీసును కొవ్వూరు ఆర్టీసీ డిపో ఏర్పాటు చేసింది. అటు ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చడంలో బాధ్యతగా వ్యవహరిస్తూ భక్తుల సౌకర్యార్థం తీర్థయాత్రలకు సంబంధించి కొవ్వూరు డిపో ఏర్పాటు చేసిన ప్రత్యేక సర్వీసుల పట్ల ఆర్టీసీకి పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

# వెంకన్న ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి



**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో మృదంగం విద్వాంసుడు పద్మశ్రీ యల్లా వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే పర్వతనేని పూర్ణచంద్రరావు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఉమ్మడి చిత్తూరుజిల్లాలో టిక్కెట్ కోసం నేతల క్యూ!

## - అభ్యర్థులను తేల్చని అధిష్ఠానం
## - అయోమయంలో ఆశావహులు

**తిరుపతి,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు దేశంపార్టీ అధినేత ,మాజీ సిఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లాలో ఎన్నికల్లో పోటీకి నేతల మధ్య రసవత్తర రాజకీయం నెలకొంది. టిడిపి అధిష్టానం దృష్టిలో తాము ఎన్నికలకు పోటీలో ఉన్నామని ప్రకటించుకునేందుకు పలువురు తెలుగుతమ్ముళ్ళు పోటీపడుతున్నారు. ఎన్నికలకు తక్కువసమయం ఉండటంతో ప్రధాన నియోజకవర్గాల్లో తమకంటే తమకే టిక్కెట్లు ఖరారు చేశారని కొందరు నేతలు, మరికొందరు ఇంకా తమకు టిక్కెట్ ఇస్తారని నేతలు కాలర్‌ఎగరేసుకుని ఎవరికి వారే అభ్యర్ధులమని ప్రకటించుకుంటుండటం పార్టీ శ్రేణుల్లోనేగాక జనాన్ని అయోమయానికి గురిచేస్తున్నారు. గత కొంతకాలంగా అభ్యర్థులు ఎవరనేది తేల్చలేకపోతుండటం... తామే పోటీచేస్తున్నామనే ప్రకటనలతో ఓటర్లను విస్మయానికి గురిచేసేలా ఉంది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు తన సొంత తిరుపతి జిల్లాతో బాటు ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరుజిల్లాలో అన్ని చోట్లా ఎవరికి టిక్కెట్లు ఇస్తామనేది ప్రకటన రాలేదు. నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలను క్షేత్రస్థాయిలో గట్టిగా పనిచేయాలని ,ప్రజలతో కలిసి వారి సమస్యలపై పోరాటం చేయాలని, అదికార పార్టీనేతల తీరుపై గట్టిగా ప్రశ్నించాలని నిర్దేశం చేస్తున్నారు. ఈ దఫా అభ్యర్థుల ఎంపికలో నిక్కచ్చిగా వ్యవహరిస్తానని, మాటవరుసకో, కుటుంబంలో వారికో, గత ఎన్నికల్లో ఓడిపోయిన వారికి, మొహదాక్షిణ్యంతో టిక్కెట్టివ్వబోమని ఇప్పటికే పలు దఫాలు బాబు తేల్చిచెప్పేశారు. పార్టీకోసం పనిచేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందని, ప్రజల అబిప్రాయం మేరకు ఎన్నికల్లో గెలిచే వారికి, పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ప్రధానమని చెబుతున్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాతోబాటు తిరుపతి జిల్లాలోని అనేక నియోజకవర్గాల్లో గత ఏడాది యుతనేత నారాలోకేశ్ పాదయాత్ర చేపట్టిన విషయం విదితమే. అప్పట్లో యువనేతతో కలసి కొందరు ఇన్‌ఛార్జిలు పాదయాత్ర చేశారు. జనంలో జోష్‌నింపేందుకు లోకేశ్ ఆయా చోట్ల వారి చేయిపట్టుకుని నడిచారు.ఇప్పుడు వారంతా టిక్కెట్లు తమకేనంటూ ఊహల్లోనే ప్రచారం మొదలుపెట్టారు. 2024లో అధికారంలోకి రావడమే ధ్యేయంగా వ్యూహరచన చేసుకుని పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు.

# శ్రీకాళహస్తిలో ఎన్నికల సందడి

## పోటీల్లో భర్తలు, ప్రచారాల్లో భార్యలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తికి త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలు రసవత్తరంగా మారాయి.ఇప్పటి వరకు ఎన్నికల కమిషన్ తేదులు ప్రకటించలేదు.అప్పుడే పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రచారాల సందడి చోటు చేసుకుంది. అధికార ప్రధాన ప్రతిపక్ష పార్టీల తరఫున పోటీ చేసే నాయకుల సతీమణులు ప్రచారాల్లో ప్రధాన భూమిక పోషిస్తున్నారు. ఎన్నికల కమిషన్ తేదులు ప్రకటించలేదు. వివిధ రాజకీయ పార్టీలు అధికారికంగా తమ అభ్యర్థులను ప్రకటించలేదు. కానీ ఇటు వైకాపా, అటు తెలుగుదేశం, మరో వైపు జనసేన, ఇంకొక వైపు తమకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు,అలాగే పొత్తుల్లో అవకాశం వస్తే తమకు అవకాశం వస్తుందని బిజెపి నాయకులు ఆశల పల్లకిల్లో విహరిస్తున్నారు. పోటీ ప్రధానంగా ఇద్దరు యువకుల మధ్య చోటు చేసుకుంది, వీరిలో గత ఎన్నికల్లో ఓడిన తెలుగుదేశం అభ్యర్థి, ప్రస్తుత అధికార పార్టీకిచెందిన శాసనసభ్యుని మధ్య ఉంటుందని ప్రజలు అంచనా వేస్తున్నారు.గత ఎన్నికల్లో అధికారంలో ఉండి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థి ఓడిపోయారు. ఆయన ఈ సారి తన అన్ని శక్తులను ఉపయోగించి అధికారం చేజిక్కించుకోవాలని పరుగులు తీస్తున్నారు.ఈ నేపథ్యంలో రెండు నెలల నుంచి ఆయన సతీమణి ఇంటింటికి తిరిగి పార్టీ ప్రకటించిన వరాలను వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక అధికార పార్టీ కి చెందిన శాసనసభ్యుని సతీమణి, ఆయన తనయ చెరో వైపు ప్రచారాల్లో తలమునకలై ఉన్నారు.

**ఒకరు అభివృద్ధితో మరోకరు అవినీతిపై ప్రచారాలతో ..**

అధికార వైకాపా అభ్యర్థి తరఫున కుటుంబసభ్యులు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఎల్లవేళల్లో అందుబాటు, ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు ప్రచారాస్త్రలుగా సాగుతున్నారు.అయితే నాలుగున్నర సంవత్సరాల్లో రాష్ట్ర అధోగతి, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అవినీతి,అక్రమాలు, పోలీసు కేసులే ప్రధానమనే ప్రచారాస్త్రాలతో ప్రతిపక్ష తెలుగుదేశం పొత్తు పార్టీ జనసేనలు ప్రచారాలుచేస్తున్నారు.

ప్రస్తుతం పోటీ పడుతున్న ఇద్దరిలో ఒకరు గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. తెలుగుదేశం పార్టీ తరఫున ఎంతో రాజకీయ చరిత్ర ఉన్న బొజ్జల కుటుంబానికి చెందిన వారసుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఈ సారీ టిక్కెట్టు తనకే అని ప్రచారాల్లో తలమునకలై ఉన్నారు. ఆయన తరఫున ఓ వైపు మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ, మరో వైపు సుధీర్‌రెడ్డి సతీమణి రిషిత రెడ్డి ప్రచారాలు నిర్వహిస్తున్నారు.గత ఎన్నికల్లో బొజ్జల బృందమ్మ మాత్రం కొన్ని ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సారి సుధీర్‌రెడ్డి సతీమణి రుషిత రెడ్డి కూడా ప్రచారంలో తలమునకలై ఉన్నారు. వారు దశల వారిగా ప్రణాళికా బద్దంగా ప్రచారాలు సాగిస్తున్నారు.ఇక వైకాపా అభ్యర్థి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి గతానుభవాలతో ఆయన తనయ బియ్యపు పవిత్రారెడ్డి ముందుజాగ్రత్తగా ఏడాది నుంచి ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. వారం రోజులుగా ఆయన సతీమణి బియ్యపు శ్రీవాణి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక యువ నాయకుడు బిజెపి పార్టీకి చెందిన నాయకుడు పొత్తుల్లో అవకాశం వస్తే తానే అభ్యర్థి అని కోలా ఆనంద్ కుమార్ ఆర్నెల్లుగా ప్రచారాల్లో నిమగ్నమై ఉన్నారు. ఇలా ' పతులు ఎన్నికల్లో పోటీ చేస్తుండగా సతులు ప్రచారాల్లో నిమగ్నమయ్యారు.' మండే ఎండలు చల్లగా ఏసిలలో ఉండే ఇల్లాలు చెమటలు కక్కించుకుంటూ ఎత్తు పల్లాం చూడకుండా కొండ గుట్టల్లో పర్యటిస్తూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు.

# కానిస్టేబుల్ గణేష్‌కు కన్నీటి వీడ్కోలు

## అధికార లాంఛనాలతో అంత్యక్రియలు, రాజకీయ ప్రముఖుల నివాళి



గణేష్ భౌతిక కాయంపై గజమాలవేస్తున్న డిఐజి

**ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** ఎర్రచందనం స్మగ్లర్ల ఘాతుకానికి బలైన పోలీసు కానిస్టేబుల్ గణేష్‌కు కుటుంబ సభ్యులతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజలు విశేషంగా పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. మంగళవారం తెల్లవారు జామున పలమనేరు నియోజకవర్గంలో ఎర్రచందనం స్మగ్లర్ల వాహనాన్ని ఆపేప్రయత్నం చేసిన గణేష్‌ను కారుతో గుద్దించి చంపిన విషయం తెలిసిందే.. ఈ విషయం తెలియగానే ధర్మవరం దుఃఖసాగరంలో మునిగింది. శోకపూరితమైన వాతా వరణంలో బుధవారం ధర్మవరంలో గణేష్ అంత్యక్రియలు అధికారిక లాంచనాలతో జరిగాయి. నాలుగవ బెటాలియన్ డిఐజి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పోలీసులు అంతిమంగా సెల్యూట్ చేసి తమ సంతాపాన్ని ప్రకటించారు. ధర్మవరం చేరుకున్న గణేష్ భౌతిక కాయంపై పడి గణేష్ తల్లి అలివేలమ్మ, భార్య అనూష, చిన్నారి కుమారులతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు బోరున విలపించారు. కన్నీటి పర్యంతమైన వారిని ఓదార్చడం ఎవరితరమూ కాలేదు. బాదిత కుటుంబం వారు చేసిన ఆర్థనాదాలు అక్కడ ఉన్నవారందరికీ కన్నీరు పెట్టించింది. చిన్నారి పిల్లల భవిష్యత్తును తలచుకుంటూ పలువురు ఎక్కిఎక్కి ఏడ్చారు. లే నాన్నా అంటూ పిల్లలు గణేష్ శవంపై పడి రోదించడం అందరినీ కలచివేసింది. పూలవాన మధ్య గణేష్ అంతిమయాత్ర సాగింది. అంత్యక్రియల సందర్భంగా అక్కడ చోటుచేసుకున్న రోదనలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ, టిడిపి నాయకులు పరిటాల శ్రీరామ్, బికె పార్థసారధి, స్థానిక ఎంఎల్ఎ సోదరుడు కేతిరెడ్డి వెంకటక్రిష్ణారెడ్డిలతో పాటు పలువురు పుష్పగుచ్ఛాలతో నివాళులు అర్పించారు. బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంత్యక్రియల నిమిత్తం గోనుగుంట్ల సూర్యనారాయణ లక్ష రూపాయల ఆర్థికసాయం అందజేశారు. అంత్యక్రియల సందర్భంగా రాష్ట్రంలో రక్షకబటులకే రక్షణ లేకపోవడం దురదృకరమని పలువురు ప్రభుత్వాన్ని తిట్టి పోశారు. ఎర్రచందనం స్మగ్లర్లను అణచివేయలేని ప్రభుత్వ చేతకానితనాన్ని వారు ప్రశ్నించారు. గణేష్ హత్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.


# చంద్రబాబు డర్టీ పొలిటీషియన్ : మంత్రి ఆర్కే రోజా



**విజయవాడ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త ప్రతినిధి :** ఈ దేశంలోనే చంద్రబాబు డర్టీ పొలిటీషియన్ అని మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. ఆమె బుధవారం విజయవాడలో మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ తల్లి, భార్యని తిట్టిన వ్యక్తి చంద్రబాబు, మోదీని తిట్టి, నల్ల జెండాలు ఎగురవేశాడు. మళ్ళీ ఇప్పుడు మోదీ కాళ్ళు పట్టుకోవడానికి సిద్దపడ్డాడు. మోదీని దేశంలో లేకుండా చేస్తానని చంద్రబాబు గతంలో అన్నాడు. అమిత్ షాపై తిరుమలలో చంద్రబాబు రాళ్లు వేయించాడు. ఇప్పుడు అమిత్ షా కాళ్ళు పట్టుకుంటున్నారు. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు కాళ్ళు పట్టుకోవడానికి తన కొడుకు లోకేష్‌ను పంపాడు. ఇప్పుడు చంద్రబాబుతో కలిస్తే బీజేపీకే నష్టం అని రోజా దుయ్యబట్టారు. చంద్రబాబుకు ఒక విధానం,సిద్ధాంతం లేవన్నారు. విజన్ అంటూ జనాన్ని మోసగించాడన్నారు. ఈ విజన్ అనే పదాన్ని ఆమన మరో మహానేత నుంచి కాపీ కొట్టాడన్నారు. ఆయన పరోక్షంగా ఏ జాతీయ పార్టీ పొత్తులో ఉన్నారో అందరికి తెలుసునన్నారు.అవసరాల కోసం బీజేపీ ప్రాపకానికి నానా యాతన పడుతున్నారన్నారు.చంద్రబాబు ఎవ్వరి కాళ్ళు పట్టుకుని ఎన్నికల బరిలోకి వచ్చినా గెలుపు తమ పార్టీదేనన్నారు.పదే.పదే అసత్యాలు చెబితే జనం వాస్తవం ఏమిటో తెలికగా తెలుసుకుంటారన్నారు. ఇక వచ్చే ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసినా వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని మంత్రి రోజా ధీమా వ్యక్తం చేశారు.

# నీతిమంతుడని నిరూపించుకునేందుకు సిబిఐ విచారణకు సిద్ధపడాలి

## చంద్రబాబుకి మంత్రి కాకాణి సవాల్



**విజయవాడ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త ప్రతినిధి** :చంద్రబాబుకి నీతిమంతుడని నిరూపించుకునే అవకాశం ఇచ్చారు. ఏపీ వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బాబుపై ఉన్న కేసుల్లో ఓ ఒక్కదానికైనా సీబీఐ విచారణకు సిద్ధపడాలని. 24 గంటల్లో దీనికి స్పందించాలని మంత్రి కాకాణి చంద్రబాబుకి సవాల్ విసిరారు. నెల్లూరు న్యాయస్థానంలో ఫైళ్లు గల్లంతైన కేసులో వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి దర్యాప్తు సంస్థ సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చింది అయితే.. ఆరోపణలన్నీ అవాస్తవమని సీబీఐ తేల్చినా కూడా తనపై కొందరు సామాజిక మాధ్యమాల్లో పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారాయన. గతంలో నాపై వచ్చినఆరోపణలపై సిబిఐ ఛార్జిషీట్ ని కూడా కొన్ని పత్రికలు తప్పుపడుతున్నాయి. సీబీఐ విచారణకి ఎటువంటి అభ్యంతరం లేదని హైకోర్టుకి చెప్పా. సీబీఐ విచారణ గత ఏడాదిగా విచారణ జరిపింది. ఛార్జి షీట్‌లో స్పష్టంగా నా ప్రమేయం లేదని తేలింది. పోలీసులపై సోమిరెడ్డి పదేపదే చేసిన ఆరోపణలు అవాస్తవాలని స్పష్టమైంది. సిబిఐ అంటే సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్.. అంతేగానీ చంద్రబాబు ఇన్వెస్టిగేషన్ కాదు. రెండేళ్లగా పదే పదే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రుజువైంది. దీనిపై చంద్రబాబు లోకేష్ నేల టిక్కెట్ సమాధానం చెప్పాలి.

# వివిపి బ్రేక్ దర్శన టిక్కెట్లకు ఆన్‌లైన్‌లో నగదు చెల్లింపు

## -ఎస్ఎంఎస్ పే విధానంలో ఉన్నచోటనుండే భక్తులకు అవకాశం

**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంలో అమలవుతున్న ప్రముఖుల సిఫార్సు లేఖలపై విచక్షణ కోటాలో జారీచేసే విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లను భక్తులు ఆన్‌లైన్‌ద్వారా నగదు చెల్లించి ఉన్నచోటనే టిక్కెట్ పొందే సౌకర్యాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అమలుచేసింది. భక్తుల నుండి వచ్చిన వినతులు, సూచనల మేరకు టిటిడి నూతనంగా ఎస్ఎంఎస్ పేసిస్టమ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈనెల 1వతేదీ నుండి ఈ విధనం అమలవుతోంది. దీనివల్ల విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు సమర్పించిన భక్తులు సాయంత్రానికి అందిన సంక్షిప్త సమాచారంతో నగదు చెల్లింపు కూడా ఉన్న కాటేజీలు, బస చేసిన వసతిగృహాల వద్దనుండే బ్రేక్ దర్శన టిక్కెట్ పొందవచ్చు. నూతన విధానంలో ఎస్ఎంఎస్ ద్వారా పేలింక్‌ను పంపుతారు. భక్తులు ఆ లింక్‌పై క్లిక్‌చేసి యుపిఐ,క్రెడిగ్ కార్డు,డెబిట్‌కార్డు ద్వారా ఆన్‌లైన్‌లో సొమ్ము చెల్లించవచ్చు. ఈ టిక్కెట్ల కోసం కన్‌ఫర్మేషన్ సమాచారం అందిన తరువాత ఎంబిసి 34 కౌంటర్ వద్దకు వెళ్ళాల్సిన అవసరం ఉండదు. బ్రేక్ దర్శనం టిక్కెట్లు ప్రింట్ తీసుకోవచ్చు. ఇప్పటికే తిరుమలలో ఆఫ్‌లైన్‌లో సిఆర్ఓలో లక్కీడిప్‌ద్వారా ఆర్జిత సేవా టిక్కెట్లు పొందుతున్న భక్తులకు ఈ ఎస్ఎంఎస్ పేమెంట్ విదానం అమలవుతున్న విషయం విదితమే. భక్తులకు ఎంతగానో ఈ విధానం సంతృప్తి కలిగిస్తోంది. ప్రతిరోజూ సరాసరి 2వేలమంది వరకు భక్తులు విఐపి బ్రేక్ దర్శనాలకు తమతమ సిఫార్సు లేఖలను తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయంలో సమర్పించి సాయంత్రానికి చరవాణిలకు ఎస్ఎంఎస్ అందిన తరువాత ఎంబిసి 34 కౌంటర్ వద్దకు వెళ్ళి టిక్కెట్లు పొందడంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వార్త

వివేకి సలహాల కోసం చూస్తే,
మూర్ఖుడు పొగడ్తల కోసం పడి చస్తాడు.
-గాంధీ

# సూత్రధారులే మూలం!

ఎన్ని చట్టాలు చేసినా, ఎంత మంది అధికారులను నియమించినా, మరెన్నిసార్లు హెచ్చరించినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎర్రచందనం తరలిపోతూనే ఉన్నది. పట్టుబడిన స్మగ్లర్లపై కేసులు నమోదు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. కొన్ని సందర్భాల్లో కాల్పులకు వెనుకాడడం లేదు. అయినా ఇవేమీ స్మగ్లింగ్‌ను ఆపలేకపోతున్నాయి. అరుదైన ఎర్రచందనం వృక్షసంపదను కాపాడేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. అవసరమైన హంగులు కల్పించారు. ప్రాణాలకు తెగించి ఆ సిబ్బంది రాత్రింబవళ్లు శక్తిమేరకు కృషి చేస్తున్నారు. ఏకంగా పదుల సంఖ్యలో స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బందిచేతిలో మరణించినా ఏమాత్రం వెరవడంలేదు. కొన్ని సందర్భాల్లో సిబ్బందిపై దాడులకు, చంపడానికి కూడా స్మగ్లర్లు వెనుకాడడంలేదు. ఇందుకు వారు తుపాకులు వంటి మారణాయుధాలు కూడా వాడుతున్న విషయం వారి వద్ద నుండి గతంలో స్వాధీనం చేసుకున్న తుపాకులే సజీవ సాక్ష్యం. తాజాగా మంగళవారం వేకువజామున ఎర్రచందనం తరలిస్తున్న ఒక కారును కానిస్టేబుల్ ఆపే ప్రయత్నం చేయడంతో తొక్కించుకుంటూ స్మగ్లర్లు వెళ్లిపోయారు. తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే మరణించాడు. అయితే తమ సహచర ఉద్యోగిని ఢీకొట్టి పారిపోతున్న వాహనాన్ని మిగిలిన సిబ్బంది వెంబడించి కొంతదూరం వెళ్లినతర్వాత పట్టుకోగలిగారు. అందులో ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. వారు తమిళనాడుకు చెందినవారిగా గుర్తించారు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అత్యంత విలువైన వృక్షసంపద తరలిపోతూనే ఉన్నది. ప్రతిసారి కూలికోసం వచ్చి ఎర్రచందనం చెట్లను కూలగొడుతున్న కూలీలే పట్టుబడుతున్నారు తప్ప వారి వెనుక ఉన్న పెద్దల హస్తం వెలుగు చూడడం లేదు. ఆ ప్రాంతంలో ఎవరిని అడిగినా ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరెవరికి ఉందో కథలు కథలుగా చెప్తారు. అయినా పాలకపెద్దలు ఆవైపు దృష్టి సారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా ఈఅక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రయత్నలు చేయడం ప్రయోజనం లేకుండా పోతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో మాత్రమే ఈ ఎర్రచందనం వృక్షాలు విస్తరించి ఉన్నాయి. వీటిని 1973లో అరుదైన వృక్షజాతుల జాబితా సైట్స్ (కన్వెన్షన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడింగ్ ఎన్ డేంజర్డ్ స్పైయిస్)లోకి చేర్చారు. దీనివల్ల ఎర్రచందనం దుంగలు ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది. కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ఈ వృక్షాలను సంరక్షించేందుకు వెసులుబాటు కల్పించారు. వాస్తవంగా చూస్తే ఈ ఎర్రచందనానికి మనదేశంలో పెద్దగిరాకీ లేదు. మార్కెట్ కూడా లేదని చెప్పొచ్చు. జపాన్, చైనా దేశాల్లో ఊహించని రీతిలో డిమాండ్ ఉంది. అది అంతకంతకు పెరుగుతుండడంతో కోట్లాదిరూపాయల ఆదాయం వస్తుండడం ఎర్రచందనం దుంగలను స్మగ్లర్లు అక్రమంగా విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సముద్ర మార్గాల ద్వారా దేశసరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్తవ్యూహాలు అనుసరిస్తున్నారు. కొన్నిప్రాంతాల్లో అయితే వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులు కూడా పొందుతున్నారు. చెన్నై, ముంబయి, కొచ్చి తదితర రేవుల నుండి సరుకు రవాణా ఓడలద్వారా తరలిపోతున్నది. రోడ్డుమార్గాలను కూడా వదిలిపెట్టడం లేదు. ఢిల్లీ, ఛండీగడ్‌లోని గోదాముల్లో దాచిన సరుకును ఒక వ్యూహం ప్రకారం నేపాల్‌కు తరలిస్తున్నారు. అక్కడినుంచి చైనాకు రవాణా అవుతున్నది. ఇదేకాదు మణిపూర్, మిజోరం రాష్ట్రాల నుంచికూడా రవాణా యధేచ్ఛగా జరుగుతున్నట్లు సమాచారం. ఆ చెట్లు కేవలం వెలుగొండలు, శేషాచలం అడవుల్లో మాత్రమే పెరగడానికి కారణాలుఏమిటి? ఇప్పటికీ మన శాస్త్రవేత్తలు కనుక్కోలేకపోతున్నారు. పదిహేడువందల సంవత్సరంలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఎర్రచందనం చెట్లకు దేశంలోని వివిధ ప్రాంతాలకు, తమ దేశానికి కూడా తీసుకువెళ్లి పరీక్షలు జరిపారు. అక్కడ కూడా ఆశించిన ఫలితాలు రాలేదు. చెట్లు అనుకున్నరీతిలో పెరగడం లేదు. పెరిగినా కావలసిన నాణ్యత లభించడం లేదు. ఈ చెట్లకు ఇంత విలువ ఎందుకు వస్తున్నది? ఎందుకు ఉపయోగిస్తున్నారు? అన్నవిషయంలో కూడా ఇప్పటికీ స్పష్టత లేదు. సంగీత పరికరాలకు, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదని ప్రచారం జరిగినా ఆ తర్వాత అది తప్పని తేలిపోయింది. అణుఇంధనం తయారీలోనూ, శృంగారసామర్థ్యం పెంచే మందుల్లోనూ, వీటిని వాడుతున్నారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. మరొకపక్క అటు జపాన్ కానీ, ఇటు చైనా కానీ వాటిని తాము ఎందుకు కొంటున్నారు? ఎందుకు ఉపయోగిస్తున్నామనే విషయం ఏమాత్రం బయటపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. అంతర్జాతీయ బయోడైవర్సిటీ సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనానికి ఆరేడు కోట్ల రూపాయల వరకు పలుకుతుందని చెప్తారు. అందుకే రాయలసీమలోని కొన్ని మాఫియా ముఠాలు, కొందరు ఫ్యాక్షన్ నేతలు మరికొందరు రాజకీయ నాయకులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తమ వ్యాపకంగా మార్చుకున్నారు. దీనికితోడు అటవీపోలీసు శాఖ సిబ్బంది అధికారుల్లో కొందరు వారితో చేతులు కలుపుతున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. చట్టాల్లోని లొసుగులు కూడా స్మగ్లర్ల పాలిటవరాలుగా మారుతున్నాయి. ఇప్పటికైనాపాలకులు కళ్లుతెరవాలి. ప్రధానంగా కడుపుకూటికోసం ఎర్రచందనంచెట్లను కూలగొట్టేందుకు వస్తున్న కూలీలు పాత్రధారులనే విషయం పాలకులకు తెలియందికాదు. వీరి వెనుక ఉన్న సూత్రధారులను బయటకుతీసి మూలాలపై చర్యలు తీసుకుంటేనే కొంతవరకైనా ఫుల్‌స్టాప్ పెట్టగలుగుతాం.

భవిష్యత్తు ఏమికానున్నదో అని భయపడేవారు ఈ లోకంలో అత్యంత దుర్బలులు.



బెట్రాండ్ రస్సెల్

పేరు, ప్రఖ్యాతలు పెరుగుతున్న కొద్దీ తలదించుకునే నడవాలి. కానీ తల కెక్కించుకోకూడదు.



హరివంశరాయ్ బచన్

# ఓటును దాచేస్తే అది బాధ్యతారాహిత్యమే

**ప్రతి అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల్లో 30 నుంచి 40 మంది ఆపైన అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారిలో మంచివారు లేకపోలేదు. వారిని గుర్తించకుండా నోటాకు ఓటువేయడం ఎంత మాత్రం మంచిదికాదు. ప్రస్తుత రాష్ట్రాల, దేశ పరిస్థితుల్లో ఓటర్‌కు మరింత బాధ్యత ఉంది. ఓటు వజ్రాయుధం. ప్రజాస్వామ్య పరిపాలనకు పునాది. ప్రముఖకవి కాళోజి అన్నట్లు 'అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏ పాటివాడో చూడు. ఎన్నుకుంటే వెలగబెట్టడం కాదు. ఇప్పటిదాకా ఏం చేశాడోచూడు'రాష్ట్రం, దేశ భవిష్యత్తు గురించి సీరియస్‌గా ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రతి ఒక్క ఓటరు తన ఓటు ప్రాధాన్యతను గుర్తించాలి. ఓటు హక్కు ఉంటేనేచాలదు. సక్రమంగా వినియోగించుకుంటేనే రాష్ట్రాన్ని, దేశాన్ని రక్షించుకోగలం.**



డాక్టర్ టి.సేవకుమార్

ఓటు హక్కు ప్రజాస్వామ్య పార్లమెంటరీ పరిపాలన వ్యవస్థకు ఆయువుపట్టు. మనదేశంలో స్థానిక సంస్థల నుండి అసెంబ్లీ, లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రపతి ఎన్నికలవరకు ఓటరు ఎవరైనా ఓటే కీలకం. అయితే ఏస్థాయి ఎన్నికలైనా నేడు అత్యధికులు ప్రలోభాలకు లొంగిపోయి ఓటు వేయడం, కొందరు అసలు ఓటు హక్కును వినియోగించుకోకపోవడం జరుగుతోంది. నిజాయితీగా రాష్ట్ర, దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొనిమంచి, చెడు ఆలోచించి ఓటువేసే వారిసంఖ్య నానాటికి తగ్గిపోతుంది. దీనివల్ల నిజాయితీపరులు, నిజంగా ప్రజాసేవ చేద్దామనుకునే వారు రాజకీయాల్లోకి రావడం లేదు. ఎన్నికలు అనగానే గెలుపు, ఓటములు, లక్షలు, కోట్లు పెట్టుబడి, వ్యాపారంగాను ఐదేళ్ల భద్రత, జీతం ఆ తర్వాత పింఛన్ వచ్చే ఆర్థిక వనరుగామారిపోయాయి. అందువల్లనే నేడు ఎన్నికలు చాలా ఖరీదైపోయాయి. ఒక స్థాయిలోని ఓటర్లు ఎన్నికలను పెద్ద పండుగలుగా భావిస్తున్నారు. అంటే అతిశయోక్తి లేదు. ఎన్నికల సంఘం ఎన్ని నిబంధనలు పెట్టినా నిరోధించడం అసాధ్యమవుతుంది. అందుకు పాలకపక్షం అండదండలు ఉండడం కూడా కొంతవరకు కారణం కావచ్చును. ఓటర్లను ప్రలోభపెట్టడంలో గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలపరంగా కొద్దిపాటి తేడాలే తప్ప నేడు దాదాపు ప్రజలందరూ ఏదో ఒక విధంగా ప్రలోభాలకు లోనవుతున్నారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఈ ప్రలోభాలు, ఉచిత సంక్షేమ పథకాలు స్థాయిని మించిపోయి, రాష్ట్రాల అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. తను, తన కుటుంబం గురించి తప్ప రాష్ట్రం, దేశం గురించి ఆలోచించలేని సాధారణ ఓటరు ఇప్పుడు ఎన్నికలలో కీలకపాత్ర పోషిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వ ఉద్యోగులతో సహా నేడు అధికశాతం ఓటర్లు ఏదో ఒక పార్టీకి లోపాయికారీగా అయినా సపోర్టుగా ఉండడం జరుగుతుంది. ఏవిధంగానూ రాజకీయ రంగు పులుముకొని ఓటర్ల సంఖ్య బాగా తగ్గిపోయింది. ఓటు హక్కును వినియోగించుకోని వారిలో ఇలాంటి వారే అత్యధికులు. వీరు ఓటు హక్కును వినియోగించుకోకపోవడం వల్లనే, రాజకీయ పార్టీలకు, సామాన్య ఓటరును ప్రలోభాలకు గురిచేసి తమకు అనుకూలంగా మలుచుకుంటే గెలుపు ఖాయమవుతుంది. అందుకే రాజకీయ పార్టీలు, వారిపై కోట్లు కుమ్మరించడానికి, అలవికాని, అమలు కాని హామీలు, సంక్షేమ పథకాలు ప్రకటించడం అలవాటైపోయింది. నేటి సామాన్య ఓటరు కూడా ఎవరు ఏమైతే నాకెందుకు? నాకు ఆ పైసలు, పథకాలు అందినవా లేవా అన్నదే ప్రధాన అంశంగా ఆలోచిస్తున్నాడు. అందువల్లనే రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడే సంక్షేమ పథకాల పేరుతో ప్రజాధనంతోనే ఓట్లు కొనుగోలు చేస్తున్నాయి. కులాలు, మతాలు, విద్యార్థులు, వృత్తులు పరంగానేకాక స్త్రీ, పురుష ఓటర్లుగా విభజించి మరీ పథకాలు ఇస్తున్నాయి. ఈ ప్రలోభాలు మన ఆర్థికవ్యవస్థను నాశనం చేస్తున్నాయి. గతంలో ఇలాంటి పథకాలు ఇవ్వడం సాధ్యంకాదని, రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని లోక్‌సత్తా, ఆమ్ ఆద్మీపార్టీ, ఇతర పార్టీలు వంటిరాజకీయ పార్టీలు పుట్టుకొచ్చినా, ఆమ్ ఆద్మీపార్టీ పోరాడి పోరాడి ఓడిపోయింది. కొత్తగా ఇటీవల వచ్చినపార్టీలు ఎంతవరకు ప్రజాదరణ పొందుతాయో వేచిచూడాల్సిందే. అయితే ఒకటి నిజం. గతంలో సమాజంలో 'మనం' అనే భావన ఉండేది. అప్పటి ఆ తరం పిల్లలు అదే వాతావరణంలో పెరిగేవారు. ఇప్పటి



తరంలో సమాజం గురించి ఆలోచించేవారు బాగా తగ్గిపోయారు. మనం అన్న భావన పోయి 'నేను' అన్న భావన వచ్చింది. నేను బాగుంటేచాలు, ఇతరులు ఎలాఉంటే నాకేంటి అన్న స్వార్థపూరిత ఆలోచనలు పెరిగిపోయాయి. సమాజంలో అత్యధికులు ఎవరికి వారే తాము మాత్రం సేఫ్‌జోన్‌లో ఉండాలని కోరుకుంటున్నారు. సమాజం సేఫ్ జోన్‌లో ఉంటేనే అందులో మనం ఉంటామన్న సామాజిక స్పృహ కొరవడింది. ప్రతి విషయంలో నాకేంటి? అన్న ప్రశ్న ఎదురవుతోంది. ఆ ప్రశ్న మానవ సంబంధాలనే మార్చేసింది. రాజకీయ పార్టీలకు ఇదే వరమైంది. ఓటర్ నాకేంటి అంటే ఇదిగో నీకు ఇది అనగానే సంతృప్తి చెందిన ఓటర్లు మరో ఆలోచన లేకుండా వారికే ఓటు వేస్తున్నారు. అందుకు ప్రభుత్వఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, విద్యావంతులు కూడా అతీతులు కారు. రాష్ట్రంలో, దేశంలో మళ్లీమళ్లీ తామే గెలవాలని కళంకితపార్టీలు పోటీపడుతుంటే సమాజ అభ్యుదయవాదులు తలలుపట్టుకు కూర్చుంటున్నారు. నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్రంలోని అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు, మద్యం పట్టపగలే వికటాట్టసహాం చేశాయి. మళ్లీ కొద్దినెలల్లో లోక్‌సభకు, సార్వత్రిక ఎన్నికలు ఉండటంతో అక్కడ నాయకులు ఆర్థిక భారం గురించి ఆలోచిస్తూ తలలు పట్టుకుంటుంటే ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ రెండింటికి ఒకేసారి ఎన్నికలు జరుగుతుండటంతో రాజకీయ పార్టీలకు కొంత సౌలభ్యం ఉన్నా అభ్యర్థులందరూ కోట్లు ఖర్చుపెట్టక తప్పదని ప్రిపేర్ అయ్యేఉన్నారని అర్థమవుతుంది. ఓటర్‌కూడా చాలాకాలంగా అలవాటుపడినా తాత్కాలిక తాయిలాల కోసం ఎదురుచూస్తున్నాడు. సందర్భం వచ్చిందిగదా అని ఓటరు కూడా మీకు నా ఓటే కీలకం, మీ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించేది నా ఓటే, నేను లేకపోతే నువ్వుఎక్కడివి. నేనే కింగ్ అంటున్నాడు. రాజకీయ పార్టీలు మంచి చెందు విచక్షణ మరిచి మళ్లీమళ్లీ మేమే గెలవాలని, తాయిలాలు ఇచ్చి కొంతకాలం, ఓటరు కులం, పార్టీ, మతం, డబ్బు, మద్యంవంటి ప్రలోభాలకు లొంగిపోయి ఓటువేసినంత కాలం ఈప్రజాస్వామ్య వ్యవస్థకు జీవం లేదు. ఎన్నికల రోజున ఓటరు సౌకర్యార్థం ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించినా నగరాలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు చాలామంది చదువుకున్నవారు మేధావులు ముందుకు రావడంలేదు. అందుకు హైదరాబాద్ నగరంలో ఇటీవల జరిగిన అసెంబ్లీఎన్నికలే నిదర్శనం. అందుకు ఓటు పట్ల నిర్లక్ష్యంకావచ్చు. రాజకీయ వ్యవస్థ మీద ఉన్న ద్వేషం కావచ్చు. కారణం ఏదైనా ఓటు హక్కు వినియోగించుకోకపోవడం ప్రజాస్వామ్య హననమే కాదు, బాధ్యతారాహిత్యం కూడా. వీరి వల్ల గెలుపు, ఓటములు తారుమారవుతాయి. ఇప్పటికే మద్యం, డబ్బు ప్రలోభపరులు గెలుపు ఓటమిలో కీలకపాత్ర పోషిస్తున్నారు. పోలింగ్‌కు రాని వారిఓట్లను మరొకరు దొంగ ఓట్లు వేసుకుంటున్నారు. నేడు నోటాఉన్నా దానికి ప్రాధాన్యతే లేదు. చాలా రాష్ట్రాల్లో జాతీయ పార్టీ అభ్యర్థులకు సైతం నోటా కంటే తక్కువ ఓట్లే వస్తున్నాయి. నోటా ఆప్షన్ ఉండడం వల్ల రాజకీయ వ్యవస్థ మీద విరక్తి కలిగిన ఓటర్లు, అభ్యర్థులను చూడకుండానే నోటా కీ నొక్కేస్తున్నారు. కానీ ప్రతి అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల్లో 30 నుంచి 40 మంది ఆపైన అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారిలో మంచివారు లేకపోలేదు. వారిని గుర్తించకుండా నోటాకు ఓటువేయడం ఎంత మాత్రం మంచిది కాదు. ప్రస్తుత రాష్ట్రాల, దేశ పరిస్థితుల్లో ఓటర్‌కు మరింత బాధ్యత ఉంది. ఓటు వజ్రాయుధం. ప్రజాస్వామ్య పరిపాలనకు పునాది. ప్రముఖకవి కాళోజి అన్నట్లు 'అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏ పాటివాడో చూడు. ఎన్నుకుంటే వెలగబెట్టడం కాదు. ఇప్పటిదాకా ఏం చేశాడోచూడు'రాష్ట్రం, దేశ భవిష్యత్తు గురించి సీరియస్‌గా ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రతి ఒక్కఓటరు తన ఓటు ప్రాధాన్యతను గుర్తించాలి. ఓటు హక్కు ఉంటేనే చాలదు. సక్రమంగా వినియోగించుకుంటేనే రాష్ట్రాన్ని, దేశాన్ని రక్షించుకోగలం. ●

# వసతి గృహాల్లో బాలికల భద్రత కరవేనా?

కామిడి సతీష్‌రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న సంక్షేమ హాస్టల్‌లలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారనే కథనాలు వినవస్తున్నాయి. తాజాగా భువనగిరి యస్సీ హాస్టల్ విద్యార్థినుల అనుమానస్పద మృతి ఇంకామిస్టరీ వీడకపోవడం అనుమానాలకు తావిస్తున్నది. వారిది హత్యా? ఆత్మహత్య? అనేది కొలిక్కిరాలేదు. హాస్టల్ నిర్వహణలోలోపాలు, ఆటోడ్రైవర్ జోక్యంతోనే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తుంది. ఎంతో భవిష్యత్తు ఉన్న ఇద్దరు అమ్మాయిలు హాస్టల్ గదిలోనే మరణించడం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రభుత్వ హాస్టల్‌ల స్థితిగతులను బట్టబయలు చేస్తుంది. గడిచిన యేడు కూడా జరిగిన మరణాలవల్ల విద్యార్థులు భయకంపితులు అవుతున్నారు. పౌష్టికాహార లోపం, రక్తహీనత, సమస్యలు, క్షేత్రస్థాయిలో కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలల పరిస్థితి. వాటిల్లో మొత్తం లక్షల మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే వసతి గృహాలతో విద్యార్థులు సతమతమవుతున్నారు. ముఖ్యంగా గిరిజనఆశ్రమ, ఇతర పేరుపొందిన వసతిగృహాల పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారింది. అపరిశుభ్రమైన పరిసరాలతో సీజన్‌లో అంటువ్యాధులు, విషజ్వరాలు చుట్టుముట్టి తరచుగా అనారోగ్యంబారిన పడుతున్నారు. ఈ యేడు కూడా కలుషిత ఆహారం తినడంతో ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. ఇద్దరు విద్యార్థుల ఆరోగ్యం విషమించడంతో మరణించారు. దీనినిబట్టిచూస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే తెలుస్తుంది. వసతి గృహాలకు వెళ్లాలంటేనే విద్యార్థులు భయపడేపరిస్థితులు ఏర్పడుతున్నాయి. తల్లిదండ్రులు కూడా పిల్లలను వసతి గృహాలకు పంపేందుకు వెనుకాడుతున్నారు. ఏ చిన్నజ్వరం, జలుబుతో అస్వస్థకు గురైనా ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బంది విద్యార్థుల



సంక్షేమాన్ని గాలికొదిలేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. అన్నిజిల్లాల్లో వందలాది ఆశ్రమ పాఠశాలలు ఉండగా, ఇందులో లక్షలమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు స్థానికంగా ఉండకపోవడంతో కొన్ని చోట్ల విద్యార్థులే హాస్టల్‌లను నిర్వహించుకుంటూ చదువులు కొనసాగిస్తున్నారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాల్లోనే వసతి గృహాలు కొనసాగుతున్నాయి. అలాగే సరిపడా మరుగుదొడ్లు, తాగునీటి వసతి లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. దాదాపుగా అన్ని వసతి గృహాల్లో పడక మంచాలులేకపోవడంతో విద్యార్థులునేలపైనే కునుకు తీయాల్సి వస్తుంది. పలు వసతి గృహాలకు ప్రహరీలు, కంచె లేకపోవడంతో పందులు, కుక్కలు పరిసరాల్లో స్వైర విహారం చేస్తూ కనిపిస్తున్నాయి. చిన్నపాటి జ్వరం వస్తే వసతి గృహాల వార్డెన్‌లే తెలిసీ తెలియని వైద్యాన్ని చేస్తున్నారు. దీంతో పరిస్థితి విషమిస్తే ఆస్పత్రికి తీసుకువెళ్లినా ప్రయోజనం ఉండడం లేదు. విద్యార్థుల ఆరోగ్యంపట్ల వసతి గృహాల్లో నిండు నిర్లక్ష్యమే కనిపిస్తుంది. ఏఒక్క వసతిగృహంలో అర్హులైన వైద్యసిబ్బందిని నియమించిన దాఖలాలు కనిపించడం లేదు. నెలనెలా వైద్యపరీక్షలు నిర్వహించకపోవడంతో ప్రాణాంతక వ్యాధుల బారినపడి విద్యార్థులు ప్రాణాలుపోగొట్టుకుంటున్నారు. దీనికితోడు నాణ్యమైన భోజనం అందించకపోవడంతో భయంకర వ్యాధులు చుట్టుముడుతున్నాయి. నిత్యావసర వస్తువులు పక్కదారిపడుతున్నాయి. ఒకవేళ విద్యార్థులు ఇదేమిటని ప్రశ్నించే ప్రయత్నంచేస్తే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయి. వసతిగృహాల్లో జరుగుతున్న అక్రమాలు, అధికారుల నిర్లక్ష్యంపై నిరంతరంగా నిఘాసారించకపోవడంతోనే విద్యార్థులకు సరైన వసతులు అందడంలేదని తెలుస్తుంది. కొత్తప్రభుత్వం దీనిపై దృష్టిసారిస్తేనే పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యావకాశాలు అందే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. ●

# కర్పూరికి 'గౌరవం' వెనుక రాజకీయ కారణాలు?

లక్కాకుల కృష్ణమోహన్

మండల కమిషన్ కంటే ముందు రిజర్వేషన్లు అమలు చేసిన వ్యక్తిని ప్రస్తుతం దేశంలో అన్నీ పార్టీలు ప్రశంసలతో ముంచెత్తుతున్నాయి. రాత్రికిరాత్రికి అన్నీ రాజకీయ పార్టీలు ఆయనపై ప్రేమను ఒలకబోస్తున్నాయి. ఆయన మరెవరో కాదు బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూర్ ఠాకూర్ అని వేరే చెప్పనక్కర్లేదు. ప్రతిఒక్కరు జననాయక్ కర్పూరీఠాకూర్ గుణగణాలను ప్రశంసించడంలో ఒకరితోఒకరుపోటీ పడుతున్నారు. అందరి కంటే ఎక్కువ బిజెపి ఆయనను ప్రశంసలతో ముంచెత్తుతోంది. రామ్ మనోహర్‌లోషియా శిష్యుడు అయిన కర్పూరీ ఠాకూర్ బీహార్ ఎంగా పనిచేశారు. బీహార్ ప్రజలు ఆయనను జననాయక్‌గా పిలుస్తారు. ఈఏడాది జననాయక్ శతాబ్ది జయంతి ఉత్సవాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారత రత్న అవార్డు ప్రకటించింది. ఆయన సేవలను కొనియాడింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూడా ఠాకూర్ భారతరత్న ప్రకటించిన తర్వాత ప్రసంగిస్తూ కర్పూరీ ఠాకూర్ కాంగ్రెస్‌కు బద్ధవ్యతిరేకి అన్నారు. కేంద్రంతోపాటు దేశంలో పలురాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోఉన్నా ఆయన మాత్రం తన సిద్ధాంతాలను తూ.చ తప్పకుండా అమలు చేశారని మోడీ ఠాకూర్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా గళం విప్పారని చెప్పారు. అయితే అకస్మాత్తుగా పరిస్థితులు శరవేగంగా మారిపోతున్నాయి. కర్పూరీ ఠాకూర్ సిద్ధాంతాలు, నిరాడంబరత, నిజాయితీగల రాజకీయాలు చేసినవారు. ఈ తరం వారికి చాలామందికి తెలియని అంశం ఏమిటంటే ఆయన బీహార్ స్కూళ్లో మెట్రిక్యులేషన్ తర్వాత నుంచి ఇంగ్లీష్ మీడియం తీసివేయించారు. అలాగే బీహార్‌లో పూర్తిగా మద్యనిషేధం అమలు చేశారు. ప్రస్తుతం కర్పూరీ ఠాకూర్ భారత రత్న ఇవ్వడం పట్ల కాంగ్రెస్‌పార్టీ బిజెపిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతోంది. బిజెపి నిరాశతో నయవంచనతో ఏదో బలవంతంగా కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చినట్లు కనిపిస్తోందని మండిపడింది. అయితే కర్పూరీకు భారతరత్న ఇవ్వడాన్ని స్వాగతించింది కాగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ మాత్రంభారత ప్రధానమంత్రి నరేంద్రమోడీని ప్రశసంలతో ముంచెత్తారు. పూర్తిక్రెడిట్ మోడీకే వెళ్తుందన్నారు. కాగా జెడియు గతకొన్ని సంవత్సరాల నుంచి భారతరత్న కర్పూరీ ఠాకూర్ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. ఎట్టకేలకు నితీష్ కోరికను మోడీ మన్నించడం జరిగింది. ఆర్‌జెడీ చీఫ్ లాలూప్రసాద్ యాదవ్ కూడా తన రాజకీయ గురువు కర్పూరీ ఠాకూర్‌కు భారత రత్న ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. కాగా బీహార్ ప్రభుత్వం తమ రాష్ట్రంలో కుల ప్రాతిపదికన జనాభా లెక్కలు చేసింది. దీంతో బహుజనులకు లబ్ధిపొందే అవకాశం ఉందని లాలూ అన్నారు. అయితే అకస్మాత్తుగా కర్పూరీ ఠాకూర్‌పై భారతీయ జనతాపార్టీకి ఇప్పుడే ఎందుకు ప్రేమ పుట్టుకొచ్చిందన్న ప్రశ్నఉత్పన్నమవుతోంది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 2014నుంచి ఇప్పటి వరకు అధికారంలోఉంది. అలాగే 2019లో ఉత్తరప్రదేశ్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని ప్రతిజిల్లాలో కనీసం ఒక్కరోడ్డుపేరు అయినా కర్పూరీ ఠాకూర్ పేరు పెడతామని ప్రకటించింది. బిజెపి అధికారంలోకి వచ్చింది. మరి అక్కడి ఎన్నిరోడ్లకు కర్పూర్ ఠాకూర్ పేరు పెట్టారో ఎవరికి తెలియదు. ఇక కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే దేశంలో 60 సంవత్సరాల పాటు అధికారంలో ఉంది. అదే సమయంలో బీహార్ సీఎంగా నితీష్‌కుమార్ ఎనిమిదిసార్లు పనిచేశారు. మరోసారి బిజెపితో జట్టుకట్టి ముచ్చటగా తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక లాలూ ప్రసాద్ యాదవ్‌కూడా దీర్ఘకాలం పాటు బీహార్ సీఎంగా ఉన్నారు. ఆయనతోపాటు ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం ములాయం సింగ్ యాదవ్‌లు కర్పూరీ ఠాకూర్‌ను తమ రాజకీయ గురువుగా గొప్పగా చెబుతుంటారు. మరి వీరంతా తమ రాజకీయ గురువు అని గొప్పగా చెప్పుకొనే వారే మరి ఠాకూర్ మెమొరియల్ నిర్మిస్తామన్న హామీ ఇప్పటికి ఎందుకు నేరవేర్చలేదో జవాబు చెప్పాలి. ఒకసారి అమెరికాకు చెందినవిద్యావేత్త ఒకరు జయప్రకాశ్ నారాయణ్‌ను కర్పూరీ ఠాకూర్ గురించి ఆయన తీసుకువచ్చిన రిజర్వేషన్ పాలసీ గురించి ప్రశ్నిస్తే దానికి జేపీ సమాధానమిస్తూ ఆయన చాలా దూకుడుపోతూ ఉన్నాడు. అవి జరగాల్సిన సమయంలో మాత్రమే జరుగుతాయి అనిఅన్నారు. ప్రస్తుతం ఆయన చెప్పిన మాట వాస్తవ రూపం దాలుస్తోంది ఎందుకంటే బీహార్‌లో నితీష్‌కుమార్ కులాల ప్రాతిపదికన జనాభా లెక్కలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ కూడా అధికారంలోకి వస్తే తాము కూడా కులప్రాతిపదిక జనాభా లెక్కలు చేపతామని ప్రకటించిది. ఆ దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రస్తుతం ప్రతి పార్టీ కులప్రాతిపదికన జనాభా లెక్కలకు మొగ్గుచూపుతున్నాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధిపొందడానికి మోడీ కూడా కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న అవార్డు ప్రకటించారన్న విమర్శలు వినవస్తున్నాయి. రెండుసార్లు బీహార్‌ముఖ్యమంత్రిగా పనిచేసిన కర్పూరి ఠాకూర్ హార్ట్‌ఎటాక్‌తో 1988లో కన్నుమూశారు. ఆయన చనిపోయిన 36 సంవత్సరాల తర్వాత ఆయనకు మోడీ సర్కార్ భారతరత్న ప్రకటించింది. ఇక బీహార్ రాష్ట్రం విషయానికివస్తే ఇప్పటికి ఆయన ప్రభావం రాష్ట్రరాజకీయాలపై తీవ్రంగా ఉందనిచెప్పవచ్చు. అక్కడిప్రతిపక్ష పార్టీలుకూడా ఠాకూర్‌కు ఏనిజమైన వారసులంతా మనమని ప్రకటించుకుంటూన్నాయి. కాగా గత ఆయన వందవజయంతికి రెండు రోజుల ముందు రాష్ట్రపతి భవన్ కర్పూరీఠాకూర్‌కు భారత రత్న అవార్డును ప్రకటించింది. కర్పూరి జయంతి రోజు ఇటు జనతా దళ(యు)తో పాటు బిజెపి పాట్నా పెద్దఎత్తున మెగా షోనిర్వహించాయి. ఈరెండు పార్టీలు కర్పూరి ఠాకూర్‌ను వాడుకోవాల్సిన ఆగత్యం రాజకీయ పార్టీలకు ఏర్పడుతోంది. ప్రస్తుతం బీహార్‌లోని యువకులకు ఠాకూర్ గురించి పెద్దగా తెలియదు. ఆయన నీతినిజాయితీ గురించి పెద్దలను అడిగి తెలుసుకుంటారు. ఇక ఠాకూర్ విషయానికి వస్తే ఆయన మండల కమిషన్ సిఫారసుకంటే ముందే 1978లోనే వెనుకబడిన కులాలవారికి కోటా ప్రకటించారు. ఆయన కోటా ప్రకటించగానే రాష్ట్రంలో కులాల మధ్యచిచ్చు రెపినట్లయింది. తనను ఎంత దుర్భాషలాడిన ఆయన పట్టించుకోకుండా సమాజంలోని అట్టడుగువర్గాలకు న్యాయం చేయాలని పట్టుదలతో రిజర్వేషన్లను కొనసాగించారని ఠాకూర్ రాజకీయ సెక్రటరీ అబ్దుల్‌బారీ సిద్ధిఖీ చెబుతుంటారు. ఆయన వారసత్వం రాజకీయాలకు దూరంగా ఉంటారు. కర్పూరీ ఠాకూర్ చనిపోయిన తర్వాత ఆయన కుమారుడి రామ్‌నాథ్ ఠాకూర్‌ను లాలూప్రసాద్ యాదవ్, తర్వాత నితీష్‌కుమార్ రాజకీయాల్లో ఆహ్వానించి టిక్కెట్‌ఇచ్చారు. ప్రస్తుతం ఆయన జెడియు తరపున రాజ్యసభ ఎంపీగా కొనసాగుతున్నారు. ●

# ప్రజావాక్కు



## మధ్య తరగతుల వద్దకు 'భారత్ రైస్'

దేశంలో బహిరంగ మార్కెట్‌లోకి 'భారత్ రైస్' పేరిట బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావడంశుభపరిణామం. బియ్యాన్ని ఐదు, పదికేజీల సంచుల్లో రూ.29కే కేజీ అందివ్వడం మధ్యతరగతి ప్రజలకు ధరల విషయంలో భారీ ఊరట కలిగిస్తుంది. దేశంలో సన్నబియ్యం తినలేని స్థితిలో మధ్యతరగతి ప్రజలు ఎంతో మంది ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నరేషన్ బియ్యంతోనే ఏళ్లుగా పొట్ట నింపుకుంటున్నారు. తాజాగా 'భారత్‌రైస్'ను అందుబాటులోకి తీసుకువచ్చి, సన్న బియ్యం తినాలనే వారి ఆకాంక్షను కేంద్రం నెరవేర్చినట్లయింది. అదేవిధంగా బియ్యం ధరలు పెరిగాయని ఆందోళనచెందుతున్నవాళ్లకి ఇది శుభవార్తగా చెప్పవచ్చు. అందులో భాగంగాపెరిగిన బియ్యం ధరలను భారత్ రైస్‌తో నియంత్రించవచ్చు. భవిష్యత్తులో పెరగకుండా చర్యలు చేపట్టవచ్చు.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## పేదరికం తగ్గిందా?

నిజమైన ఆదాయాలు తగ్గినాయని ప్రభుత్వమే ప్రకటిస్తున్నప్పుడు దేశంలో 72.3 కోట్ల మంది 1500 డాలర్ల వార్షిక ఆదాయం పొందుతున్నప్పుడు దేశంలో ఆరోగ్యంపైన 1.4 శాతం మాత్రమే నిధులు ప్రభుత్వం ఖర్చు పెడుతున్నప్పుడు దేశంలో 47శాతంమంది రక్తహీనతతో బాధపడుతున్నప్పుడు దేశంలో బహుముఖ పేదరికం తగ్గింది అని ఎలా అనుకుంటాం. అంతేకాదు దేశంలో వినియోగ వ్యయాల సర్వేలు చేయకుండా ప్రజల ఆదాయ స్థాయిని ఎలా లెక్కగడతాంఅనేది పెద్దప్రశ్నగా మిగిలిపోతుంది. దేశంలో మూడు శాతం సంపద 60 కోట్ల మంది చేతిలో ఉన్నప్పుడు బహుముఖ పేదరికం తగ్గింది అని ఎలా అనుకుంటాం.

-భారత అవినాష్, జనగామ

## చైర్మన్ పదవులు ఇవ్వాలి

గత పది సంవత్సరాలలో తెలంగాణ ఉద్యమకారులకు ఎలాంటి ప్రాధాన్యత కల్పించలేదు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మార్కెట్ చైర్మన్‌పదవులు గత ప్రభుత్వంలో నియామకం జరగలేదు. అట్టి ఖాళీలను తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వంతెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పిస్తుంది కనుక ఖాళీగా ఉన్న మార్కెట్ చైర్మన్ పదవులు దళిత తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఇవ్వాలి.

-రాపాక రవీందర్, జనగాం

## పెరిగిన ఉష్ణోగ్రతలు

చలికాలంలోనే 38 డిగ్రీల ఉష్ణోగ్రత, హేమంత రుతువులోనే భానుడి ప్రతాపం ప్రారంభమైంది. ఫిబ్రవరి ప్రారంభమై వారం పూర్తికాకుండానే ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ చలికాలం ముగియక ముందే ఎండలు పెరిగిపోయాయి. ఈ వారంలో కర్నూలులో 38 డిగ్రీలు, హైదరాబాద్‌లో 36.3డిగ్రీలు, కడప, రాజమహేంద్రవరాలలో 36 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గత యేడాదితో పోలిస్తే కనిష్ట ఉష్ణోగ్రతలో కూడా గణనీయమైన పెరుగుదల కనిపిస్తుంది. తెల్లవారుజామున చలిగా ఉన్నప్పటికీ ఉదయం 9గంటల నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా కనిపిస్తుంది. సాయంత్రం మాత్రం చల్లని గాలులు వీస్తూ ఆహ్లాదనిస్తున్నాయి. రాబోవు రోజుల్లో మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తున్నది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఎపిలో ఏం జరగబోతోంది?

వై.యస్.షర్మిల చేరికలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందా? మూడు ప్రధాన పార్టీలతో పాటు కాంగ్రెస్ కూడా పోటీలోకి వస్తుందా? ఖాతా తెరుస్తుందా? తెలంగాణలోనే ఆంధ్రప్రదేశ్‌లోను అధికార మార్పిడిజరుగుతుందా? షర్మిల ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలను మలుపుతిప్పగలుగుతారా? ఆ రాష్ట్రంలో ఏదైనా అద్భుతం జరుగుతుందా? ఈ ప్రశ్నలకు జవాబుల కోసంతెలుగు రాష్ట్రాల ప్రజలు కొంతకాలంవేచిచూడక తప్పదు.

-రాశి, హైదరాబాద్

## ప్రశ్నించేహక్కు ఉండాలి

ఓటుహక్కు వినియోగించుకుని కోరుకున్న ప్రభుత్వాన్ని ఏర్పరుచుకున్న ప్రజల కోర్కెలు తీర్చని ప్రభుత్వాలే ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఏ వర్గమైనా తమ హక్కులకు, తమ ఉనికికి భంగం కలుగుతున్నప్పుడు దానికోసం పోరాడడం, ఉద్యమాలు చేయడం సహజమే. సహేతుకమే. స్వాతంత్ర్య సమర యోధులెందరో జైళ్లలో మగ్గినా అనేక రూపాలైన అహింసాయుత పోరాటాలతో అనుకున్నది సాధించబట్టే నేడు స్వాతంత్ర్య వాయువులు పీల్చగలుగుతున్నారు. ప్రశ్నలకు సమాధానం దొరకని రోజున అదే పోరాటంగా మారుతుంది. దానికి సహజసంగానే కొన్ని వర్గాలు కొమ్ముకాస్తున్నాయి.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

## రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగవంతం: ఆర్డీఓ ఆదేశం

నందిగామ, ఫిబ్రవరి 7ప్రభాత వార్త : రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని నందిగామ ఆర్డీవో పి సాయి బాబు సచివాలయ సిబ్బందికి బుధవారం తెలియజేశారు. నందిగామ మండల పరిధిలోనున్న వార్డు పలు సచివాలయాలను నందిగామ ఆర్డీవో పి సాయిబాబు సందర్శించారు. ఈ సందర్భంగా



నవరత్నాల ద్వారా చేపడుతున్న పేదలందరికీ ఇండ్లను గ్రామ సచివాలయం ద్వారా రిజిస్ట్రేషన్ చేయు ప్రక్రియలను క్షుణ్ణంగా తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారులు రెవిన్యూ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు వస్తేనే రాష్ట్రానికి భరోసా : తంగిరాల శౌమ్య

కంచికచర్ల. ఫిబ్రవరి 7ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ తిరిగి అధికరాంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్టానికి భవిష్యత్తు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని నందిగామ మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ప్రజలకు తెలియజేశారు. బాబు షూరిటీ భివిష్యత్ గ్యారెంటీలో భాగంగా కంచికచర్ల పట్టణ పరిధిలో గల విజయ్ రాణి కాన్వెంట్ హై స్కూల్ రోడ్డు నందు బుధవారం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి విచ్చేసిన నందిగామ మాజీశాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సిక్స ప్యాక్ మేనిఫెస్టో గురించి ప్రజలకు మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి కలై తిరిగి ప్రజలకు తెలియజేయడంటంతో పాటు కరపత్రలను కూడా అందజేశారు. ఈ



సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఐదు సంవత్సరాల వైకాపా పాలన చూశాక చంద్రబాబు అంటే అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అయితే జగన్ నిలువెత్తు నా ప్రజలను మోసం చేశారని అలాగే విధ్యాంసానికి మారుపేరని ప్రజలు అనుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యనించారు. రాష్ట్రంలో ఉన్న లక్షల మంది నిరుద్యోగుల కలలో నెరవేరాలన్న ఆగిపోయిన అమరావతి పోలవరం తిరిగి పట్టాలెక్కలన్న పరిశ్రమలు పెట్టుబడులు ఉపాధి అవకాశాలు జీవన ప్రమాణాలు పెరగాలన్న చంద్రబాబు మల్ల తిరిగి ముఖ్యమంత్రి రావాలని ప్రజలంతా మనస్పూర్తిగా కోరుకుంటున్నారని అన్నారు. అందుకోసం జగనన్న ఇంటికి సాగనంపెందుకు ఓటనే బటన్ నొక్కటానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, గుర్రం రామకృష్ణ, గాత్తా రత్నం, తాడపనేని లక్ష్మణరావు, గుత్తా ఓంకార్ టౌన్ పార్టీ అధ్యక్షులు వేమ వెంకటరావు మాజీ ఎంపిటీసి సభ్యురాలు భానవత్ త్రివేణిభనవత్ గూడవల్లి గణేష్ సైదులు సుధాకర్ షేక్ బాజీ జానీ మస్తాన్ పఠాన్ బాజికాన్ వనపర్తి వెంకటేశ్వరరావు నంబూరు దుర్గారావు నగరికంటి ఏసోబు గుత్తా రమేష్ తదితర దేశం కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు.

## సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

విజయవాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం రు.500 లు తమకు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామ రెవెన్యూ సహాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏపి రెవెన్యూ



జెఎసి రాష్ట్ర ఛైర్మన్ వివిస్ దివాకర్ మాట్లాడుతూ రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి సుమారు నాలుగువేలమంది వీఆర్‌ఓలుగా, వీఆర్‌వోలను సీనియర్ సహాయకులుగా, పదోన్నతులు కల్పించిన సిఎంకు కృతజ్ఞతగా ఆయనను మరోమారు ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత తమతోపాటు ఉద్యోగులందరిపైనా వుందన్నారు. , కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల రాష్ట్ర సంఘాల అధ్యక్షులు పెద్దన్న, ధైర్యం ప్రధాన కార్యదర్శులు సత్తిరాజు, గణేష్, కృష్ణాజిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం, వివిధ జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## త్రైమాసిక ఆర్థిక ఫలితాల వెల్లడి

విజయవాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :ఈ ఏడాదిలో మూడవ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బిఎస్ యాదవ్ వెల్లడించారు. ప్రదానంగా దేశీయ పంటల సంరక్షణ, పాల వ్యాపారాల దాౌర పన్ను తర్వాత లాభంలో 26శాతం బలమైన వృద్దిని నమోదు చేసిందన్నారు. ఆస్టిక్ లైఫ్సైన్స్సును మినహాయిస్తే పన్ను తర్వాత లాభంలో 65"%కంటే ఎక్కువగా వుందన్నారు. ఆస్టిక్ మరియు వెజిటెబుల్ ఆయిల్ మినహా ఇతర అన్ని వ్యాపారాలు లాభాల్లో వున్నాయన్నారు. గోద్రేజ్ ఆగ్రోవెట్ గత రెండు సంవత్సరాల్లో గణనీయమైన వృద్ధి సాధించిందన్నారు. ఆహార వ్యాపారాలు, బ్రాండెడ్ ఉత్పత్తుల్లో ఆరోగ్యకరమైన వృద్ధి సాధించామన్నారు.

## రాష్ట్రానికి చంద్రబాబు సిఎం కావాల్సిన చారిత్రక అవసరం: కేశినేని శివనాథ్

ఎ కొండూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆంజనేయపురం గ్రామానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకుడు విజయవాడ ఎంపి



అభ్యర్థి కేశినేని శివనాద్ (చిన్ని)కి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవదత్, తెలుగు తమ్ముళ్లు పసుపు సైనికులు అపూర్వ స్వాగతం పలికి గ్రామంలో భారీ ర్యాలీగా తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో జగన్ రెడ్డి పరిపాలనకు రాబోయే ఎన్నికల్లో చరమగీతం పాడడానికి సిద్ధంగా ఉన్నారని దానికి ఈ ప్రజాధరణే తార్కాణమని శివనాథ్ (చిన్ని) అన్నారు.

## టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్‌గా వెంకటాచలం

విజయవాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కొత్త ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్‌గా వెంకటాచలం హెచ్ నియమితులయ్యారని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటాచలం లైఫ్ ఇన్సూరెన్స్, అసెట్ మేనేజ్‌మెంట్, కస్టోడియల్ సర్వీసెస్‌లో 27 సంవత్సరాల అనుభవం వుందన్నారు. సేల్స్, డిస్ట్రిబ్యూషన్, స్ట్రాటజీ, బిజినెస్ అండ్ ప్రాసెస్ డెవలెప్‌మెంట్, కీ అకౌంట్ మేనేజ్‌మెంట్లో నైపుణ్యం కలిగివున్నారన్నారు.

# విజయవాడ వార్త



## త్వరలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తా: రమేష్‌బాబు

మైలవరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : నియోజకవర్గంలో మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌లు చేసిన దోపిడీని ప్రజలకు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే జ్యేష్ట రమేష్‌బాబు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మైలవరం నియోజకవర్గ పరిరక్షణ సమితి పేరిట తెలుగుదేశం, వైసిపి ద్వితీయ శ్రేణి నాయకులతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియాసమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక నేతను మైలవరం సమన్వయకర్తగా నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ముఖాముఖి కార్యక్రమం ద్వారా పార్టీనే ప్రశ్నించే స్థితికి వచ్చారని దుయ్యబట్టారు. ఆయన మంత్రిగా వున్నప్పుడు ఇసుక, మట్టి, దోపిడీ జరిగిందని బహిరంగంగానే దేవినేని ఉమా ఒప్పుకున్నారన్నారు. ఆయన అధికారంలో వుండగా మంత్రి ఉమా




అనుచరులు ఇసుక, మట్టి అక్రమ రవాణా చేసి సహజ వనరులను దోచుకున్నారంటూ ఆరోపించారు. ప్రస్తుత ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఇసుక, మట్టి అక్రమరవాణాపై 6 నెలల క్రితం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు కూడా చేశారని గుర్తు చేశారు. ఇక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తన అనుయాయులు వేల ట్రిప్పుల మట్టిని తోటల్లో దాచిపెట్టారని ఆరోపించారు. మట్టిరవాణా ఎవరితో చేయించారు. వారిలో ఎంతమంది, ఎవరు సామాన్యులున్నారు అనే విషయాన్ని బయటపెట్టాలంటూ డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిథులుగా ఎన్నికైన మీరు చేసింది ఇలా అక్రమాలేగా అంటూ ప్రశ్నించారు. కాంట్రాక్ట్ పనులు చేసిన వారు ఆస్థులు అమ్ముకుంటే మీరు మాత్రం అక్రమంగా సంపాదించిన డబ్బు ఇవ్వచ్చుగదా అని నిలదీశారు. డబ్బు సంపాదించే పనులు మాత్ర ఎమ్మెల్యే అనుయాయుకలు, డబ్బులు మిగలని పనులు మాత్ర సామాన్య కాంట్రాక్టర్లకు ఇప్పించి ఆయా కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురిచేశారంటూ దుయ్యబట్టారు. కరోనా సమయంలో మద్యం షాపుల్లో మద్యం లేపేశారంటూ ఆరోపించారు. ఎమ్మెల్యే అనుచరులు పక్కనే వున్న తెలంగాణ రాష్ట్రం నుండి లారీల్లో అక్రమంగా మద్యం తీస్కొచ్చి ఇక్కడ స్థానికంగా అమ్ముకుని సొమ్ము చేసుకున్నారంటూ విమర్శించారు. నిన్నటి వరకు అక్రమంగా డబ్బులు కూడబెట్టిన ఇరువురు నేతలు ఇప్పుడు ఆ అక్రమ సంపాదనలో వాటాలు లెక్కతేలక కొట్టుకుంటున్నారన్నారు. అసలు వారు అధికారంలో వుండగా నియోజకవర్గ అభివృద్ధి పనుల వివరాలు తెలపాలని డిమాండ్ చేశారు. ఏ నాయకుడైనా సరే సహజవనరులను అధికారదుర్వినియోగం చేసి దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోమంటూ హెచ్చరించారు. ఈ సైకోలనుండి మైలవరం నియోజకవర్గానికి విముక్తి కలిగించాలని అన్ని పార్టీలను కోరుతున్నామన్నారు. అలాగే అమరావతి రాజధానిగా లేకపోతే రాజీనామా చేస్తానన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ముఖ్యమంత్రి నిర్ణయాన్ని ఎందుకు నిలదీయలేదని ప్రశ్నించారు. అమరావతి ఉద్యమానికి ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. తాను ఈ అవినీతిపరులనుండి నియోజకవర్గాన్ని కాపాడేందుకు త్వరలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నానంటూ వెల్లడించారు.

## ఘనంగా షబెమేరాజ్ తాజుద్దీన్ బాబా హాఫెర్లీ ఉరుసు

ఎ కొండూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ దర్బార్ అండ్ దర్గా షరీఫ్‌లో జగత్రవక్త హజరత్ మొహమ్మద్ సల్లాల్లాహు అల్లైహి వహసల్లాం వారి మీరాజ్ షరీఫ్ షబేమేరాజ్ సప్తాకాశాల గఘనయాత్రను పురస్కరించుకుని మరియు నాగ్‌పూర్ షరీఫ్స్ సర్కార్ బాబా తాజుద్దీన్ అవులియా వారి హాఫెర్లీ ఉర్సు సెలబ్రేషన్స్‌ను బుధవారం అలుపెరుగని అన్నదాత నకీబుల్ ఔరియా హజ్రత్ బాబా అతావుల్లా షరీఫ్ వారి ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షా ఖాద్రి బాబా భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. కులమతాలకతీతంగా



పాల్గొన్న మత సామరస్యానికి ప్రతీకైన అతావుల్లా దర్బార్‌లో వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాస్తుశాస్త్ర నిపుణులు దైవజ్ఞ ఎమ్ఎస్ జాఫర్ షరీఫ్ తాజ్ ఖాదర్ బాబు బొగ్దాద్, టి. నాగేంద్రం, షేక్ సైజులు తదితరులు పాల్గొన్నారు. విశ్వమానవ కళ్యాణానికి వేదికగా నిలిచే ఈ అతావుల్లా బాబా దర్బార్‌లో ప్రతి ఏడాదిలాగానే ఈ ఏడాది కూడా షబేమేరాజ్ బాబా తాజుద్దీన్ వారి హాఫెర్లీ సెలబ్రేషన్స్ అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.

## గిరిజన తండాల్లో నిలిచిపోయిన కృష్ణావాటర్‌ను వెంటనే పునరుద్ధరించాలి

ఎ కొండూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామ పంచాయతీ శివారు వెంకట తండాలో గత వారం రోజులుగా సింటెక్ ట్యాంక్‌లో నిలిచిపోయిన కృష్ణావాటర్‌ను వెంటనే పునరుద్దరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గిరిజనులు (లంబాడాలు) మహిళలు బుధవారం బిందెలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పానెం ఆనందరావు, ఆళ్ల అమ్మిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రెడ్డిగూడెం మండలం కుదప కృష్ణాజిల్లాల సంప్‌వెల్ నుండి ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా ఎ కొండూరు మండలానికి ఈ కృష్ణా వాటర్‌ను సరఫరా చేసే సదరు కాంట్రాక్టర్ ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదనే ఉద్దేశ ంతో కృష్ణావాటర్ సరఫరా నిలిపివేశామని సదరు కాంట్రాక్టర్ మధ్య మధ్యలో నిలిపివేస్తుండటం వల్ల వెంకట తండా గిరిజనులు ఫ్లోరైడ్ ఉన్న ఆర్వో ప్లాంట్ ద్వారా నీరు సేవించడం కిడ్నీ రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వీరు ఆరోపించారు.



ఇకనైనా మండలంలో నిలిచిపోయిన కృష్ణావాటర్‌ను వెంటనే పునరుద్దరించి ప్రజారోగ్యాన్ని (గిరిజన లంబాడాల) ఆరోగ్యాన్ని కాపాడాలని లేని పక్షంలో మండలంలోని 14 తండా గ్రామాల ప్రజలను సమీకరించి మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ఆనందరావు, అమ్మిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో లాహోరి కృష్ణ, రాముడు, బి రాందాసు, హాంక్యా తదితర గిరిజన లంబాడా మహిళలు పాల్గొని ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం జరిపారు.

## నేచర్‌క్యూర్ రంగంలో సేవలకు పద్మభూషణ్

విజయవాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : దాతృత్వం ఆరోగ్య సంరక్షణ రంగాల్లో విశిష్ట వ్యక్తి డా సీతారాం జిందాల్‌కు ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారం లభించింది. నేచర్‌క్యూర్ రంగంలో ఆయన అందించిన సేవలకు గాను ఈ పురస్కారం వరించింది. ఉబ్బసం, మధుమేహం, రక్తపోటు, కీళ్ళనొప్పులు, కొన్నిరకాల క్యాన్సర్ కేసులతో సహా వివిధ వ్యాధుల చికిత్సలో ప్రత్యేకత కలిగిన ప్రపంచ స్థాయి సదుపాయంగా జెఎన్ఐ జిందాల్ నేచర్ క్యూర్ ఇన్స్టిట్యూట్‌ను ఆయన తీర్చిదిద్దారు.

## నూతన ఆవిష్కరణ

విజయవాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : భారత మార్కెట్లోకి సాంసంగ్ సంస్థ ఫోకస్డ్ స్మార్ట్ ఫోన్ గెలాక్సీ ఎక్స్ కవర్7ను అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. తీవ్రమైన ఉష్ణోగ్రతలు, ధూళి నిరోధకత, వర్షంతో సహా తీవ్రమైన వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా, 1,5 మీటర్ల ఎత్తునుండి కిందపడ్డా తట్టుకునేలా కఠిన పరీక్షించి వినియోగదారులకు అందిస్తున్నామన్నారు.

## మహాశివరాత్రి తిరునాళ్లకు టెండర్లు

నందిగామ, ఫిబ్రవరి 7ప్రభాత వార్త : నందిగామ మండలం దామలూరు-కూడలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయంలో మార్చి 8న మహాశివరాత్రి కల్యాణోత్సవాలు తిరునాళ్ల పురస్కరించుకొని మార్చి 7వ తేదీ నుండి నాలుగు రోజులు పాటు జరిగే కిరణాలకు లడ్డు ప్రసాదంవిక్రయం, కొబ్బరిచిప్పలు పోగుచేసుకుని అమ్ముకునే హక్కుకు ఈ నెల 13వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు సంగమేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో టెండర్‌కం బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వాసిరెడ్డి భూపాల్, ఆలయ కమిటీ ఛైర్మన్ కనగాల వెంకటేశ్వరావు తెలిపారు. ఆసక్తి గలవారు బహిరంగ వేలం పాటలో పాల్గొనాలని వారు కోరారు, మిగిలిన వివరాలకు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిసిన ఏసీపీ రవికిరణ్

నందిగామ, ఫిబ్రవరి 7ప్రభాత వార్త : నందిగామ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గౌరవ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక కుమార్‌లను ఇటీవల నందిగామ డివిజన్ ఏసీపీ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బి రవి కిరణ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చలు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గంలోని పరిస్థితులపై శాంతి భద్రతలపై



ఇతరత్రా అంశాలపై కొద్దిసేపు ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ముచ్చటించారు. ఇప్పటి వరకు విజయవాడ సౌత్ డివిజన్ ఏసీపీగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఏసీపీకి ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు సూచించారు.

## రోడ్డుప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

నందిగామ, ఫిబ్రవరి 7ప్రభాత వార్త : నందిగామ మండల పరిధిలోని పల్లగిరి గ్రామ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా, మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి, సేకరించిన సమాచారం మేరకు నందిగామ వైపు నుండి మధిరవైపు వెళ్తున్న లారీ పల్లగిరి వద్ద ఎదురుగా వస్తున్న కారుని ఢీకొన్న ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నందిగామ పట్టణానికి చెందిన ఏనుగంటి గురవయ్య, తీవ్ర



గాయాలు కాగా మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి, క్షతగాత్రులను వెంటనే 108 అంబులెన్స్ ద్వారా నందిగామ ప్రభుత్వాసుపత్రి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## 'నిరుపేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష'

నందిగామ ఫిబ్రవరి 7ప్రభాత వార్త : నందిగామ పురపాలక సంఘ పట్టణ పరిధిలో ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగన్న ఆరోగ్య సురక్షా-2 కార్యక్రమము 7వ సచివాలయం నందు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ శ్రీమతి కే హేమ



మాలిని మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మెరుగైన వైద్య సేవలు అందిచడం జరుగుగుంది. అని తెలిపారు. ఈ రోజు 443 మందికి వైద్య పరిక్షలు చేసి అనారోగ్యంగా ఉన్న వారికి మెడికల్ కిట్లను అందజేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి వాకబు చేసి, ముందస్తుగా వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరిచండానికి ప్రభుత్వం ఈ కార్యక్రమము చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో మెడికల్ ఆఫీసర్లు జే సీతారామమ్మ, డి శ్రీకాంత్, పి సంపత్ బెనర్జీ, వి స్వప్నలతా మరియు మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపాను బటన్ నొక్కి ఇంటికి సాగనంపుదాం : తంబళ్లపల్లి


కంచికచర్ల, ఫిబ్రవరి 7ప్రభాత వార్త : నిబద్ధత, చిత్తశుద్ధి కలిగిన పవనకళ్యాణ్ సారథ్యంలో జనసేన పార్టీలో చేరడం గర్వం గా ఉందని రానున్న ఎన్నికల్లో వైసీపీ అరాచక పాలనకు చరమగీత పాగేందుకు ఎటువంటి భేషజాలకు పోకుండా కలిసి పని చేయాలని అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నిర్విరామంగా పార్టీని ప్రజ లలోకి తీసుకు వెళ్తున్నామని నందిగామ నియోజకవర్గ జనసేన



పార్టీ సమన్వయ కర్త తంబళ్లపల్లి రమాదేవి అన్నారు. బుధవారం గాజు గ్లాసులో ఛాయ్ కార్యక్రమంలో పట్టణంలోని రిక్షా కార్మికులు, తాపీ కార్మికులు, వ్యవసాయ మహిళా కులిలతో కలసి గాజు గ్లాస్‌లో చాయి తాగుతు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని బ్రష్టుపట్టించారని వైసిపి ప్రభుత్వ విధి విధానాలతో ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని వ్యవస్థలన్నింటినీ సైకో జగన్‌రెడ్డి పతనం చేశాడని ఒక్క ఛాన్స్ పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన జగన్‌రెడ్డి బూటకపు బటన్ నొక్కుళ్లతో ఇంతకాలం కాలక్షేపం చేశాడని ఎద్దేవా చేశారు. ఇసుక, బుసక, అక్రమ మైనింగ్, నాసిరకం మద్యం ఇలా అన్ని రంగాల్లో అవినీతి ఏరులై పారిందని ఆవేదన వ్యక్తం చేశారు. బటన్ నొక్కి బొక్కుడు సంగతి చెప్పని జగన్‌ను ఓడించేందుకు రానున్న ఎన్నికల్లో ప్రతి ఓటరూ ఓటు అనే బటన్‌ను నొక్కి వైసీపీని ఇంటికి సాగనంపేందుకు సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ ఏ విధంగా ఆదేశిసేనత అందుకు తగ్గట్లు నడుచుకుంటానని తనకు నందిగామ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు అవకాశం ఇసేనత తన ఎంటో నిరూపించుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు పుప్పాల వేణుగోపాల్, పెద్దినేడి హరి బాబు, కొఠారు దేవేంద్ర, కుసునూరు నరసింహారావు, వనపర్తి పద్మారావు, జర్రిపోతుల చంటి బాబు, సాయి హేమంత్, పెరుమాళ్ళ సురేష్ కంభంపాటి రమాదేవి ఇతర జనసైనికులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ల తీరు పరిశీలించిన తహశీల్దార్

నందిగామ, ఫిబ్రవరి 7ప్రభాత వార్త : నందిగామ మండలం, రామిరెడ్డిపల్లి గ్రామ సచివాలయం నందు జగనన్న పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రయిను బుధవారం తాసిల్దార్ వై సరస్వతి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సచివాలయ సిబ్బందితో



మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ భాగంగా అప్రమత్తంగా ఉండాలని సచివాలయ సిబ్బందికి తాసిల్దార్ తెలియజేశారు. అనంతరం నందిగామ మండల నూతన తాసిల్దారిగా బాధ్యతలు చేపట్టిన వై సరస్వతికిస్థానిక మండల తహసిల్దారు వై సరస్వతి ఈ సందర్భంగా నూతనంగా నియమితులయిన తహసిల్దారు వై సరస్వతి సర్పంచ్ పల్లికంటి అరుణకుమారి వీరమాచినేని నాగమల్లేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన భక్తి సంగీత విభావరి

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త : స్థానిక నల్లచెరువు కోదండ రామాలయంలో స్వరరాగ సుధ ఆధ్వర్యంలో జరిగిన భక్తిసంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది.గాయనీ గాయకులు కె.వి.సాయిబాబు శర్మ,కృష్ణకుమారి,సీతారావమ్మలు తమ గాత్రధారణలో పలు భక్తి గీతాలను శ్రావ్యంగా ఆలాపించారు.కీబోర్డుపై ఈశ్వర్,తబలపై రామారావు వాయిద్య సహకారం అందించారు.ఆలయ కమిటీ సభ్యులు కళాకారులను ఘనంగా సత్కరించారు.స్వామికి విశేషాభిషేకాలు నాగవల్లి దళార్చన,అలంకరణ జరిగాయి.



# పల్నాడు జిల్లా వార్త

## 11న ప్రత్తిపాటి ఫౌండేషన్ మెగా ఉచిత కంటివైద్య శిబిరం



చిలకలూరిపేట,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11వతేదీ ఆదివారం ఉదయం 9 గంటలనుంచి మధ్యాహ్నం 1గంటవరకు పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్లో 34వ ఉచిత మెగా కంటివైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం దీనికి సంబందిచిన పోస్టర్లను ప్రత్తిపాటి నివాసంలో టిడిపి నాయకులతో కలసి ప్రత్తిపాటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ శిబిరంలో నియోజకవర్గ పరిధిలోని పేదలు, కంటి సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు. వైద్య శిబిరం ద్వారా ఎంపికైనవారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయిస్తామని ప్రత్తిపాటి తెలిపారు. పేదలకు ఇలాంటి వైద్య శిబిరాలలో ఉన్న సంతృప్తి మరెందులో నూ లేదని అన్నారు. అదేవిధంగా ఈనెల 18వ తేదీన విజయవాడ సెంటిని ఆసుపత్రి సౌజన్యంతో అన్నిరకాల జబ్బులకు సంబందించి ప్రత్తిపాటి గార్డెన్స్లో మరొక ఉచితమెగావైద్యశిబిరాన్ని కూడా ఏర్పాటుచేస్తున్నట్లు ప్రత్తిపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి సంబందించిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా దొంగ ఓట్ల నాటకాలు : 'ప్రత్తిపాటి'



చిలకలూరిపేట, ఫిబ్రవరి7, ప్రభాతవార్త: ఓటమి కళ్లముందు కనిపిస్తున్నా ఇంకా అడ్డదారులలో గెలవాలనే వైకాపా దొంగ ఓట్ల నాటకాలు కొనసాగిస్తుందని మాజీ మంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. నేరుగా ఎన్నికల సంఘ కార్యాలయంలోనే ఐప్యాక్ ఎజెంట్లు ద్వారా డేటాచోరీ చేశారు అన్న ఆరోపణలు వారి కుట్రలకునిదర్శనం అని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలోని పేర్లపై ఇప్పటికే వేలసంఖ్యలో తమకు అనుమానాలు ఉన్నాయని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఒకవైపు ఓటర్ల జాబితాలో ఇలా అనేక లోపాలు ఉండి మరోవైపు ఎన్నికల సంఘ కార్యాలయంలో ప్రజల డేటాకు రక్షణ లేకపోతే ఇక ఎన్నికల ప్రక్రియపై నమ్మకం ఎలా కుదురుతుందని ప్రత్తిపాటి ప్రశ్నించారు. బుదవారం పట్టణంలోని 29వ వార్డుకు చెందిన 50 వైసిపి కుటుంబాలు ప్రత్తిపాటి సమక్షంలో టిడిపిలోకి చేరాయి. వారందరికి ప్రత్తిపాటి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వనించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చినా తమకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా వచ్చిన దగ్గరనుంచి నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి లేకపోవడంతో నిరాశచెంది టిడిపిలోకి చేరామని అన్నారు. రాబోయే ఎన్నికలలో టిడిపి విజయానికి కృషి చేస్తామని వారు వివరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ చిలకలూరిపేట పట్టణ అభివృద్ధికోసం పార్టీలోకి రావడం సంతోషంగా ఉందని అన్నారు. అరాచకపాలను స్వస్తి పలికేందుకు యువత, వివిధ సామాజిక వర్గాలకు చెందినవారు స్వచ్ఛందంగా టిడిపిలోకి చేరుతున్నారని, ఏ అవసరం వచ్చినా తమవద్దకు రావాలని ప్రత్తిపాటి వారికి సూచించారు.

## ఓటమి నిస్పృహలో వైకాపా చేరికల డ్రామాలు : మండల తెదేపా నేతలు

చిలకలూరిపేట,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: రానున్న ఎన్నికలలో ఓటమి భయం, నిస్పృహలలో అధికార వైకాపా చేరికల డ్రామాకు తెరలేపిందని చిలకలూరిపేట మండల కట్టుబడివారిపాలెం గ్రామ టిడిపి నాయకులు, మండల నాయకులు బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రంలో వైకాపా పార్టీ పరిస్థితి ప్రస్తుతం మునిగిపోయే నావకంటే దయనీయంగా ఉందన్న వారు అలాంటి పార్టీలో ఎవరైనా చేరాలి అనుకుంటారా అని ఎద్దేవా చేశారు. కట్టుబడివారిపాలెం గ్రామానికి చెందిన నలుగురు తెలుగుదేశం పార్టీ మద్దతు దారులను తమ పార్టీలో చేర్చుకొని అదేభారీ చేరికలంటూ వైసిపి వారు ప్రచారం చేసుకుంటున్నారని వారు తెలిపారు. ఆ వేదికపై ఇప్పటికె వైకాపాలో ఉన్నవారికే మరోసారి వైకాపా కండువాలు కప్పి పార్టీలోకి చేరికలు అని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. నియోజకవర్గానికి సంబందంలేని వ్యక్తిని తీసుకువచ్చి కండువాలు కప్పుకునే దుస్థితికి వైసిపి వచ్చిందని అన్నారు. నరసరావుపేట మండలం యక్కలవారిపాలెం గ్రామానికి చెందిన వ్యక్తికి వైకాపా కండువాలు కప్పి చేరికలుగా చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు మదన్మోహన్, గ్రామనాయకులు చెన్నంశెట్టి సాంబశివరావు, చెన్నంశెట్టి నాగాంజనేయులు, పార్టీ నాయకులు రావెళ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి కార్యకర్త కుటుంబానికి ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థికసాయం

చిలకలూరిపేట,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త తాళ్లూరి శ్రీనివాసరావు ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శ్రీనివాసరావు మృతికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా వారి కుటుంబానికి ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా రూ 20వేలు ఆర్థిక సహాయాన్ని మండలపార్టీ అధ్యక్షుడు జవ్వాజి మదన్మోహన్, పార్టీ నాయకులు యర్రమాసు రవి, ఇన్నమూరి రమేష్, జవ్వాజి శ్రీనివాసరావు, లక్ష్మయ్య, శివ, శ్రీరామ్మూర్తి, శివప్రసాద్, భిక్షారావు, వెంకట్రావుల చేతులమీదుగా బుధవారం అందించారు.



## మన సహజ వనరులను మనకే కేటాయించాలి : కెజి బేసిన్

చిలకలూరిపేట,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: ఆంధ్ర తీరంలో ఉన్న చమురు నిక్షేపాలు దేశ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చబోతున్నాయని, కెజి బేసిన్లోని చమురు, గ్యాస్లపై మన వాటాను తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని కెజిబేసిన్ సాధనసమితి నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్రావు అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఈ విషయంపై సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి సీనియర్ న్యాయవాది మరియు సిపిఐ నాయకులు రావిపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ కాకినాడకు 30 కిలోమీటర్ల దూరాన సముద్ర గర్భంనుంచి జనవరి7వతేదీన ముడిచమురు ఉత్పత్తి ప్రారంభం అయిందని, కృష్ణ,గోదావరి బేసిన్లో గ్యాస్తోపాటుగా చమురు ఉత్పత్తి విలువ లక్షలకోట్లకు మించి ఉంటుందని అన్నారు. ఆంధ్రా తీరంలో ఉన్న చమురు నిక్షేపాలు దేశ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చబోతున్నాయని వారు తెలిపారు. ఈ వనరులను స్థానికంగా ఉపయోగించుకునే హక్కు ఆ ప్రాంతానికే ఉంటుందని వారు తెలిపారు. ఇక్కడ 50శాతం కేటాయించాల్సి ఉన్నా అందుకు భిన్నంగా మన అవసరాలు తీర్చకుండానే గుజరాత్, మహారాష్ట్రలకు మన తీరంనుండి గ్యాస్ తరలిస్తున్నారని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రలో ఈ వనరులన్నీ రిలయన్స్ పాలు అవుతున్నాయని వారు తెలిపారు. సమావేశంలో సిపిఐ నాయకులు నాగబైరు సుబ్బారావు, పేలూరి రామారావు, సిపిఎం నాయకులు బొల్లు శంకరరావు, ప్రతాపరెడ్డి, కాంగ్రెస్పార్టీ నాయకుడు చంద్రకృష్ణ, సిపిఐ నాయకులు షేక్ కరిముల్లా, జరీనాసుల్తానా, జగదీష్, మల్లికార్జున, అజారుద్దీన్, నవతరం పార్టీ సుబ్రహ్మణ్యం లోకసత్తా మాదాసు భానుప్రసాద్, బిఎస్పి ఎన్ కోటేశ్వరరావు, ఎంఆర్పిఎస్ అడపా మోహన్, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొని ప్రసంగించారు.



## కౌన్సిలర్ జాలాదిపై అధిష్టానానికి ఫిర్యాదు : చైర్మన్ షేక్ రఫాని

చిలకలూరిపేట,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: మున్సిపల్ కౌన్సిల్ హాల్లో మంగళవారం జరిగిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం సందర్భంగా అధికారపార్టీ కౌన్సిలర్ జాలాది సుబ్బారావుతోడు వివాదం, గోడ కట్టడానికి దారితీసి మంత్రి కుటుంబంపై చేసిన ఆరోపణలను అధిష్ఠానానికి ఫిర్యాదుచేసిన ఆయన సభ్యత్వం రద్దుచేసే విధంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైసిపి పట్టణ అధ్యక్షుడు విడదల కమలేంద్ర,నాదెండ్ల జెడ్పిటిసి సభ్యుడు కాట్రగడ్డ మస్తాన్రావు, వైసిపి నాయకులు షేక్ దరియావలి, రాచమంటి చింతారావు, పఠాన్ తలహాఖాన్, కౌన్సిలర్లు ఆదం షఫీ, కరిముల్లా, మీరావలి, తులం సుధాకర్ తదితరులు తెలిపారు. కావాలనే రోడ్డు వివాదం లేవనెత్తారని ఈ విషయంపై హైకోర్టు జడ్జిమెంట్ ఉందని వారు తెలియచేశారు. గ్రామాల విలీన సమస్య టిడిపివారు చేస్తున్న రాజకీయం అని వారు ఈ సందర్భంగా వివరించారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన నారా భువనేశ్వరి

నరసరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గంలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం పర్యటించారు. చంద్రబాబునాయుడు అరెస్టను తట్టుకోలేక మృతిచెందిన వారిని ఈ పర్యటనలో ఆమె ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబసభ్యులకు రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేసి పార్టీ ఎల్లప్పుడు వారికి అండగా ఉంటుందని భరోసాను కల్పించారు. తొలుత మండలంలోని ములకలూరు గ్రామంలో ఆమె పర్యటించారు. షేక్.సైదా కుటుంబంతో పాటు పాలపాడు గ్రామంలో గుక్తా ఉదయ్శేఖర్, అన్నవరం గ్రామానికి చెందిన దారా చిన్నబిక్షాలు కుటుంబాలను నారా భువనేశ్వరి కలిశారు. వారి చిత్రపటాలకు కుటుంబసభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా పార్టీ పెద్దన్నలా అండగా ఉంటుందన్నారు. అదే విధంగా నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు మీ కుటుంబసభ్యులుగా ఏ కష్టం వచ్చినా ముందుండి ఆదుకుంటారని తెలియజేశారు. తప్పనిసరిగా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ ఘన విజయం సాధిస్తుందని, మృతుల కుటుంబాలకు మరింత మేలు జరిగే కార్యక్రమాలు చేపడతామని నారా భువనేశ్వరి తెలియజేశారు.



### నారా భువనేశ్వరికి ఘనస్వాగతం...భారీ ర్యాలీ...

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి నరసరావుపేట నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా వారికి పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెకు ఎదురెళ్ళి హారతులు పడుతూ పుష్పగుచ్చాలు అందజేశారు. పార్టీ శ్రేణులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నారా భువనేశ్వరికి స్వాగతం పలుకుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో టూ వీలర్స్, ఫోర్ వీలర్స్తో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామాలలో మృతుల కుటుంబాలను పరామర్శించే సందర్భాలలో వారి వెంట పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్బాబు, పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము, పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పులిమి రామిరెడ్డి, కుమ్మెత కోటిరెడ్డి, డాక్టర్ కడియాల లలిత్సాగర్ తదితరులు ఉన్నారు.

## స్వార్థ రాజకీయాల కోసం పచ్చని పల్లెల్లో టిడిపి కుట్ర: ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : తమ స్వార్థ రాజకీయాల కోసం పచ్చని పల్లెల్లో టిడిపి కుట్రలు చేస్తుందని, కుటుంబ కలహాలను సైతం సిగ్గువిడిచి రాజకీయ కక్ష్యలుగా మార్చడం దారుణంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని నాయకులు అధిష్ఠానం దృష్టిలో పడేందుకు తమకు సీటు వస్తుందో రాదో అనే భయాందోళనలతో ప్రతి చిన్న విషయాన్ని రాద్ధాంతం చేస్తున్నారన్నారు. తురుమెళ్ళలో సొంత బాబాయి, కుమారుల మధ్య ఉన్న కుటుంబ తగాదాలను వైకాపా దాడి చేసినట్లుగా చిత్రీకరించి సిగ్గువిడిచి మీడియాకు ఎక్కడం శోచనీయమన్నారు. పార్టీలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టంగా తెలిసినా శ్రీనివాసరావు, రామారావు అనే వాళ్లు ఒకే కుటుంబానికి చెందినవాళ్ళని అందరికి తెలిసినా తనపై, జిల్లా ఎస్పీపై నింధలు వేయడం ఎంతవరకు సబబు అన్నారు. జనవరి నెలలోనే ఇరు కుటుంబాల మధ్య గొడవలు జరిగాయన్నారు. దీనికి కొనసాగింపుగానే నాలుగు రోజుల క్రితం తిరిగి ఘర్షణ జరిగిందన్నారు. టిడిపికి చెందిన జాహ్నవి అనే మహిళా నాయకురాలు గంజాయి కేసులో అరెస్ట్ కాలేదా అందుకు బాధ్యత టిడిపి నాయకులు వహిస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా నీచ రాజకీయాలు మానుకోవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి హితవు పలికారు.




## నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటన

రొంపిచర్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం పర్యటించారు. పట్టణంలోని 14వ వార్డు కంభంపాలెంలో కాకర్లమూడి సురేష్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. వైఎస్సార్ భీమా యోజన పథకం ప్రభుత్వం నుండి అందిస్తామన్నారు. అదే విధంగా జగనన్న ఇంటి స్థలాన్ని అందజేస్తామని తెలిపారు. అదే విధంగా రొంపిచర్ల మండలం విప్పర్ల రెడ్డిపాలెంలో దుద్దుకుంట నారాయణరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులతో కలిసి స్వయంగా ఆయన మృతదేహాన్ని ట్రాక్టర్పై స్మశానవాటిక వరకు తీసుకెళ్ళారు. ఆయన మృతి తీరనిలోటని పేర్కొన్నారు. దీంతో పాటు అదే గ్రామంలో ఓబుల్రెడ్డి పెద్ద కర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పాల్గొని కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్జిఓల విస్తృత ప్రచారం : ఎస్పీ రవిశంకర్రెడ్డి

నరసరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్జిఓలు విస్తృత ప్రచారం చేయాలని ఎస్పీ వై.రవిశంకర్రెడ్డి సూచించారు. కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్పోర్ట్, హైవే న్యూఢిల్లీ ఇచ్చిన ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మాసోత్సవాలను సంస్థ నిర్వాహకులు ఆర్.కె.దుర్గపద్మజా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్పీ వై.రవిశంకర్రెడ్డి ప్రారంభించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలకు వివిధ రూపాలలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛందంగా రహదారి భద్రత కమిటీ సభ్యులు ఆడియోతో కూడిన ప్రచార రథాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషమని ఎస్పీ వై.రవిశంకర్రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆటో డ్రైవర్లు, పోలీస్శాఖ అధికారులు, సిబ్బంది, సంస్థ సభ్యులు బంగారయ్య, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## 'విక్టరీ డిగ్రీ' లో అవగాహన సదస్సు

నరసరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : విక్టరీ డిగ్రీ కళాశాలలో బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. లియో, గ్లోబల్, ఓవర్సిస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, విదేశీవిద్యపై అనేక అంశాలను తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతీయ విద్యార్థులకు పలు దేశాల్లో ఉన్నత విద్యకు అవకాశాలిచ్చి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల ప్రతిభ కూడా విదేశీ విశ్వవిద్యాలయాలలో వివిధ కోర్సులలో చేరేందుకు ఉపయోగపడుతుందన్నారు. చదువుతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విదేశాలలో లభిస్తాయని కళాశాల కరస్పాండెంట్ ఒద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పి.వేణుగోపాల్, సంస్థ ప్రతినిధులు ఎం.అప్పారావు, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### వాసవీ క్లబ్ గ్రేటర్ ఇన్నర్ నేషనల్ కోఆర్డినేటర్ చిరంజీవికి సర్టిఫికెట్

నరసరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : నరసరావుపేటకు చెందిన వాసవి క్లబ్ గ్రేటర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మునగాల చిరంజీవికి సర్టిఫైడ్ ట్రైనర్ సర్టిఫికెట్ లభించింది. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ గంపా నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆదినారాయణరెడ్డి 24 రోజుల పాటు శిక్షణ తీసుకున్నట్లు వారు తెలిపారు. సికింద్రాబాద్ నందు చిరంజీవికి సర్టిఫికెట్ను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇన్ఛార్జిలు భాస్కరరావు, కిషోర్రెడ్డి, చక్రి, విజయలక్ష్మి, కె.శ్రీనివాస్, సుదీప్తి, రవీంద్ర, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్స్ నూతన కార్యవర్గం

నరసరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోనున్నట్లు ఉమ్మడి గుంటూరు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కె.పి.రంగారావు బుధవారం తెలిపారు. ఫిబ్రవరి 18 ఆదివారం ఈ కార క్రమం జరుగుతుందన్నారు. స్థానిక టౌన్హాల్లో నిర్వహించనున్న జిల్లా కార్యవర్గ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా కె.నాగేశ్వరరావు, సి.హెచ్.శివన్నారాయణ, కె.జగదీష్ వ్యవహరిస్తారని తెలిపారు.

## గండిగనుముల గ్రామస్తులు తెదేపాలో చేరిక

వినుకొండ,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: బొల్లాపల్లి మండలం గండిగనుముల గ్రామానికి చెందిన 50 కుటుంబాలు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి జీ.వీ తెదేపా కండువాలు వేసి ఆహ్వానించారు. ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న వైకాపా నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే తెదేపా కు ప్రజలు అండగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే బొల్లా అహంకార పూరితంగా వ్యవహరి స్తున్నారని ఇటువంటి వ్యక్తి ప్రజాప్రతినిధిగా కొనసాగేందుకు అర్హత లేదన్నారు. ఐదేళ్ళ పాలనలో వినుకొండ నియోజవకర్గంలో ఒక్క అభివృద్ధి పని, ఒక్క సిమెంటు రోడ్డు కూడా వేయలేని అసర్థ ఎమ్మెల్యేగా బొల్లా రికార్డు నెలకొల్పారన్నారు. అక్రమ సంపాదన, ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు, మహిళలు, రైతులను దుర్భాలలాడటం బొల్లా చేసిన అభివృద్ధి పనులుగా చెప్పుకోవాలన్నారు.




## లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ

నూజెండ్ల,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: మండలంలోని ములకలూరు పువ్వాడ గ్రామ పంచాయితీల్లో ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ, స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. వీరభద్రాచారి బుధవారం పరిశీలించారు. ఆరోగ్య శ్రీ కార్డుల లబ్ధి రూ. 25లక్షలు వరకు వర్తిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఈవోపి ఆర్డి రవికుమార్, సిహెచ్ఓలు మస్తాన్వలి, మహబూబ్ సుభాని, ఏఎన్ఎంలు మహాలక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుర్నాధరావుకు సన్మానం

వినుకొండ,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా ఎన్నికైన గుడివాడ చిన్న గుర్నాధరావును పట్టణంలోని వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం నందు



దేవస్థానం కమిటీ సభ్యులు పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర ్భంగా గుర్నాధరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం సభ్యులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. తమ సమస్యల పరిష్కారం కొరకు, అభివృద్ధి కొరకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు పేరూరి, గట్టుపల్లి శ్రీనివాసరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## చౌదరయ్య పాఠశాల పూర్వవిద్యార్థుల ఆర్థికసాయం

చిలకలూరిపేట,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: చౌదరయ్య పాఠశాలకు చెందిన పూర్వవిద్యార్థులైన ఆవుల రాజీవ్, వీరగంధం నవచైతన్యలు ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు దత్తత తీసుకొని 6వ తరగతినుండి 10వ తరగతివరకు వారి విద్యాభ్యాసానికి అయ్యే ఖర్చులు తామే భరిస్తామని బుధవారం జరిగిన సమావేశంలో తెలియచేశారు. కాగా వారిద్దరిని పాఠశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ పి వీరనారాయణ, ధనలక్ష్మి గ్రూప్ డైరక్టర్ యం లింగయ్య చౌదరి, పాఠశాల డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి ప్రిన్సిపల్ భాషాలు అభినందించారు.



## రుణయాప్ సిబ్బంది బెదిరింపుతో ఆత్మహత్యాయత్నం

నాదెండ్ల,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: ఒక ఫైనాన్స్ సంస్థ రుణయాప్ సిబ్బంది బెదిరింపులతో ఆత్మహత్యా ప్రయత్నం చేసి ఆసుపత్రిలో చికిత్సపొందుతన్న బాదితుడు వెంకట్రామయ్య ను బుధవారం వినియోగదారుల సంఘం జిల్లా కార్యదర్శి మురికిపూడి ప్రసాద్, సిపిఐ నాయకుడు ఆరాధ్యుల రామకృష్ణలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయాన్ని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళుతున్నామని తగు న్యాయం జరిగేటట్లు చూస్తామని తెలిపారు. ఇటువంటి దాడులు, బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్చేశారు.




## రజకుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాదయాత్ర

చిలకలూరిపేట,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: రజకుల సమస్యలే ప్రధాన లక్ష్యంగా, రజకుల ఎస్సి సాధనే ధ్యేయంగా జాతీయ ధోభీ సంఘ అధ్యక్షులు అన్నపరవు నాగమల్లేశ్వరరావు జనవరి 21వతేదీన తిరుపతినుంచి విజయవాడ వరకు మహపాదయాత్ర మొదలుపెట్టారు. ఈ పాదయాత్ర బుధవారం చిలకలూరిపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలో స్థానిక రజకసంఘ నాయకులు ఆయనకు స్వాగతం పలికి పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రజక సంఘనాయకులు, బిసి నాయకులు పాల్గొన్నారు.




## కార్యకర్తల కుటుంబానికి రాజేష్నాయుడు ఆర్థిక సాయం

చిలకలూరిపేట,ఫిబ్రవరి7,ప్రభాతవార్త: పట్టణంలోని 9వ వార్డుకు చెందిన దాసరి కరుణాకర్ బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్నాయుడు ఆదేశాలమేరకు పార్టీ నాయకుడు మల్లెల కోటేశ్వరరావు కరుణాకర్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి రూ10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ విల్సన్, వైసిపి నాయకులు బండారు జయకుమార్, ముసలయ్య, బల్లెబ్బాయి, రమణయ్య, మిరియాల సురేష్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా గణపవరం 1వ వార్డుకు చెందిన సరికొండ కనకరాజు ఇటీవల



జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మంగళవారం మృతిచెందారు. కాగా వారి నివాసానికి రాజేష్నాయుడు ఆదేశాలమేరకు మల్లెల కోటేశ్వరరావు కనకరాజు నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి రూ10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తులం సుధాకర్, పార్టీ నాయకులు నండూరి నాగయ్య, వెంకటరాజు, అనిల్, బద్రీ బుల్లబ్బాయ్, రమణయ్య, పాపారావు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే వైసిపి ధ్యేయం

కర్లపాలెం,ఫిబ్రవరి7,, ప్రభాతవార్త: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని మాజి డిప్యూటీ స్పీకర్,శాసన సభ్యులు కోనా రఘుపతి అన్నారు.మండల పరిధిలోని తుమ్మలపల్లి ,కర్లపాలెం పంచాయతీలో కోనా చారిటబుల్‌ట్రస్ట్ అధ్వర్యంలో బుధవారం వివిధ రకాలైన ఫించన్లు తీసుకుంటున్న వారికి దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కోనా రఘుపతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతన ఫించన్లు మంజూరు చేసిన సందర్భంగా ప్రతిపెన్షన్ దారులకు ఒక



దుప్పటిని అందజేయడానికి చాలా సంతోషిస్తున్నామన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి,బాపట్ల ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్,మార్కెట్‌యార్డు కమిటి ఛైర్మన్ సీతారామిరెడ్డి,ఎంపిపి వనజ,మండల కన్వీనర్ ఏడుకొండలు,ఉపాధ్యక్షులు సుబ్బారావు,సర్పంచ్‌లు కరుణకుమారి,నాని కార్యదర్శి సభనయలు నాగేశ్వరరెడ్డి,జిల్లా కార్యదర్శి పరమానందకుమార్,నాయకులు సురేష్,బెన్సర్,నాగరాజు,రెడ్డి సాగర్,సర్పంచ్ బానుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

మంగళగిరి, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త : మంగళగిరి గణపతి నగర్‌లోని ఇందిరానగర్ డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు.శిబిరంలో సాధారణ వ్యాధుల వ్యాధులతోపాటు కంటి పరీక్షలు,స్త్రీ



వ్యాధులు,గర్భవతులకు ప్రత్యేక వైద్య నిపుణులచే వైద్య సేవలు అందించారు.గర్భవతులకు పోషకాహారం,రక్తహీనతపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష అవగాహన కల్పించి ఐరన్,కాల్షియం టాబ్లెట్లు,ఆకుకూరలు పంపిణీ చేశారు.బాలికలకు రక్తపరీక్షలు నిర్వహించి లోపం ఉన్న బాలికలకు ఐరన్ టాబ్లెట్లు పంపిణీచేశారు.సాధారణ వైద్య నిపుణులు డాక్టర్ మౌనిక,స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ ఆయేషా,ఎయిమ్స్ సీఎఫ్‌ఎం డిపార్ట్‌మెంట్ వైద్యులు డాక్టర్ అనురాగ్ సింగ్ వైద్యసేవలు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్షా ద్వారా ఉచితంగా అందజేస్తున్న వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వైద్యశిబిరంలో సాధారణ వ్యాధులతోపాటు ప్రత్యేక వైద్య నిపుణులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎన్నారై కంటి వెలుగు కోఆర్డినేటర్ సుబ్బారావు,హెల్త్ సెంటర్ సూపర్‌వైజర్ జయలక్ష్మీ,ఏఎన్ఎంలు,ఆశాలు,హెల్త్ సెంటర్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

పొన్నూరు, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త: అన్ని వర్గాల ప్రజలకు ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. బాపట్లలో బుధవారం జరిగే బహిరంగ సభకు రోడ్డు మార్గంలో వెళుతూ పొన్నూరులో కొద్దిసేపు ఆగి కాన్వాయ్ నుంచే ప్రజలకు, అభిమానులకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, రాష్ట్రాభివృద్ధి జరగాలన్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజన్న కుమార్తెగా ప్రతి ఒక్కరూ తనను ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో రాజన్న రాజ్యం మళ్ళీరావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని షర్మిలకు ఘన స్వాగతం పలికారు.



పురపాలక సంఘ కార్యాలయం వద్ద షర్మిలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ వీరాంజనేయస్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో జక్కా రవీంధ్రనాథ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలికొండ రవిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు తాడిశెట్టి సాంబయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు గౌస్, కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ కాలేషా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కూరపాటి సతీష్, చేబ్రోలు, పెదకాకాని మండల పార్టీ అధ్యక్షులు మండలనేని కోటయ్య, కంతేటి ఎలమంద, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చేబ్రోలు ఎస్సైగా మహేష్‌కుమార్


పొన్నూరు, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త: చేబ్రోలు పోలీస్ స్టేషన్ ఎస్సైగా పరుచూరు మహేష్‌కుమార్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా వెలిగండ్ల స్టేషన్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. 2020 బ్యాచ్‌కు చెందిన యంగ్ అండ్ డైనమిక్ ఎస్సై మహేష్‌కుమార్ గతంలో మేడికొండూరు, నల్లపాడు, మంగళగిరి తదితర



చోట్ల విధులు నిర్వహించారు. బాధ్యతలు చేపట్టిన ఎస్సై మహేష్‌కుమార్ మాట్లాడుతూ మండలంపై పూర్తి అవగాహన చేసుకొని శాంతిభద్రతలను కాపాడతానని చెప్పారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. మండలంలో పేకాట, కోడిపందాలు తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## విజ్ఞాన్స్ విద్యార్థినికి పీహెచ్‌డీ

పొన్నూరు, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన దొడ్డ భార్గవి అనే విద్యార్థినికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ బుధవారం పీహెచ్‌డీ పట్టా అందజేసిందని యూనివర్సిటీ వీసి, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డిజైన్, సింథసిస్ ఆఫ్ నోవెల్ హెటెరో సైక్లిక్ కాంపౌండ్స్ బేస్డ్ ఆన్ సాక్యుబిట్రిల్, పైపరజిన్ అండ్ ఇండజోల్ మోయిటీస్ అండ్ దేయిర్ బయలాజికల్ యాక్టివిటీస్ అనే అంశంపై విద్యార్థిని పరిశోధన చేసిందని పేర్కొన్నారు. యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ కోయ ప్రభాకర్, డాక్టర్ ఎం.శిరీషలు సంయుక్త గైడ్‌లుగా వ్యవహరించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన దొడ్డ భార్గవి హైదరాబాదులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీఎస్ఐఆర్-ఐఐసీటీ)లో పోస్ట్ డాక్టోరల్ ఫెల్లోషిప్‌కు కూడా ఎంపికైందని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టాతో పాటు పోస్ట్ డక్టోరల్ ఫెల్లోషిప్ పొందిన దొడ్డ భార్గవిని విజ్ఞాన్స్



విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్ అభినందించారు.




## వైఎస్ కాంగ్రెస్‌తోనే రైతురాజ్యం సాధ్యం

బాపట్ల,ఫిబ్రవరి7, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో రాజన్న రైతు రాజ్యం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని,రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఐదేళ్ళ పాలనలో ఒక్క హామీనైనా నేరవేర్చాడా అని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అద్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డిఅన్నారు.బాపట్ల జిల్లాని బాపట్లలో జిల్లా పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబు అధ్వర్యంలో గురువారం షర్మిల భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన భారీ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న షర్మిల మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఏడాది నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నిరుద్యోలకు ఇచ్చిన హామీ ఏమైందన్నారు.ఈ ఐదేళ్ళ పాలనలో ఒక్క జాబ్ క్యాలెండర్



అయిన విడుదల చేశారా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో 19 లక్షలమంది నిరుద్యోగులు బాదలు పడుతున్నారన్నారు. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో 1400 కోట్లు నిదులు విడుదలయ్యాయన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు తెలుగుదేశం పార్టీ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాలు చెపట్టలేదన్నారు.రాజశేఖర్‌రెడ్డి ఆరోజు వేసిన రోడ్లుమాత్రమే ఉన్నాయన్నారు.కనీసం తాగునీరు కూడా దిక్కులేకుండా పోయిందన్నారు.ఇక్కడ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి వైసిపి నాయకులే అడ్డుకుంటున్నారన్నారు.ప్రస్తుతం వైసిపినాయకులు ఎమ్మెల్యేలు,ఎంపీలు అంతా బిజిగా ఇసుమ మాఫియా లో బిజిగా ఉంటున్నారన్నారు. డెల్టా మోడరైజేషన్ పనులు కాదు కదా ఉన్నకట్టలు కూడా కూలగొట్టి ఇసుకను అమ్ముకుంటున్నారన్నారు. ఇదేనా రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ అంటే ఇదేనా,రైతులకు రాబడిని రెట్టింపు చేశారు.రుణమాఫి చేసిరైతుల కళ్లలో అనందాన్ని చూసిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. వైఎస్ జగన్ పాలన ఎక్కడా వైఎస్ రాజశేర్‌రెడ్డి పాలన ఎక్కడా అని ప్రశ్నించారు.డబ్బులేక చదువుకు అటంకం కల్గకూడదనే లక్ష్యంతో రాజశేఖరెడ్డి ఉన్నసమయంలో పేద విద్యార్థులు ఎది చదువుకుంటే దానిని ప్రభుత్వం ఉచితంగా చదివించారన్నారు. ఆయన పాలనలో ఎంతమంది డాక్టర్‌లు,ఇంజనీర్లు,ఎంసీఎలు,ఎంబిఎలు అయ్యారో ఆర్థం చేసుకోవాలన్నారు.నేడు వైఎస్ జగన్ పాలనలో అది లేదన్నారు.ఈ ఐదేళ్ళలో ఒక్క ఉద్యోగంఅయిన వచ్చిందా అని ప్రశ్నించారు.వైఎస్ జగన్ పాలనకు,రాజశేఖర్‌రెడ్డి పాలనకు భూమికి అకాశానికి ఉన్న తేడా ఉందన్నారు. ఇదేనా రాజశేఖరెడ్డి పాలన అంటే అన్నారు. పోలవరం పూర్తయితే రైతులు సంతోషంగా ఉండేవారన్నారు. ప్రత్యేక హోదా కోసం బిజేపితో తెలుగుదేశం పార్టీ కాని,వైసిసి కాని పోరాటం చేశారా అని ప్రశ్నించారు.అ రోజుల వైఎస్‌జగన్ ప్రతి పక్ష హోదాలో ఉండి ప్రత్యేక హోదా కోసం మూకుమ్మడిగా రాజీనామాలు చేయాలన్నారు.ఆయన అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నిసారు మూకుమ్మడి రాజీనామాలు చేశారన్నారు.ఈ రోజు మన రాష్ట్రంలో 8లక్షల కోట్ల అప్పులు తెచ్చారన్నారు. కాని వేతనాలు ఇవ్వడానికి,రోడ్లు వేయడాని,పరిశ్రమలు కట్టుకోవడానికి డబ్బులు లేవన్నారు.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోయింది కూడా ప్రజల వద్దకు రచ్చబండ కార్యక్రమానికివెలుతూనే మరణించారన్నారు.బిజేపికి తోత్తుగా మన రాష్ట్రంలో వైఎస్ జగన్ పాలనసాగిస్తున్నారన్నారు. బిజేపిఅంటే బి అంటే బాబు,జె అంటే జగన్,పి అంటే పవన్‌అని అన్నారు.దేశం అంటే బిజేపి అంటే వేరే అర్ధం ఉందికాని మనరాష్ట్రంలో మాత్రం అర్ధం అని వేరన్నారు.మన రాష్ట్రంలో ఒక్క ఎమ్మెల్యే అయినా,ఎంపి అయినా ఉన్నారా అని ప్రశ్నించారు.కాని రాష్ట్రంలో బిజేపి రాజ్యమేలుతుందన్నారు. రాజధానిరావాలంటే కాంగ్రెస్‌పార్టీ రావాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ అదికారంలోకి రాగానే ప్రత్యేక హోదా మీద తొలి సంతకం పెట్టడం జరుగుతుందన్నారు. మాజి కేంద్ర మంత్రి జెడీ శీలం , పార్టీ సీనియర్ నాయకులు కెవిపి రామచంద్రరావు,కనుమూరి బాపిరాజు,మస్తాన్‌వళి, రఘువీరారెడ్డి, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ,అధిక సంఖ్యంలో పాల్గొన్నారు.


## షర్మిల రాకతో రాజకీయాల్లో మరింత మార్పులు



మాచర్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్తః షర్మిల రాకతో రాష్ట్ర రాజకీయాల్లో మరింత మార్పులు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని పాతూరుకు చెందిన పలు వైసీపీ కుటుంబాలు బుధవారం ఆ పార్టీని వీడి పుట్టా వెంకటేశ్వర్లు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై పూర్తి నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జీవీ సత్యనారాయణ, షేక్ బాబు, కొమ్ము కోటేశ్వరరావు, వంగపాటి నాగరాజు, షేక్ సుభాని, నాసర్‌వలి, దిబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాలపై దాడులుః బ్రహ్మారెడ్డి

మాచర్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్తః వైసీపీ పాలనలో బడుగు, బలహీన వర్గాలపై దాడులు నిత్యకృత్యంగా మారాయని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మండలంలోని విజయపురిసౌత్‌లో మత్స్యకారుడు దుర్గారావు కుటుంబాన్ని బుధవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ దుర్గారావు కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందన్నారు. దుర్గారావు ముగ్గురు పిల్లల బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు



చెప్పారు. రూ. 3 లక్షల ఆర్థికసాయం అందించారు. పోలీసుల దాష్టికానికి దుర్గారావు మృతిచెందితే దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించారని, దీనిపై ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని చెప్పారు. టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం రాగానే దుర్గారావు భార్యకు ఉపాధికి కల్పిస్తామన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి టీడీపీ కృషి చేసిందని గుర్తు చేశారు. ఎటువంటి నిబంధనలు లేకుండా చేపలను విక్రయించుకునేలా వీలు కల్పించామన్నారు. వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి, మున్నా రాంబాబు, సాతులూరి కుమార్, పంగులూరి అంజయ్య, బొల్లా చౌదరి, వజ్రం నాయక్, రెడ్యా నాయక్, నేరేటి వీరాస్వామి యాదవ్, దేవుడు, అప్పలరాజు, వెంకటేశ్వర్లు, నూకరాజు, రాహూల్ తదితరులు పాల్గొన్నారు.

## చేబ్రోలు తహాశీల్దార్‌గా రమాదేవి



పొన్నూరు, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త: చేబ్రోలు తహాశీల్దార్‌గా ఈ.రమాదేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీల్లో భాగంగా నెల్లూరు జిల్లా కొడవలూరు తహాశీల్దార్‌గా పనిచేస్తూ ఇక్కడకు వచ్చారు. ఇక్కడ తహాశీల్దార్‌గా పనిచేసిన కోటంరాజు వెంకట గోపాలకృష్ణ తిరుపతి జిల్లాకు బదిలీ అయ్యారు.

## రూ.లక్ష విరాళం

పొన్నూరు, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త: మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలోని అమ్మ సేవా నిలయం భవన నిర్మాణానికి రెడ్డి మాధవరావు-తులసీదేవి దంపతలు వారి తల్లిదండ్రులు, అత్తమామల



జ్ఞాపకార్థం రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. అమ్మసేవా నిలయం చేస్తున్న సేవలను గుర్తించి ఈ విరాళాన్ని అందజేస్తున్నట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ వాకర్స్‌క్లబ్ అధ్యక్షుడు సిఎస్ఆర్కే శర్మ, నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారులకు దోచి పెడుతున్న ప్రజా సంపద

కొల్లిపర,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజల సంపదను పెట్టుబడిదారులకు...కార్పోరేటర్లకు దోచిపెడుతుందని ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపరలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.మండల కార్యదర్శి కోటా



చంద్రశేఖర్ అద్యక్షతన జరిగిన సమావేశంలో శివసాంబిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుచరిస్తున్న రైతు,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16 వ తేదీన దేశవ్యాప్తంగా నిరసన ఉద్యమానికి మద్దతుగా జరిగే గ్రామీణ బంద్‌లో కార్మికులు..రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చివేసిందన్నారు.సమావేశంలో సీఐటీయూ నాయకులు కె.భవాని,టి.దీప్తి,మల్లో రమేష్,జిలుగు ముక్కంటి,ములకా శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్‌బెండాజోల్ బిళ్ళ వేయించాలి

కొల్లిపర,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ఈ నెల 9 వ తేదీ నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్‌బెండాజోల్ బిళ్ళ వేయాంచాలని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులకు నులిపురుగు నివారణకు



ఆల్‌బెండాజోల్ బిళ్ళలను డాక్టర్ లక్ష్మీసుధ,ప్రజా ప్రతినిధులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపిపి పద్మావతి మాట్లాడుతూ నులిపురుగు జీర్ణవ్యవస్థలో ఉండటం వలన పిల్లల ఎదుగుదల తగ్గటంలో పాటు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. సమావేశంలో ఎంపీడీఓ విష్ణుప్రసాద్,ఎంఈఓలు సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార సంరక్షణపై అవగాహన

కారంపూడి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ఆహార సంరక్షణపై నైపుణ్యం కలిగి ఉండటం ప్రతి ఒక్క విద్యార్థికి అవసరమని కారంపూడి మండలంలోని బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.అనంతశివ అన్నారు. నైపుణ్యం కలిగిన ఫుడ్ ప్రాసెసింగ్ ట్రేడ్‌పై అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల విద్యార్థులకు పట్టణంలోని దుర్గా స్వీట్స్, బేకరీనందు కేకు తయారీ, ఇతర




స్వీట్ పదార్థాల తయారీలపై అవగాహన కల్పించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మంచి నైపుణ్యాలు పెంపొందుతాయి. అలాగే భవిష్యత్తులో మంచి అవకాశాలు కల్పించవచ్చని టైం సెంటర్ ఫర్ లెర్నింగ్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఒకేషనల్ ట్రైనర్ జి.శ్రీనుబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దారు జయవర్ధన్ బాధ్యతల స్వీకారం

కారంపూడి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రకాశం జిల్లా కనిగిరి తహాశీల్దారు కార్యాలయంలో విధులు నిర్వహించి బదిలీపై కారంపూడి తహాశీల్దారుగా జయవర్ధన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కార్యాలయంలో సిబ్బంది, వీఆర్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని విషయాలను తెలుసు కున్నారు. విధులకు సహకరించాలని వీఆర్వోలకు సూచించారు. బాధ్యతలు స్వీకరించిన తహాశీల్దారు జయవర్ధన్‌ను వైకాపా నేతలు



మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యమ్రంలో వైకాపా ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొమ్ము చంద్రశేఖర్, కాలె రాంబాబు, కిల్లు కాశి, కోట్ల నాగభూషణం, రవి, మామిడి దాసు తదితరులు ఉన్నారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెడతానని, సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా బీఎల్ఓ, వీఆర్వోలకు ప్రత్యేక సూచనలు ఇవ్వనున్నట్లు

## మండల పరిషత్ అధ్యక్షుల కలయిక

## కలిసి పనిచేద్దాం.. అభివృద్ధి సాధిద్దాం

కారంపూడి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: కలిసి పనిచేద్దాం.. అభివృద్ధి సాధిద్దామని మండల పరిషత్ అధ్యక్షులు బొమ్మిన సావిత్రి అల్లయ్య, మాజీ ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డిలు అన్నారు. ఎంపీపీగా ఎన్నికైన సావిత్రి అల్లయ్యను శారదా శ్రీనివాసరెడ్డి తన ఛాంబర్‌లో మర్యాద పూర్వ కంగా కలిసి సన్మానించారు. ఎన్నికల సమ యంలో అందుబాటులో లేని కారణంగా ఆత్మీయులు కలిశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే



పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైకాపా రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిల సహకారంతో గ్రామాల అభవృద్ధి, రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతం చేసేందుకు కలిసి పనిచేద్దామని ఇరువురు నిర్ణయించుకున్నారు. తనపై నమ్మకంతో ఎంపీపీ పదవి కట్టబెట్టిన ఎమ్మెల్యే పీఆర్కేకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అల్లు వెంకటేశ్వరరెడ్డి, ఆతుకూరి సురేష్, వీరారెడ్డి, వెంకట్, నరేంద్ర, చోట కరీం, అంతరగడ్డ ఏసోబు, మాచర్ల ప్రకాశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెటూరు వాతావరణం.. ప్లస్ సందేశం

సంక్రాంతికి విక్టరీ వెంకటేష్ 'సైంధవ్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. వచ్చే ఏడాది కూడా సంక్రాంతికి ప్రేక్షకులను పలకరించనున్నారు. ఇప్పటికే అనిల్ రావిపూడి దర్శకత్వంలో సినిమాకు ఆయన ఓకే చెపఅ్పరు. దిల్‌రాజు బ్యానర్‌లో నిర్మాణం జరగనున్నన ఈ సినిమా 2025 సంక్రాంతికి విడుదల కానుందని అధికారిక ప్రకటన వచ్చింది. కాగా వెంకీ, రావిపూడి కాంబినేషన్ లో ఈ మూవీ పల్లెటూరు వాతావ రణం నేపథ్యంలో సాగే అందమైన కథా చిత్రం అంటూ టాక్ వచ్చింది.. ఈ సిని మాపై మరో




ఆసక్తికర సమాచారం తెలిసిం ది.. చక్కటి మెసేజ్‌ను కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఇవ్వబోతు న్నారని తెలిసింది. పల్లెటూరు ను వదిలి, తల్లిదండ్రు లను వదిలి టౌన్‌కు వచ్చి , పుట్టి పెరిగిన నగ్రామాన్ని మరిచి పోవద్దు అనే మంచి మెసేజ్ తో రూపొందించనున్నారని సమాచారం.. త్వరలో షూటింగ్ ప్రారంభానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

# 'ఆర్ఆర్ఆర్'పై జేమ్స్‌కామెరూన్ ప్రశంస

ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన ఆర్ఆర్ఆర్ ఆస్కార్, గోల్డెన్ గ్లోబ్స్ వంటి ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్న విషయం విదితమే.. ఇది ప్రపంచ వ్యాప్తంగా గొప్ప ప్రజాదరణ పొందిన భారతీయతెలుగు చిత్రంగా నిలిచింది.. ఈసినిమాపై పలువురు హాలీవుడ్ ప్రముఖులు ప్రశంసలు కురిపించారు.గత ఏడాది గ్లోబ్ అవార్డ్సు ఈవెంట్ లో హాలీవుడ్ దర్శకుడు అవతార్ ఫేం జేమ్స్ కామెరూన్.. ఎస్ఎస్ రాజమౌళి ..వీరిద్దరికీ





గొప్ప గౌరవం దక్కింది.. వారి సినిమాలు ప్రతిష్టాత్మక అవార్డులను కొల్లగొట్లాయి.. ఆ సమయంలో కామెరూన్ ఆర్ఆర్ఆర్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఇపుడు మరోసారి అలాంటి సందర్భమిది. గత రాత్రి జరిగిన 51వ పాటర్న్ అవార్డుల వేడుకల్లో కామెరూన్ రాజమౌళిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆర్ఆర్ఆర్ గురించి యాంకర్ ప్రశ్నించగా, దిగ్గజ దర్శకుడు కామెరూన్ స్పందన ఇలా ఉంద.. 'ఆర్ఆర్ఆర్‌ను కళ్లు చెదిరేలా తీవారు. నేను ఆ సమయంలో రాజమౌళితో ఎంతో నిజాయితీగా మాట్లాడాను.. ఈచిత్రం అద్భుతమైనదని నేను అనుకున్నాను. భారతీయ సినిమా ప్రపంచ వేదికపైకి రావటం చాలా గొప్పగా ఉంది' అంటూ వ్యాఖ్యానించారు.

# ఫుల్ రొమాంటిక్ మోడ్‌లో.. సాంగ్

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్, మాజీ మిస్ వరల్డ్ మానుషిచిల్లర్ జోడీగా నటించిన తాజా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్స్‌నేపథ్యంలో ఈమూవీని డైరెక్టర్ శక్తిప్రతాప్‌సింగ్ తెరకెక్కిస్తున్నారు. వైమానిక దాడులు, దేశభక్తి కలబోతగా ఒకేసారి తెలుగు, హిందీ భాషల్లో సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో మాజీ మిస్ వరల్డ్ మానుషి చిల్లర్ బాలివుడ్‌కు హీరోయిన్‌గా పరిచయంకాబోతోంది. ఇప్పటికే ఈచిత్రం నుంచి వచ్చిన పోస్టర్లు, టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.. రీసెంట్‌గా రిలీజ్ చేసిన 'వందేమాతరం..' అనే పాట ఆడియెన్స్ నుంచి స్పందన రాబట్టుకుంది.. అంతేకాకుండా సినిమాపై ఆసక్తి పెంచేసింది..



తాజాగా యూనిట్ ఈచిత్రంనుంచి సెకండ్ సింగిల్ గురించి చెప్పే ప్రయత్నం చేశారు. ఆపరేషన్ వాలెంటైన్ మవీ నుంచి సెకండ్ సింగిల్‌ను విడుదల చేశారు. గగనాల తేలాను.. నీ ప్రేమలోనా.. అంటూ సాగే ఈ పాట ఫుల్ రొమాంటిక్ మోడ్‌లో సాగింది.. మిక్కీ జె.మేయర్ సంగీతం అందించారు.. రామజోగయ్యశాస్త్రి రచించారు. ఆర్మాన్ మాలిక్ ఆలపించారు.. హీరో,హీరోయిన్లు వరుణ్‌తేజ్, మానుషి చిల్లర్ మధ్య రొమాంటిక్‌గా చిత్రీకరించిన ఈ పాట ఆడియెన్స్‌ను ఆద్యంతం ఆకట్టుకుంటోంది. ఈచిత్రాన్ని మార్చి 1న రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు. వరుణ్‌తేజ్ అభిమానులు ఎంతగానో ఈచిత్రం రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నారు.

# సోలో క్యారెక్టర్‌తో తొలి హ్యాకింగ్ మూవీ

ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లో 'హలో బేబీ' ఉత్తమ చిత్రంగా అవార్డు దక్కించుకుంది. నిర్మాత కాండ్రేగుల ఆదినారాయణ, ఏడు పూర్వచిత్రాలతో, ఇటీవల ఈ అవార్డు గెలుచుకున్నచిత్రాన్ని రూపొందించారు. ప్రముఖ నటి నందిత శ్వేత సమర్పించారు. హలో బేబీ పేరుతో రూపొందిన ఈ చిత్రానికి ఎస్‌కెఎంఎల్ మోషన్ పిక్చర్స్ కథాంశం అందించింది.. రామ్‌గోపాల్ రత్నం దర్శకత్వం వహించారు.. కావ్య కీర్తి పోషించిన సోలో క్యారెక్టర్‌తో మొదటి హ్యాకింగ్ చిత్రంగా నిలిచింది.. తెలుగు రాష్ట్రాల్లో 200కిపైగా థియేటర్లలో విడుదల చేసేందుకు ప్లాన్ చేసిన మేకర్స్ హిందీలో రీమేక్ చేయాలని భావిస్తున్నారు. ఈసినిమా విజయవంతంగా షూటింగ్‌పూర్తిచేసుకుని సెన్సార్ నుంచి యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఇకాగా ఇండస్ట్రీలో తొలి హ్యాకింగ్ చిత్రంగా సెన్సార్ ప్రశంసలు అందుకుంది.





# రిలీజ్‌లో తేడా లేదు...

పాన్ఇండియా స్టార్ ప్రభాస్ స్టామినా గురించి తెలిసిందే.. ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు లక్షలాది మంది అభిమానులున్నారు. ఇటీవలే సలార్ సినిమాతో ఆయన ప్రేక్షకులను పలకరించారు.. ఈచిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ సాధిం చింది..బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లు రాబట్టుకుంది.. ఇప్పటి వరకు ప్రభాస్ నుంచి వచ్చిన చిత్రాలు ఒకెత్తైతే... త్వరలో రాబోతున్నన కల్కి 2898 ఏడీ మరో ఎత్తు అని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో కంప్లీట్ ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ కథతో రాబోతున్నారు. అందుకే ఈసినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై అశ్వనీదత్ గ్రాండ్ లెవల్‌లో నిర్మిస్తున్న ఈమూవీలో దీపికా పడుకొనే, దిశాపటానీ, అమితాబ్ బచ్చన్,కమల్‌హాసన్ తదితరులు నటిస్తున్నారు. ప్రస్తుతం ఈసినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈమూవీ మే 9న గ్రాండ్‌గా ప్రపంచ వ్యాప్తగా రిలీజ్ చేయనున్నట్టు ఇటీవల కల్కి మేకర్స్ తెలిపారు.ఇదిలా ఉండగా, ఆ డేట్‌కు కల్కి రిలీజ్ అయ్యే అవకాశం లేదన్న టాక్ విన్పిస్తోంది. విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, విడుదల వాయిదా పడుతుందని టాక్ నడుస్తోంది. అయితే ఈమూవీ పక్కాగా మే 9న రిలీజ్ అవుతున్నట్టు మేకర్స్ చెబుతున్నారు. రిలీజ్‌డేట్ లో ఎలాంటి మార్పులేదని స్పష్టంచేసింది. కాగా కల్కి పస్ట్ గ్లింప్స్ రిలీజ్ తర్వాత ఒక్కసారిగా ప్రపంచం మొత్తం దృష్టి ఈసినిమాపై పడిందనే చెప్పాలి. ఈమూవీ గురించి ఇప్పటి నుంచే చర్చలు సినీ ప్రియుల్లో మొదలయ్యాయి.. అభిమానులు ఈచిత్రంకోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

# హిట్ కాంబోలో 'బస్తర్'





ప్రముఖ హీరోయిన్ ఆదాశర్మ కీలకపాత్రలో నటించిన చిత్రం కేరళ స్టోరీ ఎంతటి ఘనవిజయం సొంతం చేసుకుందోతెలిసిందే.. గత ఏడాది విడుదలైన ఈచిత్రం ఒక మతానికి వ్యతిరేకంగా ఉందనే విమర్శలు వచ్చిన విషయం విదితమే. కాగా ఈచిత్రానికి ఎంతటి వివాదం చెలరేగిందో, ఎంతగా విమర్శలు వచ్చాయో అంతకు పదిరెట్లు వసూళ్లు సినిమాకు లభించాయనే సంగతి తెలిసిందే.. ది కేరళ స్టోరీ సినిమా ఘన విజయం నేపథ్యంలో మరోసారి ఆదాశర్మ, సుదీప్తో సోన్ కాంబి నేషన్‌లో మరో మూవీ రాబోతోందఇ.. ఈ హిట్ కాంబోలో రూపొందుతున్న బస్తర్. ది నక్సల్ స్టోరీ' టీజర్‌ను తాజాగా విడుదల చేశారు. నక్సలైట్లతో జరిగినపోరాటంలో కన్ను మూసిన జవాన్‌ల గురించి ఆదాశర్మ చెప్పే డైలాగులతో బస్తర్ టీజర్ స్టార్ట్ అయ్యిది. టీజర్‌నుచూస్తూ ఉంటే కచ్చితంగా మరో సంచలనం రాబోతోందని తెలుస్తోంది. కాగా ఈచిత్రంలో కొన్ని సున్నితమైన అంశాలను కూడ టచ్‌చేస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ తెలిపారు. పాన్ఇండియా రేంజ్‌లో అన్ని భాషల్లో కూడ ఈసినిమాను విడుదల చేయబోతున్నారు. మార్చి 15న రిలీజ్‌కు సన్నాహాలు ప్రారంభించారు.



# 'జాక్' టైటిల్ ఫిక్స్

ప్రముఖ దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రం తర్వాత గ్యాస్ తీసుకుని తన తదుపరి చిత్రాన్ని స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డతో చేయబోతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్రం ఎల్ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. ఈచిత్రం టైటిల్‌ను బుధవారం ప్రకటించారు. 'జాక్' అనే టైటిల్‌ను ఫిక్స్‌చేశార. కొంచెం క్రాక్ అనేది ఉపశీర్షికగా పెట్టారు. సిద్ధు జొన్నలగడ్డ పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ చేసిన ఈ అప్‌డేట్ ఆడియెన్స్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈచిత్రంలో సిద్ధు సరసన హీరోయిన్‌గా బేబీ మూవీ ఫేం వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటిస్తోంది.. బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఎలా ఉండబోతోంది అనే దానిపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.. ఈసినిమాకు సంబందించి మరిన్ని వివరాలనుమేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.

# తెలుగు సినిమా పుట్టిన రోజు వేడుక

నేస్తం ఫౌండేషన్, తెలుగు సినిమా వేదిక ఆధ్వర్యం లో తెలుగు సినిమా పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ మాజీ మంత్రి, సినీనటుడు బాబూమోహన్, సీనియర్ నిర్మాత, ఆంధ్ర్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు ఏఎం రత్నం, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు కెఎల్ దామోదర ప్రసాద్, డిజిక్వెస్ట్ అధినేత బసిరెడ్డి, తెలం గాణ ఛాంబర్ కార్యదర్శి అనుపమ్ రెడ్డి, తెలుగు ఫిల్మ్



ఛాంబర్ ఇసి మెంబర్ నాగులపల్లి పద్మిని తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి వేడుక జరగటం తెలుగు చిత్ర పరిశ్రమకే గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన జెవి మోహన్‌గౌడ్, విజయవర్మలకు అభినందనలు తెలుపుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ నటి కవిత, క్యారెక్టర్ ఆర్టిస్టు శివపార్వతి, హాస్యనటుడు చిట్టిబాబు, నిర్మాత కైకాల నాగేశ్వరరావు,దర్శకులు లక్ష్మ మరేఖ గోపాలకృష్ణ, సీనియర్ పాత్రికేయుడు జగన్, నటుడు రవీంద్ర, గోపాల, డిస్ట్రిబ్యూటర్ పేపర్‌సత్యనారాయణ, 24 క్రాఫ్ట్సు సీనియర్ టెక్నీషియన్లను అతిథులు సత్కరించారు.

## న్యూ ఫొటో లుక్: దిశాపటానీ



# మిస్టర్ ఎక్స్.. వర్కౌట్ వీడియో వైలర్


తమిళ హీరో ఆర్య తన సిసినిమాలతో బాక్సాఫీసు వద్ద చాలా సందడి చేస్తున్నారు.. గత ఏడాది రెండు చిత్రాలతో ప్రేక్షకుల ముందకు వచ్చారు.. ఈ ఏడాది ఆరంభంలోనే సంక్రాంతి కానుకగా వచ్చిన హీరో వెంకటేష్ 'సైంధవ్'లో కూడా ఆయన నటించారు. తాజాగా మిస్టర్ ఎక్స్ అనే సినిమాకు రెడీ అవుతున్నారు. మను ఆనంద్ దర్శకత్వంలో రూపొందుతోంది.. ఈసినిమా కోసం ఆర్య సిక్స్ ప్యాక్ బాడీతో రెడీ అయ్యారు. తాజాగా వీడియోను షేర్ చేసి, అందరినీ సర్ప్రైజ్ చేశారు.. షాకింగ్‌ఫిజిక్ ట్రాన్స్‌పర్మేషన్‌తో



ఆయన కన్పించారు.. సిక్స్ ప్యాక్ బాడీతో పాటు కండలు పెంచి అబ్బురపరిచారు.. మిస్టర్ ఎక్స్ సినిమాకోసం ఆర్య ఈ రకమైన లుక్‌తో రెడీ అవుతున్నారు. సోషల్‌మీడియాతో ఈ వీడియో వైరల్ అవుతోంది.. కాగా మిస్టర్ ఎక్స్‌మూవీలో సీనియర్ హీరో శరత్ కుమార్‌తోపాటు మంజువారియర్ కీలకపాత్రల్లో కన్పించను న్నారు.. ఇక హీరోయిన్‌గా అనఘ నటిస్తోంది.

# ఓటిటిలోకి రాబోతున్న హిట్‌మూవీ..

'ది కేరళ స్టోరీ' గత ఏడాది వెండితెరపై ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్‌హిట్ అందుకోవటమే కాకుండా ఒకింత వివాదాస్పదమైన సంగతి తెలిసిందే.. ఇపుడు ఈచిత్రం ఓటిటి రిలీజ్ కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.. కొన్ని కారణాల వల్ల ఇప్పటివరకు ఓటిటి స్ట్రీమింగ్ అవ్వని ది కేరళ స్టరీ ఎట్టకేలకు జీ5 ద్వారా ప్రేక్షకుల



ముందుకు రాబోతోంది. థియేట్రికల్ రిలీజ్ తర్వాత ఈమధ్య కాలంలో మూడు నాలుగు వారాల్లోనే ఓటిటిల్లో పెద్ద హీరోల సినిమాలు వస్తున్నాయి..కానీ కేరళ స్టోరీ మాత్రం ఓటిటి స్ట్రీమింగ్ అవ్వకపోవటం వెనుక కారణం ఏంటోఅనే చర్చ సాగింది. ఇదిలా ఉంటే,, జీ5లో వచ్చే వారంలోనే ఈసినిమా స్ట్రీమిక్ కానుంది. ఈ చిత్రం ఆదాశర్మ ముఖ్యపాత్రలో నటించింది..

# కాంగ్రెస్‌కు 40 సీట్లయినా రావాలని కోరుతున్నా



## రాజ్యసభలో ఛలోక్తులు విసిరిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి7:** కాంగ్రెస్ పార్టీ అవాస్తవ కథనాలను సృష్టిస్తోందని చర్చలో భాగంగా ప్రధాని బుధవారం రాజ్యసభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా హస్తం పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌వి కాలం చెల్లిన సిద్ధాంతాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై కొందరు అభిప్రాయాలు చెప్పారు. మరి కొందరు విమర్శించారు. గతంలో నా ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకుంటున్నాయి. వారు నామాటలు వినేందుకు సిద్ధంగా లేరని తెలుసు. విపక్షాల దుస్థితికి కాంగ్రెస్సే జవాబుదారీ. ఆ పార్టీవన్నీ పనికిరాని ఆలోచనలు. ఉత్తరం, దక్షిణం పేరుతో దేశాన్ని విడదీయాలని చూస్తున్నారు. మనదేశ భూగాల్లో చాలా వరకు కాంగ్రెస్ శత్రువుకు అప్పగించింది. మన సైన్యం ఆధునికీకరణను నిలిపివేసింది. అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టింది. అలాంటి కాంగ్రెస్ జాతీయ భద్రత గురించి పాటాలు చెబుతోంది' అనిప్రధాని మండిపడ్డారు. కాంగ్రెస్‌లో వారి నాయకులు, విధానాలకే ఎలాంటి గ్యారంటీ లేదు. అలాంటి వారు మోడీ గ్యారంటీలను ప్రశ్నిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, వెనబడిన వర్గాల వారికి కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసింది. మాజీ ప్రధాని నెహ్రూను వారు గుడ్డిగా అనుసరిస్తున్నారు. రిజర్వేషన్లను ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మా హయాంలో ఎస్సీ,ఎస్టీలకు అన్ని పదవుల్లోనా విశేష ప్రాధాన్యం ఇచ్చాం.తొలిసారి ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతి చేసింది ఎన్డీయే ప్రభుత్వం. కాంగ్రెస్ పాలకులు వారి కుటుంబీకులకు మత్రమే అత్యున్నత పురస్కారాలను అందించారు.1990లో కేంద్రంలోమా మద్దతులో ఉన్న ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను 'భారతరత్న'తో సత్కరించింది అని మోడీ గుర్తు చేశారు. ఇటీవల పశ్చిమబెంగాల్ నుంచి కాంగ్రెస్‌కు ఓ సవాల్ ఎదురైంది.హస్తం పార్టీ 40స్థానాలు కూడా సాధించలేదని అన్నారు. కనీసం 40సీట్లైనా గెలవాలను నేను కోరుకుంటున్నా' అని ప్రధాని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాజ్యాసభలో ఇటీవల ఖర్గే చేసిన ప్రసంగాన్ని కూడా ప్రస్తావించారు. 'వచ్చే ఎన్నికల్లో మీకు 400 సీట్ల మెజార్టీ వస్తుందని ఖర్గే అంచనా వేశారు. అది మాకు ఆశీర్వాదంగా భావిస్తున్నా. కచ్చితంగా ఆయన అంచనా నిజమవుతుంది. ఆరోజు సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఆయనకు అంత స్వేచ్ఛ ఎలా లభించిందని ఆశ్చర్యపోయా. బహుశా ఆ రోజు వారి స్పెషల్ కమాండర్ల ఇద్దరు ఆ రోజు సభకు రాలేదేమో' అని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని విమర్శల వర్షం కురిపించారు. 'కాంగ్రెస్ పార్టీ పదే పదే ఒకే ఉత్పత్తిని ఆవిష్కరించాలని ప్రయత్నిస్తోంది. అందుకే వారి దుకాణం మూతబడుతోంది. వారు తమ యువరాజును స్టార్‌ప్‌గా తీసుకురావాలని భావిస్తున్నారు. కానీ ఆయన కనీసం దేన్నీ స్టార్ట్‌చేయడ్డు అని ఎద్దేవా చేశారు.



# పెళ్లి రోజున జైల్లో సోరెన్

## తానొక వీరుడి భార్యనంటూ సతీమణి ట్వీట్

**రాంచీ, ఫిబ్రవరి 7:** భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టు అయిన ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రస్తుతం జైల్లో ఉన్న విషయం విదితమే. బుధవారం తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆయన సతీమణి కల్పనా సోరెన్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'ఝార్ఖండ్‌ను కాపాడేందుకు హేమంత్ సోరెన్ పోరాడుతున్నారు. కొందరు చేస్తున్న కుట్ర తల వంచలేదు. ఓటమిని అంగీకరించలేదు. బుధవారం మా 18వ వివాహ వార్షికోత్సవం. కానీ ప్రస్తుతం తన కుటుంబంతో లేరు. అయినా నేనేమీ బాధపడట్లేదు. ఎందుకంటే నేనొక వీరుడి భార్యను. ఆయనలా క్లిష్ట పరిస్థితుల్లోనూ ధైర్యం కూడగట్టుకుని సంతోషంగా ఉంటా. చిరునవ్వు చెదరనివ్వకుండా ఆయనకు అండగా ఉంటాను. హేమంత్ త్వరలో ఇంటికి తిరిగి వస్తారని నమ్ముతున్నా' అంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. గతంలో తాము దిగిన ఓ ఫోటోను షేర్ చేశారు. మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న హేమంత్ సోరెన్ సిఎం పదవికి రాజీనామా చేసిన విషయం విదితమే. గంటల పాటు ప్రశ్నించిన అనంతరం ఇడి అరెస్టు చేసింది. రాజకీయ సంక్షోభం నెలకొన్న ఝార్ఖండ్‌లో జెఎంఎం సీనియర్ నేత చంపయా సోరెన్ ముఖ్యమంత్రిగా పీఠమెక్కారు.



# పాక్‌లో పేలుళ్లు

## 26 మంది మృతి


**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 7:** నైరుతి పాకిస్థాన్‌లో బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో రెండు బాంబుల పేలుళ్ల బుధవారం చోటుచేసుకున్నాయి. ఈ పేలుళ్లలో 26 మంది మృతిచెందినట్లు ప్రభుత్వ ప్రతినిధి జన్ అచక్జాయ్ తెలిపారు. ఈ ఘటనలో సుమారు 24 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు.క్షతగాత్రులను స్థానిక అస్పత్రికి తరలించారు.వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఇక దేశంలో సార్వత్రిక ఎన్నికలు పోలింగ్ రేపు జరగనున్న ఈ పేలుళ్ల స్వతంత్ర అభ్యర్థి ఎన్నికల కార్యాలయం వద్ద జరగటం గమనార్హం. మరోవైపు ఈ బాంబుదాడులకు ఎవరు బాధ్యత వహిస్తూ ప్రకటన వెల్లడించలేదు.

# 'గేట్‌వే ఆఫ్ ఇండియా' సమీపంలో పడవ కలకలం



**ముంబై, ఫిబ్రవరి 7:** ముంబైలోని గేట్‌వే ఆఫ్ ఇండియా సమీపంలోని అరేబియా సముద్రంలో అనుమానాస్పద పడవ కలకలం సృష్టించింది. కువైట్ నుంచి ముంబైకి చేరుకున్న ఈ పడవను మంగళవారం సాయంత్రం సముద్ర గస్తీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉన్న ముగ్గురిని కస్టడీలోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే ఈ పడవలో ఎలాంటి ఆయుధాలు, అనుమానాస్పద పదార్థాలు లభించలేదు. ముగ్గురిని తమిళనాడులోని కన్యాకుమారికి చెందిన ఆంటోనీ, నిడిసో, డిటో, విజయ్ ఆంటోనీగా గుర్తించరు. మత్స్యకారులైన వీరు కువైట్‌లోని ఓ ఫిషింగ్ కంపెనీలో పనిచేస్తున్నట్లు విచారణలో తేలింది. యజమాని పని చేయించుకుని సరిగా జీతం చెల్లించకపోగా, చిత్రహింసలకు గురిచేసేవాడని ఆరోపించారు. తమ పాస్‌పోర్టులను ఇవ్వకపోవడంతో తప్పించుకునేందుకు యజమాని పడవను దొంగిలించినట్లు అంగీకరించారు. 12 రోజుల పాటు ప్రయాణించామని, రేషన్ ఖాళీ కావడంతో నాలుగు రోజులుగా ఆకలితో ఉన్నామని తెలిపారు. గస్తీని దాటుకుని కువైట్ పడవ ముంబై తీరానికి ఎలా వచ్చిందన్న దానిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటన సముద్ర భద్రతపై ఆందోళన కలిగిస్తోంది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. 2008లో కొందరు పాక్ ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా ముంబైలోకి ప్రవేశించి మారణహోమానికి పాల్పడిన విషయం విదితమే.

# ఆస్ట్రేలియా పార్లమెంటులో భగవద్గీతపై ప్రమాణం




## చరిత్ర సృష్టించిన సెనెటర్

**కాన్‌బరీ,ఫిబ్రవరి 7:** బ్రిటన్ పార్లమెంట్‌లో ప్రధాని రిషి సునాక్ భగవద్గీతపై ప్రమాణం చేయడం భారతీయులకు ఎంతో గర్వంగా అనిపించింది. వలసపాలనతో మనదేశాన్ని పాలించిన ఆంగ్లేయుల దేశంలో మన భారత సంతతి వ్యక్తి రిషిసునాక్ ప్రధాని కావడం, మన హిందుమత గ్రంథం భగవద్గీతపై ప్రమాణం చేయడం ప్రతి భారతీయునికి భావోద్వేగానికి గురిచేసింది. అలా అందరి దృష్టిని ఆకర్షించాడు రిషి సునాక్ .మళ్లీ అదే తరహాలో ఆస్ట్రేలియా పార్లమెంటులో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమయ్యింది. అంతే కాకుండా ఆస్ట్రేలియన్ పార్లమెంట్ చరిత్రలో తొలిసారి ఓ చారిత్రక ఘట్టానికి వేదికయ్యింది. భారత సంతతికి చెందిన బారిస్టర్ వరుణ్ ఘోష్ ఆస్ట్రేలియా పార్లమెంటు సాక్షిగా భగవద్గీతపై ప్రమాణం చేశారు.ఆస్ట్రేలియన్ పార్లమెంట్ చరిత్రలో సాధించిన తొలిసభ్యుడిగా చరిత్ర సృష్టించారు. హిందువుల పవిత్ర గ్రంథం భగవద్గీత. ఇప్పటికీ మన కోర్టులో దీనిపై ప్రమాణం చేస్తారు. మన చట్టసభల్లో భగవంతుని సాక్షిగా,మనస్సాక్షిగా మన ప్రజా ప్రతినిధులు ప్రమాణం చేస్తారు. కానీ, ఆస్ట్రేలియన్ పార్లమెంట్‌లో మన పవిత్ర గ్రంథంపై భారతీయ సంతతికి చెందిన సెనేటర్ ప్రమాణం చేసి తొలి ఆస్ట్రేలియన్ సెనేటర్‌గా చరిత్ర సృష్టించారు.

# గాడిద, బండి, వంకాయ్, వాష్ బేసిన్..

## పాక్ ఎన్నికల్లో విచిత్ర గుర్తులు!



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 7:** పాక్ ఎన్నికలను ప్రపంచమంతా ఆసక్తికరంగా చూస్తోంది. ఈ ఎన్నికల్లో మూడుసార్లు ప్రధానిగా పనిచేసిన నవాజ్ షరీఫ్ తిరిగి ప్రధాని రేసులో ముందున్నారు. షాబాజ్ ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా పనిచేసిన బిలావల్ భుట్టో కూడా ప్రధాని పదవికి పోటీపడుతున్నారు. కాగా ఎన్నికల కోసం కమిషన్ జారీచేసిన విచిత్రమైన ఎన్నికలగుర్తులుఏవో ఇప్పుడు తెలుసు కుందాం. మొబైల్ ఫోన్ ఛార్జర్, సిమ్‌కార్డ్, గాడిద బండి, వంకాయ్, బూట్లు, బాటిల్, వాష్ బేసిన్, నెయిల్ కట్టర్, స్క్రూ, స్పూన్, తవా, షటిల్ కాక్ ఇవన్నీ ఎన్నికల సంఘం అభ్యర్థులకు కేటాయించిన గుర్తులే. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారు అమీర్ మొఘల్ వంకాయ్ ఎన్నికల గుర్తును పొందారు. ఎన్నికల సంఘం ఉద్దేశపూర్వకంగా తమకు అవమానకరమైన, విచిత్రమైన ఎన్నికల గుర్తులను కేటాయించిందని పలువురు అభ్యర్థులు ఆరోపించారు.
పాకిస్థాన్‌లో ఓటింగ్ కోసం 26 కోట్ల బ్యాలెట్ పేపర్లను ప్రింట్ చేశారు. పాక్‌లోని మొత్తం 22 కోట్ల జనాభాలో 12.69 కోట్లమంది ఓటర్లు నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకోనున్నారు.నవాజ్ షరీఫ్, బిలావల్ భుట్టో, ఇమ్రాన్ ఖాన్ ఈముగ్గురూ పాక్ రాజకీ యాల్లో కీలక పాత్ర పోషించారు. వీరికి చెందిన పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్, పాకిస్థాన్- తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్, పాకిస్థాన్ పార్టీ పీపుల్స్ పార్టీ అభ్యర్థుల మధ్యే గట్టి పోటీ ఉండనుంది.

# యూసిసిపై ఎంఐఎం చీఫ్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ఉత్తరాఖండ్ ప్రభుత్వం తాజాగా అక్కడి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన యూనిఫాం సివిల్‌కోడ్ పూర్తిగా హిందూ కోడ్ అని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఒవైసీ అభివర్ణించారు. ఈ విషయమై బుధవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. హిందువుల కోడ్ అయిన యూసిసిని ముస్లింలతో పాటు ఇతర మతాల వాళ్లకు వర్తింపచేస్తున్నారని ఒవైసీ మండిపడ్డారు. కోడ్‌లో హిందూ అవిభక్త ఫ్యామిలీను ఎందుకు ముట్టుకోలేదని ప్రశ్నించారు. ఇతర మతాలవాళ్ల సంప్రదాయాలను ముస్లింలు ఆచరించాలని చట్టంలో పేర్కొనడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారం తమకు తమ మతాచారాలను ఆచరించే హక్కు ఉందని గుర్తు చేశారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం దివాళా తీసే పరిస్థితుల్లో ఉన్నప్పుడు సిఎం పుష్కర్‌సింగ్ యూసిసి బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి సమస్యను పక్కదారి పట్టించడంపై ఒవైసీ విమర్శలు గుప్పించారు.

# అమెరికాలో మూత పడుతున్న బ్యాంకులు

## ఒక్కనెలలోనే139 బ్యాంకులు క్లోజ్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 7:** అగ్రరాజ్యం అమెరికాలో రికార్డు స్థాయిలో బ్యాంకులు మూత పడుతున్నాయి. అక్కడి బ్యాంకులు గతనెలలో ఒక్క వారంలో 37 బ్యాంచ్‌లను మూసివేయడానికి అనుమతిని కోరాయి. మూసేస్తున్న బ్యాంచ్‌లలో మూడింట రెండువంతుల బ్యాంక్ ఆఫ్ అమెరికా, టీడీబ్యాంక్, కీ బ్యాంక్ శాఖలే ఉన్నాయి. అమెరికాలో బ్రాంచ్‌లను మూసేస్తున్నబ్యాంకుల్లో బ్యాంక్ ఆఫ్ అమెరికా ముందు వరుసలో నిలిచింది. ఇది గత సంవత్సరం దాదాపు 160 శాఖలను మూసేసింది. మొదటి నెలలోనే 30 బ్రాంచ్‌లు మూసేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఈధోరణి ఇంతటితో తగ్గేలా కనిపించడం లేదు. యూఎస్ బ్యాంకుల నియంత్రణ సంస్థ 'ఆఫీస్ ఆఫ్ దకంప్ట్రోలర్ ఆఫ్ ద కరెన్సీ' నుంచి సమాచారం ఆధారంగా జనవరి 21నుంచి 27వ తేదీ వరకు మూతబడిన బ్యాంకు బ్రాంచ్‌ల వివరాలను డైలీ ఈమెయిల్ కథనం పేర్కొంది. అమెరికాలో ఏదైనా బ్యాంక్ బ్రాంచ్‌ను మూసివేయాలనుకున్నా లేదా కొత్తది ఏర్పాటు చేయాలనుకున్నా ఒసీసీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది.యూఎస్ బ్యాంకుల నియంత్రణ సంస్థప్రకారం ..గత జనవరి నెలలో మొత్తం 139 మంది షెడ్యూల్డ్ బ్యాంక్ బ్రాంచ్‌లు శాశ్వతంగామూతపడ్డాయి. 2023లో నెలవారీ సగటు కంటే ఇది అధికం. మరో వారంలో 41 శాఖలు మూసివేస్తామని అమెరికా బ్యాంకులు గత నెలలోనే ప్రకటించాయి.

# కేజ్రీవాల్‌కు కోర్టు సమన్లు

## మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన నోటీసులకు సిఎం స్పందించకపోవడంతో దర్యాప్తు సంస్థ కోర్టును ఆశ్రయించింది. కేజ్రీవాల్ విచారణకు సహకరించడం లేదంటూ రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టులో ఇడి ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం సిఎంకు సమన్లు ఇచ్చింది. ఫిబ్రవరి 17న ఆయన వ్యక్తిగతంగా కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. మరోవైపు, కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు ఇవ్వడంపై ఆప్ స్పందించింది. న్యాయస్థానం జారీ చేసిన ఆర్డర్‌ను అధ్యయనం చేస్తున్నామని, అందుకు తగినవిధంగా చర్యలు తీసుకుంటామని ఆప్ నేత జాస్మిన్ షా తెలిపారు. ఈ కేసులో ఇడి ఇప్పటికే అయిదు సార్లు కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. తొలుత నవంబరు 2న, ఆ తర్వాత డిసెంబరు 21, జనవరి 3, జనవరి 18న, ఫిబ్రవరి 2న తమ ఎదుట విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. కానీ, వివిధ కారణాలు చూపి ఆయన వాటిని తిరస్కరించారు. ఇవి చట్టవిరుద్ధమని, రాజకీయ కుట్రలో భాగంగానే తనను విచారణకు పిలుస్తున్నారని కేంద్రాన్ని దుయ్యబట్టారు.
కాగా, మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే సిబిఐ కేజ్రీవాల్‌ను విచారించింది. గతేడాది ఏప్రిల్‌లో ఆయనను 9 గంటల పాటు ప్రశ్నించారు. ఇప్పుడు ఇడి నమోదు చేసిన కేసులోనూ ఆయనకు సమన్లు అందాయి. ఇక, ఇదే కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా, ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ అరెస్టయి జైల్లో ఉన్నారు.

# ఆ విమానం డోర్‌కు నాలుగు బోల్టులు లేవు



## బాంబు పేల్చిన బోయింగ్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 7:** గాల్లో ఉండగా విమానం డోర్ ప్లగ్ ఊడిపోయి ప్రయాణికులకు ముచ్చెమటలు పట్టించిన అలాస్కా ఎయిర్‌లైన్స్ ఘటనలో కళ్లుబైర్లు కమ్మే నిజాలు బయటకొచ్చాయి. ప్రమాదానికి కారణమైన డోర్‌కు ఏకంగా నాలుగు బోల్టులు లేవని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఒక రిపోర్టుకు సమాధానంగా బోయింగ్ ఈ విషయాన్ని బహిర్గతం చేసింది. జరిగిన దానికి తాము పూర్తిగా బాధ్యత వహిస్తామని పేర్కొంది. ఈ మేరకు బోయింగ్ సిఇఒ డేవ్ చల్హౌన్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'మా ఫ్యాక్టరీ నుంచి బయటకు వచ్చిన విమానాల్లో ఇటువంటి ఘటనలు కచ్చితంగా జరగకూడదు. మేము మా వినియోగదారులు, వారి ప్రయాణికుల కోసం అత్యుత్తమ ఉత్పత్తులను తయారు చేస్తాయి. సంస్థ ఉత్పత్తుల్లో నాణ్యతను మరింత బలోపేతం చేసేందుకు సమగ్ర ప్రణాళికను అమలుచేస్తున్నాం' అని పేర్కొన్నారు. అమెరికా నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (ఎన్‌టిఎస్‌బి) దర్యాప్తు నివేదిక విడుదల చేసింది. ఆప్షనల్ ఎగ్జిట్ ద్వారం వద్ద అమర్చిన ప్యానల్‌లో నాలుగు బోల్టులు అమర్చలేదని తేల్చారు. ఇది చాలా తీవ్రమైన తప్పు అని ఎఫ్‌ఎఎను పర్యవేక్షించే ప్రతినిధి రిక్ లార్సెన్ ఆందోళన వ్యక్తం చేశారు. రీఇన్‌స్టాల్ సమయంలో ఈ తప్పు జరిగినట్లు గుర్తించారు. ఆ డోర్ ప్లగ్‌ను స్పిరిట్ ఏరోసిస్టమ్స్ అనే సంస్థ తయారు చేసింది. గతంలో ఇది బోయింగ్ అనుబంధ సంస్థ.
మలేషియాలోని ప్లాంట్‌లో దీనిని తయారు చేసి అమెరికాకు ఎగుమతి చేశారు. జనవరి మొదటి వారంలో అలాస్కా ఎయిర్‌లైన్స్‌కుచెందిన బోయింగ్ 737 మ్యాక్స్ 9రకం విమానం 177 మంది ప్రయాణికులతో గాల్లో ఉండగా, డోర్ ప్లగ్ ఊడిపోయింది. పోర్ట్ ల్యాండ్‌నుంచి ఒంటారియోకు బయల్దేరిన విమానాన్నిఅత్యవసర ల్యాండింగ్ చేశారు. ఈ ఘటన తర్వాత అమెరికా ఎఫ్‌ఎఎ బోయింగ్ భద్రతా ప్రమాణాలపై పూర్తిస్థాయిలో దృష్టిసారించింది. చాలా విమానాల్లో తనిఖీలు నిర్వహించి పలు లోపాలను గుర్తించింది. భారత్‌లో కూడా ఈ రకం విమానాలపై డిజిసిఎ దృష్టి సారించింది.

# ఉద్యోగుల సమ్మెతో వందలాది లుఫ్తాన్సా విమానాలు రద్దు




**బెర్లిన్, ఫిబ్రవరి 7:** జర్మనీ గ్రౌండ్ సమ్మెకు దిగడంతో లుఫ్తాన్సాకు చెందిన వందలాది విమానాలు రద్దుయ్యాయి. జర్మనీకి చెందిన ప్రముఖ విమానయాన సంస్థలు లుఫ్తాన్సాకు సమ్మె దెబ్బ తలిగింది. తమ డిమాండ్ల సాధనకు జర్మనీలోని ఐదు విమనాశ్రయాల్లోని గ్రౌండ్ స్టాఫ్ సమ్మెకుదిగడంతో వందలాది విమానాలను ఆ సంస్థ రద్దు చేయల్సి వచ్చింది చెక్-ఇన్, ఎయిర్ క్రాఫ్ట్ హ్యాండ్లింగ్, మెయింటెయినెన్స్, సరకు రవాణా సిబ్బంది ఒక రోజు సమ్మెకు దిగడంతో ఈ పరిస్థితి తలెత్తింది. దీని ప్రభావం సుమారు లక్షమంది ప్రయాణికులపై పడినట్లు అంచనా వేస్తున్నారు. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్, మ్యూనిచ్, బెర్లిన్, డ్యూసెల్డార్ఫ్, హ్యాంబర్గ్ విమానాశ్రయాల్లో పనిచేసే గ్రౌండ్ స్టాఫ్ బుధవారం ఉదయం 4గంటల నుంచి 27 గంటలపాటు సమ్మెకు దిగారు. వేతనాల పెంపు కోరుతూ యూనియన్ నేతృత్వంలో 25వేల మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఉచితంగా రీబుక్ చేసుకునే సదుపాయాన్ని లుఫ్తాన్సా కల్పించింది. దేశీయ విమనాల్లో ప్రయాణించేవారు తమ టికెట్లను రైల్ వోచర్లుగా మార్చుకునే వెసులుబాటును ఇచ్చింది. ఒక్క ఫాంక్‌ఫర్ట్‌లోనే 600 విమానాలు రాకపోకల్లో 80-90శాతం రద్దు చేసినట్లు సంస్థ తెలిపింది. జర్మనీలో ఈ తరహా సమ్మెలు నిత్యకృత్యం కావడంతో ప్రయాణికులు తరచూ ఇబ్బందులు పడుతున్నారు.

# ఫుడ్ పాయిజన్

## రెండు వేల మందికి అస్వస్థత

**ముంబై, ఫిబ్రవరి 7:** కలుషిత ఆహారం తీసుకోవడంతో దాదాపు రెండు వేల మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన మహారాష్ట్రలో బుధవారం చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళితే, నాందేడ్ జిల్లాలోని ఓ గ్రామంలో మతపరమైన కార్యక్రమం జరిగింది. ఇందులో వేలాదిమంది పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన భోజనం తిన్న కొందరు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో నీరసించారు. తొలుత 150 మందిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత వందల మంది ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రిలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాకుండా 870 మంది ఇదే సమస్యతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో రోగుల కోసం అదనంగా పడకలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.
ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ప్రస్తుతం ఆసుపత్రిలో చేరిన వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. ఎక్కువ మందిలో ఈ లక్షణాలు కనిపించడంతో రోగుల నుంచి నమూనాలు సేకరించారు. ప్రభావిత గ్రామాల్లో సర్వే కోసం ఐదు వైద్య బృందాలను నియమించారు. వీటితో పాటు రెస్పాన్స్ టీమ్‌ను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

# ఇండియా కూటమికి మరో షాక్

## ఎన్డీఏలో చేరనున్న మరో పార్టీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ఇండియా కూటమి నుంచి మరో పార్టీ తెగదెంపులు చేసుకునేందుకు సిద్ధమైంది. ఉత్తరప్రదేశ్‌లోని రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ ప్రస్తుతం ఇండియా కూటమిలో ఉండగా ఆ పార్టీకి బిజెపి వైపు నుంచి ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఇండియా కూటమిలో ఉందో లేదో క్లారిటీ లేని సమాజ్ వాది పార్టీతో ఇటీవలె రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ సరికొత్త పొత్తును ప్రకటించింది. ఈ క్రమంలోనే రాష్ట్రీయ లోక్‌దళ్‌తో పొత్తు కోసం బిజెపి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే ఆ పార్టీకి భారీగా సీట్లు ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. జాట్‌లు, దక్షిణ ఉత్తరప్రదేశ్‌లోని రైతుల్లో మంచి పట్టున్న రాష్ట్రీయ లోక్‌దళ్, ఆర్‌ఎల్‌డితో పొత్తు పెట్టుకోవడం ద్వారా దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు ఉన్న ఉత్తరప్రదేశ్‌లో అత్యధిక సీట్లు సాధించాలని బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే ఆర్‌ఎల్‌డిని ఎన్డీఏలో కలుపుకోవాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే 5న పార్లమెంటు స్థానాలతో పాటు 2 మంత్రిపదవులను ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆర్‌ఎల్‌డి నేషనల్ ఛైర్మన్ జయంత్ చౌదరిని కాక పడుతోందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. దీని వల్ల యుపిలో సమాజ్ వాదితో దోస్తి వదిలేసి తమ వైపు జయంత్‌చౌదరి వస్తారని బిజెపి ఆశలు పెట్టుకుంది. అయితే యుపిలో ఆర్‌ఎల్‌డి, సమాజ్‌వాది పార్టీ చాలాకాలంగా పొత్తులో ఉన్నాయి. ఆ రెండు పార్టీలు ఇప్పటివరకు ఇండియా కూటమిలో ఉండగా గత నెలలోనే ఇండియా కూటమి కాకుండా వేరుగా పొత్తు పెట్టుకోవాలని నిర్ణయించాయి. ఈ క్రమంలోనే ఈ 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆర్‌ఎల్‌డికి 7 లోక్‌సభ స్థానాలు ఇచ్చేందుకు సమాజ్‌వాది పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. జనవరి 19వ తేదీన సమాజ్‌వాది పార్టీ, రాష్ట్రీయ లోక్‌దళ్ పొత్తును ప్రకటించాయి. అయితే ఆర్‌ఎల్‌డికి ఈ ఎన్నికల్లో 2 లోక్‌సభ స్థానాలు, ఒక రాజ్యసభ స్థానంతోపాటు యుపిలో అధికారంలో ఉన్న యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంలో రెండు మంత్రి పదవులు ఇచ్చేందుకు బిజెపి ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. అయితే వీటికి అదనంగా కనీసం 3 లోక్‌సభ స్థానాలు, మరొక కేంద్రమంత్రి పదవి కావాలని ఆర్‌ఎల్‌డి పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతోపాటు మాజీ ప్రధాని, యుపి మాజీ సిఎం చరణ్‌సింగ్‌కు మరణానంతరం భారతరత్న ఇవ్వాలని మరో డిమాండ్‌ను తెరపైకి తీసుకువస్తోంది. ప్రస్తుతం ఆర్‌ఎల్‌డి నేషనల్ ఛైర్మన్‌గా ఉన్న జయంత్ చౌదరి రాజ్యసభ సభ్యుడు కాగా మాజీ ప్రధాని చరణ్‌సింగ్ మనవడు కూడా కావడం గమనార్హం.

# కేంద్ర నిధులు రాబట్టేందుకు ఢిల్లీలో కర్ణాటక సర్కారు ధర్నా

**బెంగళూరు,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త ప్రతినిధి :** కర్ణాటక ప్రతీ సంవత్సరం కేంద్రసర్కారు పెద్దఎత్తున పన్నులు చెల్లిస్తున్నా కూడా కర్ణాటకకు నిధుల విడుదల్లో పక్షపాతం చూపుతుందని ఆరోపిస్తూ కర్ణాటక ప్రభుత్వం సిఎం నాయకత్వంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించింది.దీంట్లో పాలకపక్షానికి చెందిన మంత్రులతో పాటు 136మంది శాసన సభ్యులు రాజ్యసభలోక్‌సభ సభ్యులు విధాన పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.సిఎం సిద్దరామయ్య సభలో మాట్లాడుతూ కర్ణాటకకు గత అయిదు సంవత్సరాల్లో న్యాయంగా రావాల్సిన నిధుల్లో భారీగా కోతపడిందని సుమారు 1.87 లక్షలకోట్ల రూపాయలు రావాల్సి ఉందని చెప్పారు. నిరుడు కేంద్ర బడ్జెట్‌లో అప్పర్‌భద్రా ప్రాజెక్ట్ ఆధునికీకరణకు 5300కోట్లు ప్రకటించి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని చెప్పారు.స్పెషల్‌గ్రాంట్స్ కింద మరో 6500కోట్లు ప్రకటించి వాటిని కూడా మంజూరు చేయలేదని అన్నారు.ఏటా కర్ణాటక నుంచి సర్‌చార్జీ,సెస్,జీఎస్టీ ఇతర పన్నుల కింద నాలుగులక్షల 38వేలకోట్ల రూపాయలను చెల్లిస్తున్నా కూడా కర్ణాటకకు నిధుల పంచేందుకు కేంద్రం పక్షపాతం చూపుతోందని ఆరోపించారు. నన్న తెరిగె, నన్న హక్కు (నాపన్నులు, నాహక్కు) ఆందోళనగా మా ప్రతిఘటన కొనసాగిస్తామని చెప్పారు.2018లో 28లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టి ఆనాడు కర్ణాటకకు 50వేలకోట్లను వాటాగా కేటాయించారు. తాజాగా 48లక్షల కోట్లు బడ్జెట్ ప్రకటించి అదే 50250కోట్లు కేటాయించారు.వాస్తవంగా మేము పెద్ద ఎత్తున పన్నులు చెల్లిస్తే నిధులు మాత్రం అరకొరగా ఇచ్చారని ఆరోపించారు.ఈ పక్షపాతాన్ని సహించలేకనే ఇవ్వాళ ఢిల్లీలో ధర్నా చేశామన్నారు. సభలో ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అణిచివేసే కొద్దీ ఉవ్వెత్తున లేస్తాం!

## - చలో అసెంబ్లీ ముట్టడి విజయవంతం
## - ఉమ్మడి తూర్పు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షురాలు శాంతకుమారి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7, (ప్రభాతవార్త):** వైసిపి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, పోలీసులతో రెండు రోజుల ముందే హౌస్ అరెస్టులు చేయించినా మా సర్పంచుల ఉద్యమ స్ఫూర్తి ముందు అవి నిలవలేవని, అణచివేసే కొద్దీ ఉవ్వెత్తున లేస్తాం.. అని మాచవరం గ్రామ సర్పంచి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతకుమారి అన్నారు. సర్పంచి శాంతకుమారి అంబాజీపేటలో బుధవారం ప్రెస్‌నోట్ విడుదల చేశారు. 3.5 కోట్ల గ్రామీణ ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు రాష్ట్ర సర్పంచుల సంఘ ం ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపు మేరకు " ఛలో అసెంబ్లీ " ముట్టడి విజయవంతం అయ్యిందన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంతవరకు అసెంబ్లీ గేటు వద్దకు వెళ్లి నిరసన తెలిపిన మొట్ట మొదటి సంఘం మా సర్పంచులదేనని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి రాజేంద్రప్రసాద్ తెలిపారని శాంతకుమారి చెప్పారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా, పోలీసులతో రెండు రోజుల ముందే హౌస్ అరెస్టులు చేయించినా వాటన్నింటిని దాటుకుని " ఛలో అసెంబ్లీ " కార్యక్రమాన్ని రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల వారు వచ్చి విజయవంతం చేసిన రాష్ట్రంలోని సర్పంచులు, పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులందరికీ అభినందనలు తెలియ జేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మన ఉమ్మడి తూర్పు జిల్లాలో తనతో పాటు ఎంతో మంది సర్పంచ్లను ముందస్తుగా గృహ నిర్బంధం చేశారని, అయినా కొంతమంది సర్పంచులు ముందుగా విజయవాడకు చేరుకుని ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు.

రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేపట్టి తమ కోర్కెలు సాధించుకునే వరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తూనే ఉంటామన్నారు.



చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మృతిచెందినవారి కుటుంబాలకు రూ.3లక్షల చెక్కుతో ఆర్థికసాయం అందించిన భువనేశ్వరి

# పల్నాడు జిల్లాలో భువనేశ్వరి 'నిజం గెలవాలి'

## - మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలకు ఆర్థికసాయం


**అమరావతి,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా బుధవారం టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో పర్యటించారు..తొలుత ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరిన భువనేశ్వరి ప్రత్తిపాడు, చిలకలూరిపేట, నరసరావుపేట ప్రాంతాల్లో 8 మంది కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చెక్కును అందజేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గం, గుంటూరు కార్పొరేషన్ 15వ డివిజన్ బుడంపాడులో కార్యకర్తల మైలా శివయ్యనాయుడు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్ర అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో గత ఏడాది సెప్టెంబర్ 9న శివయ్యనాయుడు మృతిచెందారు. శివయ్యనాయుడు కుటుంబాన్ని ఓదార్చి వారి యోగక్షేమాలను భువనేశ్వరి అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కుతో ఆర్థికసాయం అందించారు. ప్రత్తి పాడు నియోజక వర్గం, వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడులో కార్యకర్త జేష్టాటి కోటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. గుండెపోటుతో గత అక్టోబర్ 10న కోటేశ్వరరావు మృతిచెందారు. కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి భువనేశ్వరి నివాళులర్పించారు. కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ కుటుంబానికి రూ.3లక్షల చెక్కుతోఆర్థిక సాయం అందించారు. అనంతరం వింజనంపాడు చేరుకున్న భువనేశ్వరికి గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని కార్యకర్తల నార్నే విజయలక్ష్మి కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు.. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక విజయలక్ష్మి గత అక్టోబర్ 1న మృతి చెందింది. విజయలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3లక్షల చెక్కుతో ఆర్థికసాయం అందించారు. యడ్లపాడు గ్రామంలో కార్యకర్త మొగిలి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కును ఆర్థికసాయంగా అందించారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక సత్యనారాయణ గత సెప్టెంబర్ 19న గుండెపోటుతో మృతిచెందారు. నరసరావుపేట నియోజకవర్గం ములకలూరులో కార్యకర్తల షేక్ సైదా కుటుంబాన్ని పరామర్శించి రూ.3లక్షల చెక్కును అందించారు.. సైదా సెప్టెంబర్ 14న గుండెపోటుతో మృతిచెందారు.

# తాడిపత్రికి ప్రత్యేక మేనిఫెస్టో: జెసి ప్రభాకర్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండలంలో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య బస్సు యాత్ర బుధవారం ముగిసింది. యాడికి మండల కేంద్రంలో ఓం శాంతి నగర్ నుంచి కోన రోడ్డు సర్కిల్ వరకు జెసి ప్రభాకర్‌రెడ్డి, జెసి అస్మిత్‌రెడ్డి, టిడిపి శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాడిపత్రి మాజీ ఎ మ్మెల్యే, ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో జెసి కుటుంబానికి రెండు సీట్లు ఇవ్వలేమని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తమతో చెప్పలేదన్నారు. తాడిపత్రి అసెంబ్లీ సీటు తన కుమారుడు అస్మిత్‌రెడ్డికి, అనంతపురం లోక్ సభ సీటు మా అన్న కుమారుడు జెసి పవన్‌రెడ్డికి ఇవ్వాలని అడిగినట్లు ఆయన తెలిపారు. ఒక కుటుంబానికి ఒక సీటు అన్నది తమకి వర్తించదని ఒక ప్రశ్నకి సమాధానంగా ఆయన చెప్పారు. తాడిపత్రి అసెంబ్లీ సీటును మరో కుమారుడు జెసి పవన్‌రెడ్డిఅడిగినా ఇస్తా మన్నారు. అనంతపురంలో లోక్ సభ సీటు ఓసి జనరల్ సీట్ అని, బిసిలకు రిజర్వ్ చేయలేదని, గతంలో ఎప్పుడూ అనంతపురం లోక్ సభ నుంచి రెండ్లు, కమ్మసామాజిక వర్గం వారు గెలిచినట్లు.. ఒకసారి మాత్రమే బిసి సామాజిక వర్గానికి చెందిన కాలవ శ్రీనివాసులు గెలిచినట్లు ఆయన గుర్తు చేశారు. అనంతపురం లోక్ సభ నుంచి గతంలో అంతోస్‌రెడ్డి, నారాయణస్వామి, ధరూరి పుల్లయ్య, అనంత వెంకటేష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, జెసి దివాకర్‌రెడ్డి, ఎంపిపిలుగా గెలిచినట్లు ఆయన ఇందులో భాగంగా అనంతపురం లోకసభ నుంచి టిడిపి తరుపున జేసి పవన్‌రెడ్డిని బరిలో నిలుపుతారని మేము ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశంతో బిజెపి పొత్తు ఉంటుందని భావిస్తున్నామని, అంత లేనిది డిల్లీ నుంచి చంద్రబాబుకు పిలుపురానున్నారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షరిర్మలపై వైసీపీ ఎమ్మెల్యేలు వ్యక్తిగతంగా విమర్శించడం సరికాదని, ఈ విషయంలో వైఎస్.జగన్ తమ ఎమ్మెల్యేలను కట్టడి చేయాల్సి న అవసరం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో తాడిపత్రి నియోజకవర్గంలో యాడికి కాలువకు ఒకసారి కూడా నీళ్లు వదల్లేదని, పత్తిపంట పండించిన కొనుగోలు చేసే వారు లేరన్నారు. తద్వారా రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. గ్రానైట్ పరిశ్రమ కూడా ఇబ్బందుల్లో ఉందన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో సాగునీరు రహదారులు విద్యుత్ సమస్యలు ఎక్కడికక్కడే నిలిచిపో యాయని ఎమ్మెల్యే ఏమి పట్టించు కోలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తరపున తమ నేత చంద్రబాబునాయుడు ప్రజల కోసం ఒక మేనిఫెస్టో విడుదల చేస్తారని, తాడిపత్రికి మేనిఫెస్టోను విడుదల చేస్తామన్నారు.



# భగవంతుని నామస్మరణతోనే ముక్తికి మార్గం

## -ఆనందతీర్థాచార్యులు

**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో ప్రజల మధ్య స్వార్థం, హింస పెరిగిపోయిందని, పాపాలనుండి విముక్తికి ప్రజలు భగవంతుని నామస్మరణతోనే ముక్తికి మార్గమని ఆనందతీర్థాచార్యులు తెలిపారు. ఎక్కడైతే భగవన్నామస్మరణ జరుగుతుందో... ఎక్కడైతే ప్రజలు భగవంతుని ధ్యానిస్తూ ప్రార్థనలు చేస్తుంటారో అక్కడ లోకకల్యాణానికి సులభమార్గం ఉంటుందన్నారు. ఇదే కోవలో పూర్వం ఎందరో మహానీయులు భగవన్నామస్మరణతోనే నేటికీ చిరస్మరణీయులయ్యారన్నారు. పురందరదాసు ఆరాధనమహోత్సవాల సందర్భంగా బుధవారం రాత్రి తిరుమలలోని కల్యాణవేదికలో దాససాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో 300మంది ప్రముఖ కళాకారులతో శ్రీవేంకటేశ్వర నవరత్నమాలిక గోష్ఠిగానం నిర్వహించారు. వైష్ణవభక్తుడు పురందరదాస కీర్తనలు నేటికీ కలియుగంలో ప్రజలకు మోక్షానికి సులభంగా తెలియజేస్తున్నాయన్నారు.

# వైఎస్ఆర్ వారసులు ఎవరన్నది ప్రజలే నిర్ణయిస్తారు

## - బిజెపితో చంద్రబాబు కలయిక ఊహించిందే!: మంత్రి పెద్దిరెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అసలైన వారసులు ఎవరన్నది ప్రజలే నిర్ణయిస్తారని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన రాప్తాడు వద్ద జరగనున్న సిద్ధం బహిరంగ సభ ఏర్పాట్లను పార్టీ నేతలతో కలిసి మంగళవారం పరిశీలించారు. సభ వేదిక, పార్కింగ్, ఇతరాత్ర ఏర్పాట్లపై నాయకులు, అధికారులతో అడిగి తెలుసుకుని పలు విషయాలపై సూచనలు చేశారు. అనంతరం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 11న జరగాల్సిన సిద్ధం బహిరంగ సభను 18న నిర్వహించడం జరుగుతుందన్నారు. వైసీపీ శ్రేణులతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం నిర్వహించడానికై రీజనల్ వారీగా సిద్ధం సభలను నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికే బీమిలి, ఏలూరులలో సభలు నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సొంత ప్రాంతమైన రాయలసీమ రీజనల్ సమావేశాన్ని 18న నిర్వహించడం జరుగుతుంది. మధ్యాహ్నం 1 గంటకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సభకు హాజరు అవుతారన్నారు. 2014, 2019 ఎ న్నికల్లో రాయలసీమ ప్రాంత ప్రజలు వైసీపీకి అత్యధిక స్థానాలు అందించారన్నారు. గత ఎన్నికల్లో రాయలసీమలో మూడు స్థానాలకు మాత్రమే ఈ ప్రాంత ప్రజలు టిడిపిని పరిమితం చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో రాయలసీమలో అన్ని స్థానాలు గెలిచే లక్ష్యంగా మంత్రి స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడు పొత్తుల కోసం తహతహలాడుతున్నారని అందులో భాగంగానే బిజెపి పొత్తులతో సమావేశం అవుతున్నారన్నారు. బిజెపి నేతలతో చంద్రబాబు సమావేశం తమకు ఆశ్చర్యం అనిపించ లేదని, తాము ఊహించిందే నన్నారు. ఇప్పటికే అన్ని పార్టీలతో చంద్రబాబు టచ్‌లో ఉ న్నారని, పరోక్షంగా కాంగ్రెస్ కూడా చంద్రబాబు వెనకే ఉందన్నారు. బిజెపిలో కూడా టిడిపి నేతలే ఉన్నారని ఎంత మంది కలిసి వచ్చినా మాకు ఇబ్బంది లేదని ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సింగిల్‌గానే వస్తారన్నారు. వాలెంటీర్లపై చంద్రబాబు వ్యాఖ్యలు సమంజసం కాదన్నారు. కరోనా సమ్యంలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు ఇళ్లల్లో దాక్కుంటే ప్రజలకు సేవలు అందించింది వాలెంటీర్లు మాత్రమే అన్నారు. వాలెంటీర్లు అందించిన సేవలు రాష్ట్ర ప్రజలంతా చూశారని స్పష్టం చేశారు. భద్రత లేదని షర్మిల మాట్లాడారని కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా మద్దతుతో గెలిచి మమ్మల్ని ఇబ ్బందిపెట్టాలని చూశారని, తమ నాయకుడిని జైల్లో పెట్టి ఇబ్బంది పెట్టిన అంశాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పాదయాత్ర సమయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి భద్రత కల్పించలేదని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశీల రఘురామ్, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నగర మేయర్ వసీం, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుల, హిందూపురంపార్లమెంట్ సమన్వయ కర్త శాంతమ్మ, రాయదుర్గం, మడకశిర, అసెంబ్లీ సమన్వయ కర్తలు మెట్టు గోవిందరెడ్డి, ఈరలక్కప్ప, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఉమ్మడి మధన్ మోహన్‌రెడ్డి, శ్రీదేవి పాల్గొన్నారు.



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడమే జగన్‌రెడ్డి సాధించిన ప్రగతి

## టిడిపి ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు

**అమరావతి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రైతుసమస్యలపై టిడిపి ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించటమే కాకుండా 10 మంది టిడిపి సభ్యుల్ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు పేర్కొన్నారు. కౌన్సిల్‌లో కూడా మేం రైతుసమస్యలపై వాయిదా తీర్మానం ఇచ్చామన్నారు.. కానీ అక్కడ కూడ ప్రభుత్వం చర్చ చేపట్టలేదన్నారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలపడమే జగన్‌రెడ్డి సాధించిన రైతు ప్రగతి అని పేర్కొన్నారు.. రైతులకు ఎరువులు, విత్తనాలు కూడ అందించలేని దౌర్భాగ్యపు స్థితిలో జగన్‌రెడ్డి సర్కార్ ఉందన్నారు. టిడిపి ప్రభుత్వం ఆక్వా రైతులకు 50శాతం సబ్సిడీపై అనేక పరికరాలు అందించిందన్నారు. అన్నదాతా సుఖీభవ కింద రూ.4వేల కోట్లను చంద్రబాబు రైతులకు అందించారన్నారు. రైతు రుణమాఫీ కింద రూ.15వేల కోట్ల అప్పుడు మాఫీ చేయటం ద్వారా చంద్రబాబు రైతాంగానికి అన్ని విధాలా అండగా నిలిచారన్నారు.. సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా సాయం అందించారన్నారు.. తమగోడు పట్టించుకోలేని

ఈ ప్రభుత్వానికి బుద్ధిచెప్పటాఇనకి రాష్ట్ర రైతాంగం సిద్ధంగా ఉందన్నారు.

# వ్యవసాయం, నీటిపారుదల దుస్థితిపై చర్చించే ధైర్యం ప్రభుత్వానికి లేదు: టిడిపి

**అమరావతి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** వాస్తవాలు బయటకొసేనత రైతులు తనను, తన ప్రభుత్వాన్ని ఛీకొడతారన్న భయంతోనే జగన్‌రెడ్డి టిడిపి వాయిదా తీర్మానంపై చర్చలేకుండా చేశారని టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు ధ్వజమెత్తారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే 3వ స్థానంలో ఉంటే, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఉందన్నారు. ఇక రైతు కుటుంబాలపై ఉన్న అప్పుల్లో ఎపి ఏకంగా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ అయిన టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు అసెంబ్లీప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు.. జగన్‌రెడ్డి వచ్చాక ఒక్కో కుటుంబంపై రూ.2.45 లక్షల కోట్లు అప్పులభారం వేసి సరికొత్త రికార్డు నెలకొల్పారన్నారు. వైకాపా ప్రభుత్వంలోఇప్పటి వరకు 4 వేలకు పైగా అన్నదాతలు, ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. రైతు సమస్యలపై ఉభయ సభల్లో గంటసేపు చర్చకు కూడ ఇష్టపడలేదంటే ఈ ప్రభుత్వం ఈసిఎం రైతుద్రోహులు కాక ఏమవుతారని నిలదీశారు. సంక్షోభంలో ఉన్న వ్యవసాయరంగం, నిర్వీర్యమైపోయిన సాగునీటి ప్రాజెక్టులపై టిడిపి ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించటం చూస్తే, రైతుల సమస్యలపై, ఇరిగేషన్ రంగం దుస్థితిపై చర్చించటానికి జగన్ సర్కార్ ఇష్టపడటం లేదని తెలిపోయిందన్నారు. 5 ఏళ్ల క్రితం జగన్‌రెరడినడ పాలన మొత్తం వ్యవసాయరంగ వ్యతిరేక విధానాలతో సాగిందనేది కాదనలేని వాస్తవం అన్నారు.. కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఎపి దేశంలోనే 2వ స్థానంలో ఉంటే, రైతుల ఆత్మహతనయల్లో 3వ స్థానంలో ఉండటాన్ని బట్టే జగన్ ప్రభుత్వం ఎంతటి రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందో అర్థం అవుతోందన్నారు. దేశవ్యాప్తంగా రైతు కుటుంబాలపై ఉన్న అప్పుల్లో కూడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే ముందువరుసలో ఉందన్నారు. రాష్ట్రంలోని ఒక్కో రైతు కుటుంబంపై రూ.2.45 లక్షల అప్పు ఉందన్నారు.

**ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం ఘోర వైఫల్యం:**

టిడిపి ప్రభుత్వం ఉచితంగా రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తే, జగన్‌రెడ్డి దాన్ని ఎత్తేసి రైతుల మోటార్లకు మీటర్లు పెట్టటానికి సిద్ధమయ్యారన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు తలొగ్గి, రైతుల మెడలకు ఉరితాళ్లు బిగించటానికి సిద్ధపడ్డారన్నారు. ఏటా రైతుకి రూ.13,500 ఇస్తానన్న జగన్‌రెడ్డి చివరకు అధికారంలోకి వచ్చాక కేవలం రూ.7,500తో సరిపెట్టారన్నారు. జగన్ నిర్వాహంతో ఒక్కోరైతు ఏడాదికి రూ.6వేల చొప్పున ఐదేళ్లలోరూ.30వేలు నష్టపోయాడన్నారు.ధాన్యం కొనుగోళ్లలో జగన్ సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2022-23లో 1.31 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటే.. జగన్‌రెడ్డి ప్రభుత్వం కొనుగోలుచేసింది కేవలం 49.54 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అన్నారు. ధాన్యాగారంగా పిలవబడే గోదావరి జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్ల పేరుతోరైతుల్ని దోచుకున్నారన్నారు. 75 కేజీలకు అదనంగా 10 కేజీల ధాన్యం ఇస్తేనే కొంటామనే నిబంధన పెట్టి రైతుల కష్టాన్ని వైకాపా నేతలు దోచుకున్నారని దుయ్యబట్టారు. రైతు భరోసా కేంద్రాలు రైతు దోపిడీ కేంద్రాలుగా మారాయన్నారు.



యువతతో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

# తొలిఓటు టిడిపికే వేస్తాం


## కాలవ శ్రీనివాసులుతో యువ ఓటర్లు

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో** జీవితంలో తొలిసారి ఓటింగ్‌లో పాల్గొనబోతున్నామని, టిడిపి గెలుపులో తాము కూడా భాగస్వాములవుతామని పలువురు విద్యార్థులు ప్రకటించారు. బుధవారం సాయంత్రం నగరంలోని ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో రాయదుర్గం నియోజకవర్గ విద్యార్థులతో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అనంతపురంలోని వివిధ కాలేజీల్లో చదువుకుటున్న రాయదుర్గం విద్యార్థులు ఇందులో పాల్గొన్న సమకాలిన రాజకీయాలపై వారి అభిప్రాయాలను కాలవ శ్రీనివాసులుతో పంచుకున్నారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి అనే ఆరాచకశక్తి రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టించిందన్నారు. ప్రజల ఆశయాలను వమ్ముచేస్తూ, పేదల జీవితాలతో చెలగాట మాడుతున్న వైసీపీని చిత్తుగా ఓడించడానికి యువత నడుం బిగించాలన్నారు. నాలుగున్నరేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రానికి పెట్టుబడులు రాలేదన్నారు. పరిశ్రమలు రాని కారణంగా కొత్తఉ ద్యోగాల కల్పన కలగానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారి ఎన్నికలు చితికిపోయిన ఆంధ్రప్రదేశ్ దుస్థితిని మార్చేవిగా ఉండాలన్నారు. దాని కోసం యువత చంద్రబాబు నాయకత్వాన్ని బలంగా సమర్థిం చాలని కోరారు. టిడిపి-జనసేన కూటమి కొలువుదీరిన తరువాత రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కార్యచరణ ఉంటుందన్నారు.

# అవాస్తవాలు, అంకెల గారడీ,అభూత కల్పనలు

## -ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో కొత్తదనం శూన్యం, కరవు మండలాల ఊసేలేదు

### - టిడిపి ఎమ్మెల్సీలు రామ్‌గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్, చిరంజీవిరావు ధ్వజం



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీలు రామ్‌గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్, చిరంజీవిరావు

**అమరావతి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా ప్రభుత్వ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ఆత్మస్తుతి పరనింద తప్ప ప్రజలకు, రాష్ట్రానికి అందించిన కొత్తదనం శూన్యమని టిడిపి ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, వేపాడ చిరంజీవిరావు పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వంలో వచ్చిన పరిశ్రమలు, కంపెనీలు, తరమేసిన జగన్‌రెడ్డి చివరకు చంద్రబాబు యువతకోసం ఏర్పాటు చేసిన స్కిల్‌డెవలప్‌మెంట్ కేంద్రా మూసివేయించి, నిరుద్యోగ భృతి తీసేసి రాష్ట్ర యువత నోట్లో మట్టి కొట్టారన్నారు. జగన్ సర్కార్ ఉభయ సభల్లో చేసిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆత్మస్తుతి పరనిందలా సాగిందన్నారు..బడ్జెట్‌పై వైకాపా నేతలే అసంతృప్తితో ఉన్నారన్నారు. వైకాపా ప్రభుత్వంలో ఏ బడ్జెట్ చూసినా ఏమున్నది గర్వకారణమని, అవాస్తవాలు, అంకెల గారడీ, అభూత కల్పనల మేళవింపు తప్ప అంటూ వ్యాఖ్యానించారు.. సిఎం సహా వైకాపా నేతల దోపిడీ సామర్థ్యం పెరిగిందని, ప్రభుత్వం తాజా బడ్జెట్‌లో సామర్థ్య ఆంధ్రా అనే ప్రస్తావన చేయలేదన్నారు. జగన్‌రెడ్డి సర్కార్ బుధవారం అసెంబ్లీ , కౌన్సిల్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిందని బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు సభలో చెప్పిన సూక్తుల్లో ఎన్ని పాటిస్తున్నారో గుండెలపై చేయి వేసుకుని సిఎం ఆలోచించుకోవాలన్నారు. అన్నిరంగాల్లో రాష్ట్రం పురోగమిస్తోందని ప్రభుత్వం చెప్పుకోవటం సిగ్గుచేటని అన్నారు. వ్యవసాయరంగం మేలుకోసం రైతాంగం సంతోషం కోసం ఏ చేయబోతున్నారో బడ్జెట్‌లోప్రభుత్వం పేర్కొనకపోవటం నిజంగా బాధాకరమని అన్నారు. బడ్జెట్ ప్రసంగంలో కరవు మండలాల గురించి, కరవు వల్ల నష్టపోయిన రైతుల్ని ఆదుకోవటానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందనేది చెప్పలేదన్నారు. జగన్‌రెడ్డికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే తన సొంత నియోజకవర్గం పులివెందులో రైతుల అభిప్రాయాలు సేకరించాలన్నారు. ఐవీఆర్ఎస్ ద్వారా గానీ, స్వచ్ఛంద సంస్థ ద్వారాగానీ వైఎస్సార్ పంటల బీమా పథకం తీరుతెన్నులు, రైతు భరోసా కేంద్రాల పనితీరుపై సిఎం అభిప్రాయ సేకరణ జరపాలన్నారు.. మెజారిటీ రైతులు తమ విషయంలో జగన్ ప్రభుత్వం పనితీరు బాగుందని చెబితే బహిరంగంగా క్షమాపణలు చెప్పటానికి తాను సిద్ధమని ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డి అన్నారు.

**పోలవరం ఎపుడు పూర్తవుతుందో స్పష్టత ఇవ్వని బడ్జెట్ ప్రసంగం:**

పోలవరం ప్రాజెక్టు ఎపుడే పూర్తిచేస్తారనేది కూడ ప్రభుత్వం బడ్జెట్ ప్రసంగంలో చెప్పలేకపోయిందన్నారు. గతంలో జగన్‌రెడ్డి 2021, 2022, 2023 అని తేదీలు మార్చి చెబుతూ రైతుల్ని వంచించారన్నారు. కర్నూలు, కడప జిల్లాలోని రైతులకు తాము నీళ్లు ఇవ్వలేమని చెప్పిన ప్రభుత్వం ఆ అంశాన్ని బడ్జెట్ ప్రసంగంలో ఎందుకు చెప్పలేదు? అంటూ నిలదీశారు.. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణంపై గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులుంటే ప్రభుత్వం దాన్నిపూర్తిచేస్తానని బడ్జెట్ ప్రసంగాల్లో చెప్పటం రైతుల్ని మోసగించటం కాదా? అని ప్రశ్నించారు.. 2019 తర్వాత ఒక్క ఎకరానికైనా జగన్‌రెడ్డి సర్కార్ నీళ్లిచ్చిందా?, అని నిలదీశారు. ఒక్క కిలోమీటర్ అయినా అదనంగా పంటకాలువలు తవ్విందా? అంటూ ప్రశ్నించారు.. కేవలం అంకెలగారడీ, అబద్ధాలతో ప్రజల్ని మోసగించటానికే ప్రాధాన్యత ఇచ్చారు తప్ప, వాస్తవాలు చెప్పలేదన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేయకుండా మోసగించిన జగన్‌రెడ్డి బడ్జెట్ ప్రసంగంలో వారిని ఉద్ధరించినట్టు చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లన్నీ గుంతలమయం అయితే.. బడ్జెట్ ప్రసంగంలో రోడ్లనిర్మాణం చేపట్టినట్టు చెప్పుకోవటం సిగ్గుచేటని అన్నారు. రోడ్లనిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల్ని కూడా వైకాపా ప్రభుత్వం దారిమళ్లించిందన్నారు.

# విశాఖ ఉక్కు అమ్మవానికి ఇఒఐ జారీ చేయలేదు: విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త** విశాఖపట్నం ఉక్కు కర్మాగారం (ఆర్ఐఎన్ఎల్) అమ్మకానికి ఈవోఐ (ఆసక్తి వ్యక్తీకరణ) జారీ చేయలేదని కేంద్ర ఉకు ్క శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేశారు. సేలం స్టీల్ ప్లాంట్ దుర్గాపూర్ అల్లాయ్ స్టీల్ ప్లాంట్ భద్రావతిలోని విశ్వేశ్వరాయ స్టీల్ ప్లాంట్ లలో పెట్టుబడుల ఉపసంహరణను ప్రభుత ్వం ఉపసంహరించుకున్న నేపథ్యంలో విశాఖ ఉక్కు కర్మాగారం విక్రయానికి సంబంధించి కొనుగోలుదార్ల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ (ఈవోఐ) జారీ చేసే ప్రక్రియనను ప్రభుత్వం విరమించుకున్నదా అని రాజ్యసభ లో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ విశాఖ ఉక్కు విక్రయానికి ఈవోఐ జారి చేయలేదని తెలిపారు. పెట్టుబడుల ఉపసంహరణ చేపట్టే సమయం అందుకు నిర్దేశించిన ధర విక్రయానికి సంబంధించిన నియమనిబంధనలు నాక్ కోర్ అసెట్స్ మైన్స్ అనుబంధ పరిశ్రమలు యూనిట్లు జాయింట్ వెంచర్లలో ఆర్ఐఎన్ఎల్ వాటా వంటి అనుబంధ పరిశ్రమలు యూనిట్లు, జాయింట్ వెంచర్లలో ఆర్ఐఎన్ఎల్ వాటా వంటి అంశాలు పరిగనలోనికి తీసుకున్న తర్వాత మాత్రమే విశాఖ ఉక్కు లో పెట్టుబడుల ఉపసంహారణ ప్రక్రియను శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు మంత్రి చెప్పారు. సేలం స్టీల్ దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్ భద్రావతి స్టీల్ ప్లాంట్ లలో పెట్టుబడుల ఉపసంహారణపై బిడ్డర్లు ఆసక్తి చూపనందుకే ఆయా స్టీల్ ప్లాంట్ విక్రయ ప్రతిపాదనలను ఉపసంహరించుకున్నట్లు మంత్రి వెల్లడించారు. ఏపీలో 32754 టన్నుల ముడి ఇనుము ఉత్పత్తి ఆంధ్రప్రదేశ్ లో గడిచిన ఐదేళ్లలో 32754 టన్నుల ముడి ఇనుమును ఉత్పత్తి చేసినట్లు కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే వెల్లడించారు రాజ్యసభలో విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ ఏపీలో 2018-19లో 6933 టన్నులు 2019-20 లో 6539టన్నులు 2020-21 లో 5898టన్నులు, 2021-22లో 7096టన్నులు ముడి ఇనుము ఉత్పత్తి జరిగినట్లు మంత్రి తెలిపారు. ముడి ఇనుము ఉత్పత్తిలో 2014లో నాల్గవ స్థానంలో ఉన్న ఇండియా 2018 లో జపాన్ ను అధిగమించి ప్రపంచంలోనే రెండవ స్థానానికి చేరిందన్నారు.

# ఆలయంలో భక్తుల సౌకర్యాల కల్పనకు కట్టుబడి వున్నాం: పాలకమండలి



ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ బృందంకు దుర్గమ్మ మెమొంటో అందచేసిన దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 7, ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాలను దుర్గమ్మకు సమర్పించి ప్రత్యేక పూజలను రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ నిర్వహించారు. బుధవారం అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి ముందుగా వారు దుర్గమ్మ ఆలయానికి చేరుకుని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన బృందం బడ్జెట్ పత్రాలతో ఆలయానికి రాగా ఆలయ అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ చెంత బడ్జెట్ పత్రాలనుంచి పూజలు నిర్వహించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- పాలకమండలి మెట్ల పూజ:** బెజవాడ దుర్గమ్మవారి దర్శనం కోసం ఇంద్రకీలాద్రికి వచ్చిన భక్తులకు తమ పాలకమండలి హయాంలో పలు సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు వెల్లడించారు. పాలకమండలి బాధ్యతలు స్వీకరించి ఇప్పటికి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆయన ఇప్పటివరకు చేసిన సౌకర్యాల కల్పనను బుధవారం వివరించారు. రాత్రిపూట భక్తులకు భోజన సదుపాయం, అమ్మవారి దర్శనానంతరం భక్తులకు కుంకుమ ప్రసాదం వితరణ, పాదుకలు, శటగోపం అందిస్తున్నామన్నారు. నూతన వధూవరులకు ఉచితంగా అంతరాలయ దర్శనం కలిగించామన్నారు. పవిత్ర కృష్ణానదిలో భక్తులకు జల్లు స్నానాలు కాకుండా నదీ స్నానాలకు ఏర్పాట్లు చేశామన్నారు. పొంగలి షెడ్డు అందుబాటులోకి తెచ్చామన్నారు, కొండపై నుండి దుర్గాఘాట్‌కు, దుర్గాఘాట్‌నుండి కొండపైకి ఏర్పాటు చేశామని, దివ్యాంగులకు వీల్‌చైర్ సౌకర్యాన్ని కల్పించామన్నారు. కాంప్లెక్స్ నిర్మాణ పనులు, రాతియాగశాల నిర్మాణపనులకు శంకుస్థాపన జరిగిందన్నారు. పదవీ బాధ్యతలు చేపట్టి ఇప్పటికి సంవత్సరం పూర్తయిన సందర్భంగా వారు మెట్ల మార్గంలో మెట్ల పూజ నిర్వహిస్తూ దుర్గమ్మ ఆలయానికి చేరుకుని దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**- నృత్య కౌశలంతో దుర్గమ్మకు నీరాజనం :** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే ధర్మపథంలో భాగంగా బుధవారం అభినయ ఆర్ట్స్ అకాడమికి చెందిన చింతా వెంకట సీతారామాంజనేయులు నేతృత్వంలో శ్రీ వైష్ణవి, వాహికా విజయ్, యశస్విని, యతిక, తన్మయి, హారిణి, కార్తిక, రుషిత, చరిష్మ, శ్రీహ, తేజస్విని, పావని, తన్మయి లు మూషిక వాహన, బ్రహ్మాంజలి, జతిస్వరం, అయిగిరినందిని, తందనానా, అఖిలాండేశ్వరి, కృష్ణం కలయి సఖి, గరుడగమన, జయజనార్థన, మహిషాసుర మర్ధని, విష్ణుస్తుతి, శృంగారలహరి, జయజయ నటరాజ వంటి కీర్తనలకు ప్రదర్శించిన నృత్యాలు భక్తులను భక్తితన్మయత్వంలో ముంచెత్తాయి.

# 10న అనంతకు సుప్రీంకోర్టు జడ్జిల రాక



సమావేశమైన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

-ప్రోటోకాల్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి : కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** ఈ నెల 10వతేదీన జిల్లాకు సుప్రీంకోర్టు జడ్జిలు రానున్నారని, ఇందుకోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రోటోకాల్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల 10వతేదీన అనంతపురం జెఎన్‌టియులోని ఎన్‌టిఆర్ ఆడిటోరియంలో నిర్వహించే వర్క్‌షాప్ ఫర్ యంగ్ అడ్వకేట్స్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సుప్రీంకోర్టు జడ్జిలు, హైకోర్టు జడ్జిలు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 10న జెఎన్‌టియులోని ఎన్‌టిఆర్ ఆడిటోరియంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే వర్క్‌షాప్ ఫర్ యంగ్ అడ్వకేట్స్ కార్యక్రమంలో సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా జడ్జి గౌరవ జస్టిస్ ఆశానుద్దీన్, అమానుల్లా ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారన్నారు. ముఖ్యఅతిథులుగా న్యూఢిల్లీ, సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్రా, న్యూఢిల్లీ, సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి, బార్ కౌన్సిలర్ ఇఫ్ ఇండియా, సుప్రీంకోర్టు చైర్మన్, సీనియర్ అడ్వకేట్ మనన్‌కుమార్‌మిశ్రా హాజరుకానున్నారన్నారు. సుప్రీంకోర్టు జడ్జిలు, హైకోర్టు జడ్జిలు జిల్లాకు రానున్న నేపథ్యంలో ప్రోటోకాల్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, అధికారులను ఆదేశించారు. జడ్జిలు ఏ సమయానికి వస్తున్నారు. వారికి భోజనం, వసతి ఏర్పాట్లు, ఎప్పుడు వెళుతున్నారు, ఏ రూట్‌లో వెళుతున్నారు, గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాట్లు, తదితర అన్ని రకాల ఏర్పాట్లను జాగ్రత్తగా చేపట్టాలన్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎస్కార్ట్, పార్కింగ్, ప్రోటోకాల్ డ్యూటీ పకడ్బందీగా చేయాలన్నారు. కాన్వాయ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేయాలన్నారు. కాన్వాయక్‌లో స్పెషలిస్టు డాక్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. వెన్యూ కేంద్రం వద్ద ఫైరింజన్ అందుబాటులో వుంచాలన్నారు. జడ్జిలకు భోజనం నాణ్యతగా ఏర్పాటు చేయాలన్నారు. జడ్జిలు వచ్చి వెళ్లే రూట్‌లో విరివిగా శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమం పూర్తయ్యే వరకు నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్ నిదియాదేవి, మున్సిపల్ కమీషనర్ మేఘస్వరూప్, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ ఎ.రామిరెడ్డి, అడ్వకేట్లు హరినాథ్‌రెడ్డి, నరసింహులు, అనంతపురం బార్ అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, ఆర్డీఒ రాణిసుస్మిత, డిప్యూటి కలెక్టర్లు వరప్రసాద్, వెంకటనారాయణమ్మ, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిపిఒ ప్రభాకర్‌రావు, డిఎంహెచ్‌ఎం డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్‌స్ డాక్టర్ పాల్‌రవికుమార్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, ఐ అండ్ పిఆర్ డిఐపిఆర్ఒ గురుస్వామిశెట్టి, డిటిసి వీరరాజు, ఆర్అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఓటు రెండు నియోజకవర్గాల్లో.. అక్రమాలకు సహకరిస్తున్న అధికారులు

-ఎన్నికల సంఘానికి 'మండలి' మాజీ చైర్మన్ షరీఫ్ ఫిర్యాదు

**అమరావతి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓట్ల అక్రమాలకు అధికారులు సహకరిస్తున్నారని పేర్కొంటూ ఎన్నికల సంఘానికి శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధకారి ప్రభాకర్‌రెడ్డి మంగళగిరి తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో జివి రాంప్రసాద్ , భీమడోలు మండల బూత్ లెవల్ అధికారులపై ప్రధాన ఎన్నికల అధికారి శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ ఫిర్యాదు చేశారు. ప్రభాకర్‌రెడ్డి ఎలాంటి నిబంధలను పాటించకుండా వైకాపా ఎమ్మెల్యేల సూచనల మేరకు ఎమ్డీవోల పోస్టింగ్‌లు చేశారన్నారు. తుది ఓటర్ల జాబితాలో ఇంకా కొన్ని లోపాలున్నాయని అన్నారు.. పల్నాడు జిల్లాలో స్కూల్ పిల్లలకు ఓట్లు నమోదయ్యాయని తెలిపారు. కొన్ని నియోజకవర్గాల్లో ఒకే ఓటు రెండు నియోజకవర్గాల్లో ఉన్నాయని పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో ఓట్లు తారుమారయ్యాయని, చిత్తూరు, ఉమ్మడి కృష్ణాజిల్లో టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగించారని పేర్కొన్నారు.. ఎలాంటి గుర్తింపు పత్రాలు జతపరచకుండా విద్యుత్ బిల్లులను పెట్టి ఫాం 8 ద్వారా ఓట్లను మార్చుకుంటున్నారని ఫిర్యాదుచేశారు. తక్షణమే ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేసి తప్పుల్ని సరిదిద్దాలని ప్రధాన ఎన్నికల అధికారిని షరీఫ్ తన వినతిపత్రంలో కోరారు.

# దాడికిపాల్పడితే రౌడీషీట్: సజ్జనార్

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** దుండగుల చేతిలో దాడికి గురైన కండక్టర్, డ్రైవర్లను బుధవారం తార్నాకలోని ఆర్టీసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ గాయపడిన



బుధవారం గాయాలకు గురైన ఉద్యోగులను ఆర్టీసీ ఆసుపత్రిలో పరమర్శించిన ఎండీ సజ్జనార్

కండక్టర్, డ్రైవర్‌కు ఆర్టీసీ పూర్తిగా అండగా ఉంటుందన్నారు. ఆర్టీసీ సిబ్బందిపై ఎవరైనా దౌర్జన్యం చేస్తే తీవ్రమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దాడులను ఉపేక్షించేది లేద న్నారు. ఇక రౌడీ షీట్‌లు, కేసులు తెరుస్తామని ఎండీ హెచ్చరించారు. దుండగుల దాడిలో తీవ్ర గాయాలకు గురైన కండక్టర్ రమేష్‌కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఫరూక్‌నగర్ డిపోకు చెందిన 8ఏ రూట్ బస్సులో విధులు నిర్వర్తిస్తున్న డ్రైవర్, కండక్టర్‌పై ఇద్దరు దుండగులు క్రికెట్ బ్యాట్‌తో విచక్షణా రహితంగా దాడి చేశారని చెప్పారు. టీఎస్‌ఆర్టీసీ సిబ్బంది ఈ నెల 4న ట్యాంక్ బండ్‌పై జరిగిన ఘటనలో కండక్టర్, డ్రైవర్ షేక్ అబ్దుల్‌కు గాయాలయ్యాయని ఎండీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీవోవో డా. రవీందర్, ఈడీలు కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శైలజామూర్తి, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ డా. శ్రీనివాస్, ఆసుపత్రి ఓఎస్‌డీ సైదిరెడి తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనకు హైదరాబాద్ బెస్ట్

### ఫార్మెన్స్ ఇంప్రెసివ్ ఎక్స్‌పీరియన్స్ సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, పెట్టుబడులకు తమ ప్రభుత్వం సరళీకృత విధానాలను అమలు చేస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. బుధవారం టెలిపర్ ఫార్మెన్స్ ఇంప్రెసివ్ ఎక్స్‌పీరియన్స్ సమ్మిట్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. 1990 దశకంలో స్వర్గీయ పీవి ప్రధానిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో ఐటీ ఇండస్ట్రీకి అంకురార్పణ చేశారని, ఆ తర్వాత 2014లో మరో పార్టీ ప్రభుత్వం, ఇప్పుడు తమ ప్రభుత్వం అధికారంలో ఉందని, అయినా ఐటీ, ఇండస్ట్రీ వృద్ధిరేటును కొనసాగిస్తామని తెలిపారు. ఈ సంస్థకు చెందిన వ్యవస్థాపకులు, సీఈవో అనీస్‌ముక్కర్ తెలంగాణకు వచ్చి హైదరాబాద్‌లో పరిశ్రమలు పెట్టాలని కోరారు. ఇక్కడి అనుకూల వాతావరణం, మానవ వనరులు, మౌలిక వసతులు పుష్కలంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 165 ఇంజనీరింగ్ కాలేజీలు, స్కిల్ యూనివర్సిటీలు ఉన్నాయన్నారు. టాటా, మహీంద్రా కంపెనీలు స్కిల్ వర్సిటీ ఏర్పాటుకు ముందుకు వచ్చారని వెల్లడించారు. తెలంగాణలో గ్రామాల్లో కూడా ఇంటికో ఐటీ నిపుణుడు ఉన్నారని తెలిపారు

# మౌలిక సదుపాయాలకు పెద్దపీట

>> మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిచ్చామని వివరించారు. పేదరికం కారణంగా విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో జగనన్న విద్యాకానుక పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి బుగ్గన వివరించారు. ఈ పథకంతో రాష్ట్రం లోని 47లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారన్నారు. ఇందు కోసం రూ.3367 కోట్లు ఖర్చు చేసామని వివరించారు. మరో 34 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు అందించేందుకు జగన్ ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. జగనన్న విద్యాదీవెన పథకానికి రూ.11,901 కోట్లు,జగనన్న వసతి దీవెన పథకానికి రూ.4,267 కోట్లు వెచ్చించినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకాలతో 52 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరిందన్నారు. స్కూళ్లలో గతంలో విద్యార్థుల డ్రాపౌట్ 20.37 శాతంగా ఉండగా,తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు,తీసుకున్న చర్యలతో ఇది 6.62 శాతానికి తగ్గిందన్నారు. ఇక విదేశీ విద్యాదీవెన క్రింద ఇప్పటి వరకు 1,858 మంది విద్యార్థులు ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో చదువుతున్నారని మంత్రి బుగ్గన పేర్కొన్నారు.చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు తగిన ఉద్యోగం సాధించుకునేలా వర్చువల్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి నైపుణ్య శిక్షణ అందించామని,దీంతో 95 శాతం మంది ఉద్యోగాలు లభించాయని తెలిపారు.

**రైతులకు నిరంతరసేవలు ,విత్తనం నుంచి ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడంలో అండ**

వ్యవసాయరంగానికి సంబంధించిన అంశాలను వివరించే సందర్భంలో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్ పథకం క్రింద 1.60 లక్షల మంది కౌలు రైతులకు,93వేల అటవీ భూములు సాగు రైతులతో సహా మొత్తం 53 లక్షల 50 వేల రైతుల ఖాతాల్లో 33,300 కోట్లు జమ చేశాం.కౌలు రైతులకు,అటవీ భూముల సాగుదారులకు ఆర్థిక సహాయం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే అందిస్తుంది. డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంటల భీమా పథకం క్రింద 54 లక్షల 55వేల మంది రైతుల ఖాతాల్లో 7,802 కోట్లు భీమా మొత్తాన్ని అందించాం.వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల క్రింద 73 లక్షల 88 వేల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 1,836 కోట్లు జమచేశాం. 10,778 వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలు,ఉచిత వ్యవసాయ విద్యుత్‌పై 37,374 కోట్లు సబ్సిడీని అందించాం.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశాం.ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద పంట నష్టపోయిన 22.65 లక్షల మంది రైతులకు 1,977 కోట్లు అందించాం. మరో 1200 కోట్లు ఈ నెలలో అందించబోతున్నాం. 127 కొత్త వైఎస్ఆర్ వ్యవసాయ పరీక్షా కేంద్రాల ఏర్పాటు, ఉద్యానవన రంగంలోని వివిధ పథకాల ద్వారా 17 లక్షల 27 వేల మంది రైతులకు లబ్ధి జరిగేలా 4,363 కోట్లు అందించాం. 2,356 మంది గ్రామ స్థాయి ఉద్యానవన సహాయకులను రైతు భరోసా కేంద్రాల్లో నియమించాం. జగనన్న పాల వెల్లువ ద్వారా అమూల్ సంస్థ సహకారంతో 365 కోట్ల రూపాయల పెట్టుబడితో చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ చేశాం.5వేల మందికి ప్రత్యక్షంగా,2 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి కల్గుతుంది. 340 సంచార పశు వైద్యశాలల సేవలను అందుబాటులోకి తెచ్చాం. వైఎస్ఆర్ మత్స్యకార భరోసా క్రింద 2 లక్షల43 వేల మంది మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని 4వేల నుండి 10 వేలకు పెంచాం.

20,034 మత్స్యకారుల పడవలకు వాడే డీజిల్,ఆయిల్‌పై సబ్సిడీని పెంచాం.10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టాం. 2వేల ఫిష్ ఆంధ్రా రిటైల్ దుకాణాలు స్థాపించాం. 2 లక్షల 12 వేల హెక్టార్ల విస్తీర్ణాన్ని ఆక్వా కల్చర్ క్రింద తీసుకొచ్చాం.15 లక్షల 5 వేల మందికి కొత్త జీవనోపాధి అవకాశాలు కల్పించి, రాష్ట్రాన్ని దేశానికే ఆక్వా హబ్‌గా తీర్చిదిద్దాం.

వైఎస్ఆర్ పెన్షన్‌ను మూడువేలకు పెంచాం.66.35 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. పెన్షన్లకు ఐదేళ్లలో 84,731 కోట్లు ఖర్చు చేశాం.9260 వాహనాల ద్వారా ఇంటికే రేషన్ పంపిణీ వైఎస్ఆర్ భీమా క్రింద 650 కోట్లు ఖర్చు, ఇబిసి నేస్తం క్రింద రూ.1257 కోట్లు పంపిణీ.

కళ్యాణమస్తు,షాదీ తోఫా క్రింద రూ.350 కోట్ల పంపిణీ,కాపు నేస్తం క్రింద రూ.39.247 కోట్ల పంపిణీ.నేతన్న నేస్తం క్రింద రూ.983 కోట్లు, జగనన్న తోడు క్రింద రూ.3374 కోట్లు, జగనన్న చేదోడు క్రింద రూ.1268 కోట్లు, వాహన మిత్ర క్రింద రూ.1305 కోట్లు, బిసి సంక్షేమం కోసం రూ.71,170 కోట్లు ఖర్చు, బిసిలకు 56 కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు చేసామన్నారు.

# రమణాచారి సేవలను వినియోగించుకుంటాం:మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** పాలనాపరంగా విశ్రాంత సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి సేవలను రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వినియోగించుకుంటామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. ఇదే విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చిస్తానని సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. బుధవారం రాత్రి నల్లకుంటలోని శృంగేరి శంకర మఠంలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి,



కె.వి.రమణాచారి దంపతులను సత్కరిస్తున్న రాష్ట్ర మంత్రి

తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి 72వ జన్మదినోత్సవాలను పురస్కరించుకుని జరుగుతున్న హరికథా మహోత్సవాల ముగింపు సందర్భంగా డాక్టర్ కె.వి.రమణాచారి దంపతులను మంత్రి శ్రీధర్‌బాబు ఘనంగా సత్కరించి సత్కరించారు. నిర్వాహక సంస్థ అధినేత మద్దాళి రఘురామ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ పారిశ్రామికవేత్త, అశ్వినిగ్రూప్ అధినేత అశ్విని సుబ్బారావు, సీనియర్ పాత్రికేయుడు వల్లీశ్వర్, ,శంకరమఠం శాఖాధిపతి కె.కృష్ణారావు, మహతి ఇన్‌ఫ్రా సర్వీసెస్ సంస్థ ఎండి వై.రవిశంకర్, శ్రీ దెవలప్పర్స్ ఎండి భోగరాజు మూర్తి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మదనపల్లికి చెందిన భాగవతారిణి గరిమెళ్ళ సత్యవతిచే 'సీతారామకల్యాణం' హరికథ గాన కార్యక్రమం జరిగింది. వయోలిన్‌పై ఎం.శశిభూషన్‌రావు, మృదంగంపై సుధాకర్ వాద్యసహకారాన్ని అందించారు.

# ట్రాన్స్‌జెండర్ల సమస్యలు పరిష్కరించండి:జస్టిస్ శ్యాంకోషీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** అడుగడుగునా వివక్షకు గురవుతున్న ట్రాన్స్ జెండర్లకు నిత్య జీవితంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని హైకోర్టు న్యాయమూర్తి, హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జస్టిస్ పి శ్యాంకోషీ ఆదేశించారు. హైకోర్టు న్యాయసేవల సంస్థ అధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్ల సమస్యలపై బుధవారం నిర్వహించిన సమావేశంలో జస్టిస్ శ్యాంకోషీ మాట్లాడారు. పని ప్రదేశాలు, విద్యాసంస్థలు తదితర ప్రాంతాలలో వివక్ష, హింసకు గురవు తున్నారని తెలిపారు. ఆరోగ్యపరంగా తలెత్తుతున్న ఇబ్బందులకు న్యాయసేవల సంస్థ ఆధ్వర్యంలో సహకారం అందించాలని కోరారు.నైపుణ్యాభివృద్ధి పరంగా శిక్షణ అందిస్తే వారు స్వతంత్రంగా బతికే పరిస్థితులు ఏర్పడతాయని సూచించారు. ట్రాన్స్ జెండర్ల వేధించేవారిపై కేసులు నమోదు చేయాలని జస్టిస్ కోషీ ఆదేశించారు. ఈ సమావేశంలో హైకోర్టు న్యాయసేవల కేంద్రం సభ్య కార్యదర్శి ఎస్ గోవర్ధనరెడ్డితో పాటు పోలీస్ సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక వికాసానికి నృత్యోత్సవాలు

### రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

### కన్నులపండువగా యాదాద్రి నృత్యోత్సవం




సభలో ప్రసంగిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, మామిడిహరికృష్ణ, కళాకృష్ణ, భారతి తదితర అతిథులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** సనాతన భారతీయ సాంస్కృతిక వికాసానికి నృత్యోత్సవాలు ఎంతగానో తోడ్పడుతాయని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జాతీయ స్థాయిలో యాదాద్రి నృత్యోత్సవాలకు ప్రభుత్వం తరఫున పూర్తి సహాయసహకారాలు అందిస్తామని ఆయన హామీనిచ్చారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రెండురోజులపాటు కన్నులపండువగా జరుగుతున్న యాదాద్రి నృత్యోత్సవాల రెండవరోజు మోహినీయట్టం, భరతనాట్యం, కూచిపూడి, ఒడిస్సీ శాస్త్రీయ నృత్యప్రదర్శనలు సంప్రదాయరీతిలో వైభవంగా సాగాయి. ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళాకృతి నృత్యాలయ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకురాలు ఎం.భారతి నేతృత్వంలో ఈ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈనాటి ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు శిఖరాయమానంగా ప్రదర్శింపబడిన మోహినీయట్టం కళాకారిణి భారతీ శివాజీని ఘనంగా సత్కరించి యాదాద్రి జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఉత్సవాల సంచాలకుడు ఎం.భారతి మంత్రిని ఘనంగా సన్మానించారు. మాదవపెద్ది మూర్తి బృందంచే కూచిపూడి, ఒడిస్సాకు చెందిన శ్వేతామహాపాత్రో బృందంచే ఒడిస్సీ, డా. పి.రమాదేవి బృందంచే అన్నమాచార్యకృతితో కూచిపూడి, కళాకృతి నృత్యాలయం బృందంచే కావడి చిందు, పేరిణి శివతాండవం నృత్యాలు అద్భుతం ప్రదర్శింపబడి ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి.

# బిసిలందరూ ఏకమై హక్కులు సాధించుకోవాలి

### ప్రతియేటా రూ.20వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి: ఎమ్మెల్సీ కవిత

**వికారాబాద్,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఈనెల 11న పూలే 197 జయంతి సందర్భంగా ఆవిష్కరించాలని, బీసీల జనగణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్లో యునైటెడ్ పూలే ఫ్రెండ్ ఆధ్వర్యంలో బీసీల హక్కుల సాధనకై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు బీసీ డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఆ హామీలలో ప్రతి సంవత్సరం బీసీలకు రూ.20వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని రేవంత్‌రెడ్డి అన్నారని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని బడ్జెట్ సమావేశాల్లో ఇంప్లిమెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జనగణన చేపట్టి బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలుపరిచి, బీసీలను రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ కల్పనలో ముందు ఉంచాలని తెలిపారు. తక్షణమే బీసీ



బుధవారం వికారాబాద్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

కులగణన చేపట్టి లోకల్ బాడీ ఎన్నికలకు వెళితే బీసీలకు అనేక ప్రజాప్రతినిధుల స్థానాలు కైవసం చేసుకునే అవకాశం మెండుగా ఉంటుందన్నారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ఏప్రిల్ 11న 197 జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆలోపు ప్రతిష్ఠించాలని, లేని పక్షంలో 12న ఇందిరా పార్కులో మహాధర్నా చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్య క్రమంలో టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్‌గౌడ్, ఆయా సంఘాల నాయకులు గట్టు రాంచంద్రరావు, రాజేందర్‌గౌడ్, కె.శ్రీనివాస్, లాలయ్య, దేవదాస్, పెద్ది అంజయ్య, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో విద్యకు 15శాతం నిధులను కేటాయించాలి


### బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్ డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీనిచ్చినట్లుగా బడ్జెట్‌లో విద్యకు 15శాతం నిధులను కేటాయించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. బడుగు, బలహీనవర్గాల పిల్లల విద్యా ప్రగతికి ఈ నిధులను ఖర్చు చేసేలా కేటాయింపులు చేయాలని కోరింది. బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ రఘునందన్ సీఎం రేవంత్‌రెడ్డికి ఈ మేరకు పలు డిమాండ్లు చేశారు. పాఠశాలలకు కనీస మౌలిక వసతులు కల్పించాలని, పారిశుధ్య కార్మికులను నియమించాలన్నారు. నాణ్యమైన యూనిఫారాలను సరఫరా చేయాలని కోరారు.

# డర్బన్ జట్టుకు షాక్..

## ఫైనల్‌కు దూసుకెళ్లిన సన్‌రైజర్స్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** దక్షిణాఫ్రికా టీ20 లీగ్ రెండో సీజన్‌లో డిపెండింగ్ చాంపియన్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ అదరగొట్టింది. ఆల్‌రౌండ్ షోతో సత్తా చాటి వరుసగా రెండోసారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. కేప్‌టౌన్‌లో జరిగిన క్వాలిఫయర్1లో డర్బన్ సూపర్ జెయింట్స్‌పై 51 పరుగులు తేడాతో విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో



డేవిడ్ మలన్ (63) హాఫ్ సెంచరీతో చెలరేగగా, పేసర్లు మార్కో జాన్‌సెన్, ఒట్నియెల్ బార్ట్‌మన్‌లు బుల్లెట్ లాంటి బంతులతో డర్బన్ జట్టు ఫైనల్ ఆశలపై నీళ్ల చల్లారు ఎలిమినేటర్ పోరులో పార్ల్ రాయల్స్, జోబర్గ్ సూపర్ కింగ్స్ బుధవారం తలపడ్డాయి. ఈ మ్యాచ్ విజేత గురువారం జరుగబోయే క్వాలిఫయర్ 2లో డర్బన్ జట్టును ఢీకొననుంది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 157 పరులు చేసింది. మలన్ 45 బంతుల్లో 63 పరుగులు,6ఫోర్లు, ఒకసిక్సర్‌తో డర్బన్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. మరో ఎండ్‌లో కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్ (30) పరుగులతో రాణించాడు. అనంతరం భారీ ఛేదనలో డర్బన్ జట్టుకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ టోని డిజారనఇజ (2), మాథ్యూ బ్రీట్జ్‌కే (3)లు 13 పరుగులకే డగౌట్‌కు చేరారు. మ ఇడిలార్డర్‌లో వియాన్ మల్డర్ (38), హ్నెఈచ్ క్లాసెన్ (23)లు పోరాడినా, పేసర్లు మార్కో జాన్‌సెన్, ఒట్నియెల్ బార్ట్‌మన్ చెరో నాలుగు వికెట్లతో డర్బన్ జట్టును కోలుకోలేని దెబ్బతీశారు. దాంతో డర్బన్‌పై సన్‌రైజర్స్ జట్టు 51 పరుగుల తేడాతో గెలుపొందింది.




# మూడు ఫార్మట్లలో నంబర్ 1

## తొలి ఆసియా క్రికెటర్లుగా కోహ్లీ, బుమ్రా

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** భారత్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, స్పీడ్‌స్టర్ జస్ప్రీత్ బుమ్రా అరుదైన ఘనత సాధించారు. అన్ని ఫార్మాట్లలో నవంబర్ 1 ర్యాంక్ సాధించిన తొలి ఆసియా ఆటగాళ్లుగా రికార్డు సృష్టించారు. అంతర్జాతీయ క్రికెట కౌన్సిల్ (ఐసీసీ) బుధవారం ప్రకటించిన టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా నంబర్ 1 స్థానానికి చేరాడు. దాంతో కోహ్లీ తర్వాత టెస్టులు, వన్డేలు, టీ20ల్లో టాప్ ర్యాంక్ దక్కించికున్న తొలి భారత ఆటగాడిగా బుమ్రా నిలిచాడు. అంతేకాకుండా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం దక్కించుకునన తొలి పేసర్‌గా బుమ్రా చరిత్ర సృష్టించాడు. వైజాగ్ టెస్ట్‌లో సంచలన బౌలింగ్ ప్రదర్శనతో క్రికెట్ దిగ్గజాల ప్రశంసందుకున్న బుమ్రా మొదటిసారి ఫస్ట్ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. ప్రపంచంలోని గొప్ప క్రికెటర్లలో ఒకడైన కోహ్లీ అన్ని ఫార్మాట్లలో టన్నుల కొద్దీ పరుగులు సాధించాడు. క్లాస్ ఇన్నింగ్స్‌లతో పలు రికార్డులు బద్దలు కొట్టిన ఈ ఛేజ్ మాస్టర్ అన్ని ఫార్మట్లలో నవంబర్ 1 ర్యాంక్ సాధించాడు. విరాట్ 2013 వన్డే ర్యాకింగ్స్‌లో అగ్రస్థానం దక్కించుకున్నాడు. అనంతరం 2018లో నంబర్ 1 టెస్టు బ్యాటర్‌గా కోహ్లీ రికార్డు క్రియేట్ చేశాడు. టీ20ల్లోనూ పరుగుల వదర పారించిన కింగ్‌ను 2022లో అగ్రస్థానం వరించింది. కాగా బుమ్రా విషయానికి వస్తే రెండేళ్ల క్రితం వన్డేల్లో, టీ20ల్లో నవంబర్ 1 బౌలర్‌గా నిలిచాడు. ప్రస్తుతం ఈ యార్కర్ కింగ్ వన్డేల్లో ఆరో స్థానంలో, టీ20ల్లో 82వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకూ 34 టెస్టులు ఆడిన బుమ్రా 10 సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఇంగ్లండ్‌తో వైజాగ్‌లో జరిగిన రెండో టెస్టులో 9 వికెట్లు తీసి 150 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. ఈ స్పీడ్‌స్టర్ వన్డేలోలన 149, టీ20ల్లో 74 వికెట్లు పడగొట్టాడు.

# ఒకే టెస్టులో రెండు సెంచరీలు

## అరుదైన క్లబ్‌లో ఆరుగురు భారత్ క్రికెటర్లు




**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** స్వదేశంతో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్ సీరీస్‌లో కేన్ విలియమ్సన్ శతకాల మోత మోగిస్తున్నాడు. బే ఓవల్‌లో జరిగిన మొదటి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ బాదిన విలియమ్సన్, రెండో ఇన్నింగ్స్‌లోనూ వంద కొట్టాడు. తద్వారా ఒకే టెస్టులో రెండు సెంచరీలు బాదిన ఐదో న్యూజిలాండ్ ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పాడు. విలియమ్సన్ కంటే ముందు గ్లెన్ టర్నర్, హోవర్త్, ఆండ్రూ జోన్స్, పీటర్ పుల్టన్‌లు ఈ ఫీట్ సాధించారు. ఇతర జట్లలో కూడా ఒకే టెస్ట్ శతకాలు బాదిన క్రికెటరులన చాలా మందే ఉన్నారు. ఇక టీమిండియా విషయానికి వస్తే ఆరుగురు క్రికెటర్లు రెండు ఇన్నింగ్స్‌లో మూడు అంకెల స్కోర్ చేశారు. లెజెండరీ ఆటగాడు సునీల్ గవాస్కర్ ఏకంగా మూడుసార్లు ఈ ఫీట్ నమోదు చేయగా, మిస్టర్ డిపెండబుల్ రాహుల్ ద్రవిడ్ రెండు సార్లున డబుల్ ధమాకా మోగించాడు. విజయ్‌హజారే, విరాట్ కోహ్లీ, అజింక్యారహనే, రోహిత్ శర్మలు ఒకే టెస్టులో రెండు శతకాలతో ఈ క్లబ్‌లో స్థానం సంపాదించారు. ఇక భారత్ జట్టు తరపున ఒకే టెస్టులో రెండు శతకాలు బాదిన రికార్డు మాత్రం విజయ్ హజారే పేరిట ఉంది. భారత డాన్ బ్రాడ్‌మన్‌గా గుర్తింపు పొందిన హజారే 1948లో ఆస్ట్రేలియాతో ఆడిలైడ్‌లో జరిగిన టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 116, రెండో ఇన్నింగ్స్‌లో 145 పరుగులు కొట్టాడు. ఆతర్వాత లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ 1971లో వెస్టిండీస్‌పై రెండు సెంచరీలు బాదాడు. 1978లో గవాస్కర్ పాకిస్థాన్‌తో జరిగిన లాహోర్ టెస్టులో వెస్టండీస్‌పై ఈడెన్ గారెడ్స్‌లో రెండు ఇన్నింగ్స్‌లోనూ శతకంతో గర్జించాడు. దాంతో మూడుసార్లు ఈ పీట్ సాధించిన తొలి భారత క్రికెటర్‌గా గవాస్కర్ రికార్డు నెలకొల్పాడు. అలాగే రాహుల్ ద్రవిడ్ 1999లో మొదటిసారి న్యూజిలాండ్‌పై రెండు ఇన్నింగ్స్‌లోవంద కొట్టాడు. హామిల్టన్ టెస్టులో మొదట 190, ఆ తర్వాత 130 పరుగులు బాదాడు. తదుపరి 2005లో దయాది పాకిస్థాన్‌పై మిస్టర్ డిపెండబుల్ రెండు శతకాలతో విజృంభించాడు. భారత రన్ మిషీన్ విరాట్ కోహ్లీ కూడా ఈ అరుదైన క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు. విరాట్ 2014లో ఆస్ట్రేలియాపై అడిలైడ్ టెస్టులో 115, 141) రెండు సెంచరీలు బాదాడు. అజింక్యా రహానే 2015, రోహిత్ శర్మ 2019లో దక్షిణాఫ్రికాపై రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు కొట్టి వార్తల్లో నిలిచారు..

# దక్షిణాఫ్రికాపై కివీస్ రికార్డు విజయం




**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో న్యూజిలాండ్ సూపర్ విక్టరీ కొట్టింది. 281 పరుగుల తేడా తో భారీ విజయం సాధించింది. సుదర్ఘ ఫార్మాట్‌లో సఫారీలపై కివీస్‌కు ఇదే పెద్ద విజయం కావడం గమనార్హం. 1994లో జోహన్నెస్‌బర్గ్‌లో జరి గిన టెస్టులో కివీస్ 137 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. 528 పరుగుల భారీఛేదనలో ఆల్‌రౌండర్ కైలీజేమీసన్ 4 వికెట్లు తీసి దక్షిణాఫ్రికాను ఓటమిఅంచుల్లోకి నెట్టాడు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో డేవిడ్ బెడింగన్ (87)ఒక్కడే హాఫ్‌సెంచరీతో పోరాడినా జట్టును గెలిపించలేక పోయాడు. శాంట్నర్ చివరి వికెట్ తీయడంతో 247 పరుగుల వద్ద సఫారీ జట్టు ఇన్నింగ్స్ ముగిసింది.
డబుల్ సెంచరీతో చెల రేగిన యువ ఓపెనర్ రచిన్‌రవీంద్ర (240)కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ విజయంతో కివీస్ 2టెస్టులసిరీస్‌లో 1-0తోఆధిక్యంతోకి దూసుకెళ్లిం ది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసింది. రచిన్ రవీంద్ర (240) డబుల్ సెంచరీ, కేన్ విలియమ్సన్ (118)సెంచరీలతో కదం తొక్కడంతో 511 పరుగులు కొట్టింది. అనంతరం సఫారీలను కివీస్ పేసర్లు హడలెత్తించారు. ఓవర్‌నైట్ స్కోరు 80/4తో మూడోరోజు తొలిఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికా 162 పరుగులకు ఆల్‌అవుట్ అయింది.
అనంతరం రెండోఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజి లాండ్‌ను విలియమ్సన్ (109) మరో సెంచరీతో ఆదుకున్నాడు. నాలుగో రోజు 179పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన సౌథీ సేన దక్షిణాఫ్రికాను 247 పరుగులకే కట్టడి చేసి భారీ విజయాన్ని అందుకుంది.

# ప్రపంచ చమురు డిమాండ్‌లో అగ్రస్థానంలో భారత్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** భారతదేశం పారిశ్రామికీకరణ చెందుతున్న తరుణంలో 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా చమురు డిమాండ్‌లో భారత్ మొదటి స్థానంలో ఉంటుందని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) బుధవారం తెలిపింది. గోవాలో జరిగిన ఇండియా ఎనర్జీ వీక్‌లో ఈ నివేదికను విడుదల చేశారు. ప్రపంచంలోని మూడవ అతిపెద్ద చమురు దిగుమతి దారు, వినియోగదారు అయిన భారత్‌లో చమురు డిమాండ్ 2023 లో 5.5 మిలియన్ బ్యారెల్స్ నుంచి 2030 నాటికి 6.6 మిలియన్ బ్యారెల్స్‌కు చేరుతుందని ఐఇఎ నివేదిక అంచనా వేసింది. భారత్ రోజుకు దాదాపు 1.2 మిలియన్ బ్యారెళ్ల చమురు డిమాండ్‌ను సాధించడానికి సిద్ధంగా ఉంది. ఇది గ్లోబల్‌గా అంచనా వేసిన 3.2 మిలియన్ బ్యారెళ్లతో పోలిస్తే మూడింట ఒక వంతు కంటే ఎక్కువ పెరుగుతుంది. ఈ విభాగంలో చైనాను దాటుకుని భారత్‌లో చమురు డిమాండ్ మరింత పైకి చేరుతుందని నివేదిక అంచనా వేసింది. అలాగే భారత్ తమ చమురు డిమాండ్‌ను తీర్చడానికి ఏడేళ్ల వ్యవధిలో ఒక మిలియన్ బిపిడిల కొత్త రిఫైనింగ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తుందని, 2030 నాటికి ముడి దిగుమతులను 5.8 మిలియన్ బిపిడిలకు పెంచుతుందని ఐఇఎ తెలిపింది. దేశీయంగా చమురు డిమాండ్ వృద్ధికి ప్రధాన మూలం డీజిల్ భారీ పారిశ్రామిక విస్తరణే అని నివేదిక పేర్కొంది. అయితే భారత్‌లో కొత్తగా ఎలక్ట్రిక్ వాహనాలు, ఇతర గ్రీన్ ఇంధనాల కారణంగా 2030 నాటికి 4.80 లక్షల బిపిడి అదనపు చమురు డిమాండ్ తగ్గుతుందని ఐఇఎ తెలి పింది.

## ఫ్లాట్‌గా ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఫిబ్రవరి 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన అనుకూల సంకేతాలతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు, తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. ఐటి, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో లాభాల స్వీకరణకు ఇన్వెస్టర్లు మొగ్గుచూపడమే ఇందుకు కారణం. చివరికి సెన్సెక్స్ 34.09 పాయింట్లు క్షీణించి 72,152 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ ఒక పాయింట్లు లాభపడి 21,930.50 పాయింట్ల వద్ద నిలిచింది. ఎస్‌బిఐ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లు నష్టాలు చవిచూశాయి. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.82.96గా ఉంది. జపాన్ నిక్కీ మినహా మిగిలిన ఆసియా మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్




ధర 79.04 డాలర్లు, ఔన్స్ బంగారం ధర 2050.60 డాలర్ల వద్ద ట్రేడయింది. టాటా గ్రూప్‌నకు చెందిన టిఆర్‌ఎఫ్ షేర్లు 20శాతం పెరిగాయి. టాటా స్టీల్‌లో విలీన ప్రతిపాదనను రద్దు చేసుకున్నట్లు ఆ కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొనడంతో షేర్లు రాణించాయి. ఎన్‌ఎస్‌ఇలో కంపెనీషేరు 19.99శాతం లాభంతో రూ.327.0 వద్ద నిలిచింది. పేటిఎం షేర్లు వరుసగా రెండోరోజూరాణించాయి. బుధవారం 10శాతం లాభంతో అప్పర్ సర్క్యూట్‌కు చేరి రూ.496.25వద్ద ముగిసింది. ప్రభుత్వ రంగానికి చెందిన కెనరా బ్యాంకు బోర్డు ఫిబ్రవరి 26న భేటీ కానుంది. ఈ భేటీలో ఈక్విటీ షేర్ల విభజన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# ఎస్ బ్యాంకు షేర్ల ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 7:** దేశంలోని చాలా మంది ఇన్వెస్టర్లు ప్రస్తుతం బ్యాంకింగ్ రంగంలోని షేర్లను కొనుగోలు చేసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో చాలా మంది దృష్టి తక్కువ ధరలో అందుబాటులో ఉన్న ఎస్‌బ్యాంకు షేర్లపై పడింది. ఇటీవల దేశంలోని అతిపెద్ద రిటైల్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి కొత్తగా 9శాతం వాటాలను ఎస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకుల్లో పెంచుకునేందుకు రిజర్వ్ బ్యాంకు నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో చాలామంది ఎస్ బ్యాంకు షేర్లను కొనేందుకు ఎగబడుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం కంపెనీ షేర్ ధర 6శాతానికిపైగా పెరిగి రూ.27.15కు చేరుకుంది. దీంతో షేరు కొత్త గరిష్టానికి చేరింది. గడచిన రెండు రోజుల్లో ఎస్‌బ్యాంకు షేర్లు 17శాతం కంటే ఎక్కువ పెరిగాయి. ఎస్ బ్యాంకులో తన వాటాను 9.5శాతా నికి పెంచుకోవడానికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు గ్రూప్‌కు రిజర్వ్ బ్యాంకు అను మతి లభించింది. ఈ ఆమోదం తర్వాత ఎస్ బ్యాంకు షేర్లలో బలమైన పెరుగుదల కొనసాగుతుండగా, షేర్లు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంటున్నారు. దీనికి ముందు ఎస్ బ్యాంకు షేర్లు ఇన్వెస్టర్లను చాలా కాలం పాటు నిరీక్షించేలా చేశాయని మార్కెట్ విశ్లేషకుడు కుష్ బోహ్రా చెప్పారు. దాదాపు మూడేళ్ల తర్వాత స్టాక్ తిరిగి పుంజుకుంటోం ది. నవంబర్ 2023లో ఎస్ బ్యాంకు షేర్లు రూ.16స్థాయిలో ట్రేడవుతుండ గా, ప్రస్తుతం మాత్రం రూ.26 దాటాయి. బ్యాంకు షేర్లు ఈ స్థాయిని దాటి తే తమ తదుపరి లక్ష్యం రూ.35 అవుతుందని బోహ్రా చెప్పారు. ఒకవేళ ఎస్ బ్యాంకు షేర్లు కీలక మైన రూ.35మార్కును విజయవంతంగా బ్రేక్ చేస్తే రానున్న కాలంలో 45 రూపాయల స్థాయికి చేరుకుంటాయని బోహ్రా తన అంచనాలను వెల్లడించారు. దీంతో చాలా మంది రిటైల్ పెట్టుబడిదారులు దీర్ఘకాలిక పెట్టుబడి ఆలోచనతో ఎస్ బ్యాంకు షేర్లను కొనుగోలు చేసేందుకు ఎగబడుతున్నారు. గత కొన్ని నెలలుగా మంచి పెరుగుదల కనిపించింది.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14